ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

శనివారం 25 జూలై 2026 | సంపుటి: 28 సంచిక: 110
Saturday 25 July 2026 | Vol.No 28 Issue No .110
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in




## ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫార్మ్‌లు అందించాలి

- నెల రోజుల్లోగా యూనిఫామ్‌ల పంపిణీ పూర్తి చేయాలి
- ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ చర్యలకు దిగాలి
- జిల్లా కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్,జులై 24 : ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్ళు, రెసిడెన్షియల్ పాఠశాలలోని ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫార్మ్ ల చొప్పున నెలరోజుల్లోగా యూనిఫారం లను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన మిగతా 2లో..

## సిజెపి ఆందోళనలపై ఎలాంటి పిటిషన్లు లేవు

- వాటిని విచారించకుండా తిరస్కరించారని ఎలా రాస్తారు
- మీడియా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన చీఫ్ జస్టిస్



న్యూఢిల్లీ,జూలై24 : 'చలో పార్లమెంట్' నిరసనల సందర్భంగా పోలీసుల తీరుపై అత్యవసర పిటిషన్ దాఖలు కాగా.. విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరించిందన్న వార్తలను సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ కొట్టిపారేశారు. అవన్నీ తప్పుడు కథనాలని మిగతా 2లో..

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం
- విద్యార్థులపై కేసులను ఎత్తివేయాల్సిందే
- కేంద్రమంత్రులకు తేల్చి చెప్పిన సిజెపి ప్రతినిధులు



న్యూఢిల్లీ,జూలై24 : నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత తీసుకోవాలంటూ పట్టుబడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు కొందరు కేంద్ర మంత్రి జేపీ నడ్డా, జితేందర్ సింగ్‌లతో శుక్రవారం సమావేశమయ్యారు. నీట్ సహా విద్యా మిగతా 2లో..

## కాక్రోచ్ ఆందోళనలకు బిఆర్ఎస్ సంఘీభావం

- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- ఇందిరాపార్క్ ధర్నాలో కెటిఆర్ డిమాండ్




హైదరాబాద్,జూలై24 : ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మిగతా 2లో..

# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఓఆర్ఆర్ లోపల ప్రభుత్వ భూముల గుర్తింపు
- పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల భూముల సేకరణ
- క్యూర్ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై సిఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,జూలై24 : నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు. క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ప్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు మిగతా 2లో..



## తెలంగాణ స్కూల్ బ్రేక్‌ఫాస్ట్‌కు ఫార్మా దిగ్గజాల చేయూత

- చౌటుప్పల్, సంగారెడ్డిలలో కొత్త కిచెన్లు..
- కోడంగల్ కిచెన్ ఆధునీకరణకు రూ.22.18 కోట్ల CSR విరాళం...
- 1.45 లక్షల విద్యార్థుల ఆకలి తీర్చానున్న దివిస్, అరబిందో...

హైదరాబాద్,జులై 24 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పోషకాహార బ్రేక్‌ఫాస్ట్ అందించే తెలంగాణ ప్రభుత్వ పథకానికి మిగతా 2లో..

## సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం

- రేర్ ఎర్త్ మినరల్స్ మైనింగ్‌లోకి సింగరేణి విస్తరణ
- సింగరేణి భవిష్యత్తుకు అండగా ప్రజా ప్రభుత్వం
- బొగ్గే కాకుండా.. కొత్త రంగాల్లోకి సింగరేణి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



భద్రాద్రి కొత్తగూడెం,జూలై24 : సింగరేణిని కాపాడుకోవడానికి, బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయికి విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం ప్రభుత్వం తలుపులు 24 గంటలూ తెరిచే ఉంటుందని భరోసా కల్పించారు. రాబోయే 15 - 20 ఏళ్లలో ఇంధన రంగం స్వరూప స్వభావాలు పూర్తిగా మిగతా 2లో..

## నీట్‌పై పార్లమెంట్‌లో ఆగని ఆందోళన

- వరుసగా ఐదోరోజూ కొనసాగని సభ, • లోక్‌సభ సోమవారానికి వాయిదా
- రాజ్యసభలో వందేమాతరం బిల్లు పెట్టిన నిత్యానందరాయ్



న్యూఢిల్లీ,జూలై24 :లోక్‌సభ, రాజ్యసభల్లో పేపర్ లీక్‌లపై చర్చ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో లోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే మధ్యాహ్నం 12:00 గంటల వరకు వాయిదా పడింది. అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగింది. నీట్ యూజీ సహా దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న పరీక్షల పేపర్ లీక్ వ్యవహారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సహా ప్రధాని నరేంద్ర మోదీ సభాముఖంగా క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. మరోవైపు.. పరీక్షల పేపర్ లీకేజీలను అరికట్టేందుకు కఠిన శిక్షలు విధించేలా కొత్త బిల్లును తీసుకొస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తుది రూపుదిద్దిన తర్వాత ఆ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామన్నారు. ఈ విషయమై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. నీట్ అంశంపై సభలో చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. మరోవైపు.. విద్యార్థులపై జులై 20న జరిగిన పోలీస్ చర్యలో పెల్లెట్ గన్స్ వినియోగించారని మిగతా 2లో..

## ఢిల్లీ ఆందోళన ముసుగులో అరచాక శక్తులు

- పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు
- పోలీసులు, జర్నలిస్టులపై దాడులకు తెగించారు
- నిజమైన విద్యార్థుల చేతుల్లో రాళ్లు ఎక్కడినుంచి వచ్చాయి
- విపక్షాలు పార్లమెంట్‌కు రాకుండా ఎగదోసే కార్యక్రమం చేశాయి
- దుష్ప్రచారం చేస్తున్న పాక్‌కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లు సీజ్
- గతంలో అన్ని రాష్ట్రాల్లో పేపర్లు లీక్ అయితే వారంతా రాజీనామా చేశారా
- మీడియా సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



హైదరాబాద్,జూలై24 : ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో మతతత్వ, కమ్యూనిస్ట్ శక్తులు అరాచకం సృష్టించాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. అలాగే పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్ర కూడా చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఆరోపించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. పోలీసులు, జర్నలిస్టులపై దాడులతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని వివరించారు. పోలీసుల తలలు పగిలినా ఎక్కడా ఫైరింగ్ చేయలేదని గుర్తు చేశారు. ఈ సమయంలో 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని మిగతా 2లో..

## గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

- వారందరికి కెటిఆర్ 2 కోట్ల చొప్పున చెల్లించాలి
- బర్త్‌డే రోజయినా అబద్ధాలు మాట్లడకుండా ఉండలేదు
- మీడియా సమావేశంలో మండిపడ్డ పిసిసి చీఫ్



హైదరాబాద్,జూలై24 : బీఆర్ఎస్ హయాంలో గ్లోబరీనా సంస్థ విద్యార్థుల చావుకు కారణమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. 28 మంది విద్యార్థుల ప్రాణాలు పోయేందుకు ఆ సంస్థ కారణం కాదా? అని ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీసం బర్త్‌డే రోజైనా కెటిఆర్ అబద్ధాలు మాట్లాడకుండా ఉంటే మంచిదన్నారు. గ్లోబరీనా సంస్థ రిపోర్టును బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదన్నారు. దీని వెనుక కేటీఆర్ హస్తం ఉన్నట్లు మిగతా 2లో..

## పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదు

- రాష్ట్ర అభివృద్ధి కోసమే పవన్ పార్టీ ఏర్పాటు
- ఎపిని విభజించి నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారు
- పార్టీలో గ్రూపులు లేవు.. ఉన్నదంతా పవన్ కళ్యాణ్ గ్రూపు మాత్రమే
- స్వార్థ రాజకీయాలకు జనసేన దూరం... అలాంటివి ప్రోత్సహించదు
- కార్యకర్తలే మన పత్రికలు, ఛానళ్లు కూడా
- విజయవాడ జనసేన పార్టీ నేతల సమీక్షా సమావేశంలో నాదెండ్ల మనోహర్




విజయవాడ,జూలై24 : జనసేన పార్టీ బలోపేతం కోసం ఎంతోమంది పని చేస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర హితం కోసం కూటమి ధర్మానికి కట్టుబడి అందరూ కలిసి పని చేశారని చెప్పారు. జనసేన.. ఏనాడు స్వార్థ రాజకీయాలను ప్రోత్సహించలేదని.. ఆ ఆలోచన కూడా చేయలేదని మంత్రి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పని చేసే వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. అంతా కలిసి కట్టుగా ఉండటం వల్లే ఈ ప్రస్థానం కొనసాగిస్తున్నామన్నారు. శుక్రవారం విజయవాడలోని తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల జనసేన నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష మిగతా 2లో..


## పార్వతీపురం మన్యం జిల్లాకు కుంకీ ఏనుగులు

- మంగళగిరి వద్ద స్వాగతించిన డిప్యూటీ సిఎం పవన్



చిత్తూరు,జూలై24 :పలమనేరు ముసలిమడుగు ఎలిఫెంట్ క్యాంపు నుంచి జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగులను పార్వతీపురం మన్యం జిల్లాకు అటవీశాఖ అధికారులు తరలిస్తున్నారు. సీతానగరం మండలం గుచ్చిమి వద్ద ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల క్యాంపుకు తరలించనున్నారు. మన్యం జిల్లాకు వెళ్లే మార్గంలో మంగళగిరిలోని డిప్యూటీ సీఎం కార్యాలయం వద్దకు రెండు కుంకీ ఏనుగులు మిగతా 2లో..

## పిల్లలే మన భవిష్యత్ ఆస్తి



- పిల్లలు పుడితే భారం కాకుండా చేశాం
- ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అమలు
- విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లది
- రంపచోడవరంలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల భేటీలో సిఎం చంద్రబాబు

రంపచోడవరం,జూలై24 :పిల్లలు ఆనందంగా చదువుకోవడానికి ఏర్పాట్లు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రంపచోడవరంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల కొరత లేదన్నారు. విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయులే వెన్నెముక అని అన్నారు. తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులను ప్రయోజకులుగా చేయడం టీచర్ల బాధ్యతన్నారు. పిల్లలందరికీ పౌష్టికాహారం ఇస్తున్నామని తెలిపారు. పీ4 మిగతా 2లో..

## గ్లోబరీనా సంస్థ నిర్వాకంతో 28మంది బలి

అనుమానాలు ఉన్నాయి. నీట్ పేపర్ లీకైన నెలన్నరకు ఆయన నిద్రలేచారని మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. నల్ల చొక్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు. విద్యార్థుల ఉద్యమంపై కేసీఆర్ ఇప్పటిదాకా ఒక్క స్టేట్‌మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ఎత్తేసిన ధర్నా చౌక్‌లో కేటీఆర్ ధర్నా చేశారని.. ధర్నా చేసే హక్కు ఆయనకు ఎక్కడిదని ప్రశ్నించారు. కేటీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాక ధర్నా చేస్తే బాగుంటుందని మహేష్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ అకౌంట్ నుంచి రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27 మంది విద్యార్థుల మరణానికి కారణం గ్లోబరీనా సంస్థ అని ఆరోపించారు. 2011లో జరిగిన గ్లోబరీనా అంశంలో నివేదిక ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. 'గ్లోబరీనాపై విచారణకు కేటీఆర్ ఫిర్యాదు చేయాలి. మాకు మేముగా విచారణ చేస్తే కక్ష సాధింపు అంటారు' అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీక్‌లు అందరికీ తెలుసని అన్నారు. ఇసుక వ్యాపారంతో ఎంతోమంది చావులకు కారణం కేటీఆర్ అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని.. రెండూ ఒకటే అనడానికి బలమైన కారణాలు ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు

## పార్వతీపురం మన్యం జిల్లాకు కుంకీ ఏనుగులు

చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కుంకీ ఏనుగులకు స్వాగతం పలికి, ఆహారం అందించారు. అనంతరం మన్యం జిల్లా గుచ్చిమి క్యాంపునకు ఏనుగులు పయనమయ్యాయి.గురువారం సాయంత్రమే పార్వతీపురం జిల్లాకు తరలించేందుకు ముసలిమడుగు క్యాంపు నుంచి రెండు కుంకీ ఏనుగులను అటవీ శాఖ అధికారులు లారీల్లో ఎక్కించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో ఏనుగుల తరలింపును చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కొనసాగుతున్న ఏనుగుల దాడులను నియంత్రించేందుకు గుచ్చిమి వద్ద ప్రత్యేక ఎలిఫెంట్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ ఎలిఫెంట్ క్యాంపు ఆగస్టు 12న ఏనుగుల దినోత్సవం సందర్భంగా అధికారికంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానుంది. కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అటవీ శాఖ అధికారి చలపతిరావు తెలిపారు. పలమనేరు ప్రాంతంలో ఏనుగుల గుంపును కంట్రోల్ చేసే నేర్పు వీటికి ఉందన్నారు. పలు సందర్భాల్లో వీటి పని తీరుతో పంటలను కాపాడాయని చెప్పుకొచ్చారు. గతంలోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కర్ణాటక ప్రభుత్వంతో ఈ కుంకీ ఏనుగులపై ఒప్పందం చేసుకున్నారని అన్నారు. 16 నెలల అభిమన్యుని ఏపీకి కర్ణాటక ప్రభుత్వం కానుకగా ఇచ్చిందన్నారు. ఇప్పుడు జయంత్, అభిమన్యుల ద్వారా మన్యం ప్రాంతంలో కూడా ఏనుగుల గుంపును నిలువరిస్తామని తెలిపారు. ఆ ప్రాంతంలో ప్రజలకు, పొలాలకు రక్షణగా కుంకీ ఏనుగులు నిలుస్తాయని చలపతిరావు వెల్లడించారు.

## కాక్రోచ్ ఆందోళనలకు బిఆర్ఎస సంఘీభావం

మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్‌పై ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. పేపర్ లీక్‌కు తనకు సంబంధం ఏంటని, యూత్ కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి ఉందా? అంటూ మండిపడ్డారు. వాళ్లు దేశంలో ఏం జరిగినా.. కేసీఆర్, కేటీఆర్‌దే తప్పు అంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆరే గుర్తు వస్తున్నారని కేటీఆర్ చురకలు అంటించారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## నీట్‌పై పార్లమెంట్‌లో ఆగని ఆందోళన

తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈ అంశాన్నీ పార్లమెంట్‌లో లేవనెత్తనున్నట్లు పార్టీ రాజ్యసభ ఉపనేత సాగరికా ఘోష్ వెల్లడించారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో స్పీకర్.. లోక్‌సభను సోమవారానికి వాయిదా వేశారు. ఇదిలావుంటే వందేమాతరం గేయానికి చట్టబద్ధ రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం రాజ్యసభలో 'వందేమాతరం బిల్లు'ను ప్రవేశపెట్టింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించే వారికి జైలుశిక్ష సహా ఇతర శిక్షలు విధించేలా, అలాగే గేయాన్ని పూర్తిగా ఆలపించాల్సిందేననే నిబంధనలనూ ఇందులో పొందుపరిచారు. అయితే.. ఈ బిల్లుపై విపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ సభలోనే ఆందోళనకు దిగారు. బిల్లు వ్యక్తిగత స్వేచ్ఛ, రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొనడంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రాజ్యసభ కార్యకలాపాలను సభాపతి సోమవారానికి వాయిదా వేశారు.

## జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు పక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే పక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫార్మ్‌లు అందించాలి

కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను అధికారులను ఆదేశించారు. స్కూల్ యూనిఫామ్ ల తయారీ, పంపిణీ, ఎల్-నినో నేపథ్యంలో చేపట్టిన ప్రత్యామ్నాయ ప్రణాళికపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. యూనిఫామ్ లను కుట్టించడానికి 26 వేలమంది స్వయంసహాయక బృందాల మహిళలను గుర్తించామని అధికారులు తెలిపారు. స్కూల్ యూనిఫామ్ ల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, విద్యార్థులకు అందిన స్కూల్ డ్రెస్ లు, షూస్ తదితర స్కూల్ కిట్స్ ల నాణ్యతపై నేరుగా పాఠశాల విద్యార్థుల నుండే ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని సిఎస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. సకాలంలో యూనిఫామ్ లను కుట్టించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, దీనిపై జిల్లా, మండల స్థాయి పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఐఎండి నివేదికల ప్రకారం దేశంలోనే ఎల్-నినో ప్రభావం అధికంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణా ఒకటని, ఇప్పటివరకు రాష్ట్రంలో 27శాతం లోటు వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. కేవలం 7 జిల్లాలో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైందని, మిగతా 385 మండల్లాల్లో లోటు వర్షపాతం ఉందన్నారు. వాతావరణ వివరాలను రాష్ట్రంలోని రైతులకు ఎప్పటికప్పుడు వాట్సాప్ ద్వారా సమాచారం అందిస్తున్నామని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర లలో కూడా వర్షాలు ఆశాజనకంగా లేవని, ప్రస్తుతం మేజర్ రిజర్వాయర్లలో ఉన్న నీటిని తాగునీటికి నిల్వ చేస్తున్నామని, ఈ నేపథ్యంలో రైతులు వరి మినహా ఇతర ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటి వరకు వరి సాగు 24 శాతం కంటే తక్కువ నమోదైందన్నారు. సెప్టెంబర్ మాసంలోనూ వర్షాలు అతి తక్కువగా ఉంటాయని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసిందని తెలిపారు.

## పిల్లలే మన భవిష్యత్ ఆస్తి

కార్యక్రమంలో పేదవారిని ఆదుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో పిల్లలే ఆస్తి అని సీఎం తెలిపారు. పిల్లలు పుడితే భారం కాదని.. ఆదాయంగా మార్చేశామని ముఖ్యమంత్రి చెప్పారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం డబ్బులు ఇస్తున్నామన్నారు. 67 లక్షల మంది పిల్లలకు రూ.10,120 కోట్లు జమ చేస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోనే 5 లక్షల మందికి రూ.664 కోట్లు జమ చేస్తున్నామన్నారు. గిరిజనులకు ఐఐటీలో ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఆగస్టు నుంచి సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రతి ఇంటికీ సోలార్ ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించి జీవన ప్రమాణాలు పెంచుతామని వెల్లడించారు. పది లక్షల కోట్లు అప్పులు ఉన్నా.. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. విద్య పైనే ఎక్కువ దృష్టి సారించినట్లు తెలిపారు. పీటీఎం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అనుసంధానం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తులో పిల్లలే ఆస్తి. పిల్లలు పుడితే భారం కాదు.. ఆదాయంగా మార్చేశాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గిరిజన ప్రాంతాల్లోనే 5లక్షల మందికి రూ.664 కోట్లు వారి ఖాతాల్లో వేశామని చెప్పారు. ఆర్థిక అసమానతలు తగ్గించాలని ధ్యేయంగా పెట్టుకున్నాం. సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే అభివృద్ధిని నడిపిస్తున్నాం. పీ4 కార్యక్రమంతో పేదవారిని ఆదుకునేలా కృషి చేస్తున్నాం. అప్పులు కాదు.. ఆదాయాన్ని పెంచాలి. పిల్లలు సమాజానికి ఉపయోగపడాలి. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది. విద్యా వ్యవస్థకు వెన్నెముక ఉపాధ్యాయులు. సమాజంలో టీచర్లకు మంచి గుర్తింపు ఉంది. శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నాం. పిల్లలు ఆనందంగా ఉంటే బాగా చదువుతారు. అందుకే వారికి పౌష్టికాహారం అందిస్తున్నాం. ఆగస్టు నుంచి సంజీవని ప్రాజెక్టు రాబోతోందని సీఎం తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆ దిశగా ఇప్పటికే బలమైన అడుగులు వేస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం ఆర్థికసాయం మాత్రమే కాదని.. తల్లిని, గురువును గౌరవించడమే దీని అసలు లక్ష్యమని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 43 వేల పాఠశాలల్లో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి చర్చించేందుకు ఏర్పాటు చేసిన వేదిక ఈ మెగా పీటీఎం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తానని సీఎం చంద్రబాబుకు హామీ ఇచ్చానని.. అది తన ఒక్కడి వల్లే సాధ్యం కాదన్నారు. దీనికోసం తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అనుసంధానం కావాలని చెప్పారు.

## ఢిల్లీ ఆందోళన ముసుగులో అరచాక శక్తులు

పరిస్థితుల్లో అరాచక శక్తులపై తప్పనిసరిగా పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని వివరించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని అన్నారు. అందుకే ఈ విషయంలో అందరికంటే ప్రధాని మోదీ ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. పేపర్ లీక్ చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీబీఐ ఇప్పటికే 11 మంది ఫ్యాకల్టీతో సహా 17 మందిని అరెస్ట్ చేశారని వివరించారు. విద్యార్థుల ఆందోళనను తాము అర్ధం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్ క్షమాపణలు చెప్పారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించి.. వాటి ఫలితాలు కూడా ప్రకటించారని వివరించారు. పాకిస్థాన్ నుంచి సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని అన్నారు. అందుకే ఆ దేశానికి చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను కేంద్రం బ్లాక్ చేసిందని చెప్పారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కోరుతున్నానని తెలిపారు. నీట్‌కు, ఆర్టికల్ 370 రద్దుకు సంబంధం ఏమిటి? నీట్‌కు, ఆజాద్ కాశ్మీర్‌కు సంబంధం ఏమిటి? నీట్‌కు బంగ్లాదేశ్, పాకిస్థాన్, నేపాల్, శ్రీలంకకు సంబంధం ఏమిటి? నీట్‌కు సనాతన ధర్మానికి, రాముడికి, సీతమ్మకు సంబంధమేమిటి? అని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థులెవరూ దేశద్రోహ నినాదాలు చేయబోరని పేర్కొన్నారు. డాక్టర్ కావాలనుకునే విద్యార్థులెవరూ రాళ్లు విసరరని పేర్కొన్నారు. లాఠీలు పట్టుకోరని, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించరని అన్నారు. పార్లమెంట్‌లో ఎందుకు చర్చలకు సిద్ధంగా లేరంటూ విపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. చర్చలతో రాద్ధాంతాలు చేసి రాజకీయం చేయడమే వాళ్ల లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకై రెండు నెలలు దాటినా కాంగ్రెస్, ప్రతిపక్షాలు ఏనాడూ దీనిపై పెదవి విప్పలేదని చెప్పారు. కాక్రోచ్ పార్టీ ధర్నాలతో మొన్న సడెన్‌గా ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ కుట్ర చేసిందని ఆరోపించారు. నీట్ సమస్య పరిష్కారం, విద్యార్థుల భవిష్యత్తుపై ఇండియా కూటమికి ఆలోచనే లేదని చెప్పుకొచ్చారు. మోదీని దించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌ను ప్రధానిని చేయడమే వాళ్ల ఏకైక లక్ష్యమని అన్నారు. అందుకోసమే ప్రధాని, హోం, విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా కాంగ్రెస్ చేస్తే సంసారం... ఇతరులు చేస్తే వ్యభిచారమా? అని విపక్ష తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ హయాంలో ప్లస్ 2 పేపర్ లీకైతే కేజ్రీవాల్ సారీ చెప్పారా? సీఎంతో రాజీనామా చేయించారా ? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. కర్నాటకలో టెన్త్ క్లాస్, పీయూసీ పేపర్ లీకైతే సీఎంతో, విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించారా? అని కాంగ్రెస్ నేతలను ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్, అఖిలేష్ యాదవ్ ప్రభుత్వ హయాంతో ఎన్నోసార్లు పేపర్ లీక్ అయ్యాయని గుర్తు చేశారు. మరి వారు రాజీనామా ఎందుకు చేయలేదంటూ విపక్షాలను బల్లగుద్ది ప్రశ్నించారు.

## సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం

మారబోతున్నాయని ఆయన అన్నారు. సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ మినరల్స్, బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగితే, క్రమంగా థర్మల్ విద్యుత్ మరియు బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని చెప్పారు. కొత్తగూడెంలోని సింగరేణికి కార్యాలయంలో సింగరేణి, జెన్ కో ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. తెలంగాణకు సింగరేణి ఆత్మ వంటిది. 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు. గతంలో ఉత్పత్తి రంగంలో సింగరేణిది ఏకఛత్రాధిపత్యం ఉండేదన్నారు. ఏ ధర నిర్ణయిస్తే, ఆ ధరకే వినియోగదారులు బొగ్గును కొనుగోలు చేసేవారని ఆ న్నారు. నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చెప్పారు. ప్రైవేటీకరణ విపరీతంగా పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బహిరంగ వేలం విధానాన్ని తీసుకురావడంతో అనేక ప్రైవేట్ సంస్థలు రంగంలోకి వచ్చాయని చెప్పారు. దీనితో ప్రభుత్వరంవ సంస్థలు ప్రైవేట్ వారితో పోటీపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ సంస్థలతో నాణ్యత, నిర్వహణా వ్యయాన్ని తగ్గించుకోవడం, ఉత్తమ సేవల్లో పోటీపడి సింగరేణి స్థానాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గు నాణ్యత విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని అన్నారు. తవ్వకాల సమయంలో బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా కఠినంగా పర్యవేక్షించాలని అధికారులకు ఆయన సూచనలు చేశారు. బొగ్గు శుద్ధీకరణకు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. వేర్వేరు గ్రేడ్ల బొగ్గును సరైన నిష్పత్తిలో ÷-లబెండింగ్ చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ముందుచూపు, సుదీర్ఘ ప్రణాళికలు లేకపోవడం వల్ల సింగరేణి.. వేలంలో పాల్గొని నూతన బొగ్గు బ్లాకులను పొందకలేక పోయిందని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి వంటి థర్మల్ పవర్ ఎ÷-లాంట్ల నిర్మాణంలో సరైన ప్రణాళికలు రూపొందించలేదని అన్నారు. వాటికి అవసరమయ్యే బొగ్గు బ్లాకులను కేటాయించుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్, తాడిచర్ల-2 ప్రాజెక్టులపై ఉన్న భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వేగవంతం చేసి పరిష్కరించిందని అన్నారు. సింగరేణి అనేది కేవలం ఒక వ్యాపార సంస్థ మాత్రమే కాదు, వేలాది మంది కార్మిక కుటుంబాల జీవితమని అన్నారు. సంస్థ లాభాల్లో ఉంటేనే కార్మికుల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని అన్నారు. ప్రతి గని, మైన్ స్థాయిలో మేనేజ్‌మెంట్, కార్మిక సంఘాలు ప్రతి కార్మికుడితో ఓపెన్ చర్చలు ప్రారంభించాలని ఆన్నారు. సంస్థ మనుగడకు తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి అందరినీ భాగస్వాములను చేస్తూ ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. రాబోయే 15 - 20 ఏళ్లలో ఇంధన రంగం విపరీతంగా మారబోతోందన్నారు. సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ ఆధారిత బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఇవి పెరిగితే థర్మల్ విద్యుత్, బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని అధికారులకు సూచనలు చేశారు. సెమీకండక్టర్స్, చిప్స్, ఈవీ బ్యాటరీల తయారీకి అవసరమైన లిథియం, కోబాల్ట్ వంటి అరుదైన ఖనిజాల మైనింగ్ రంగానికి సింగరేణి విస్తరించాలన్నారు. ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా వంటి దేశాల్లో క్రూషియల్ మినరల్స్ వేలంలో సింగరేణి పాల్గొనాలని చెప్పారు. సింగరేణి వద్ద దశాబ్దాల అనుభవం కలిగిన నిపుణులైన ఇంజనీర్లు, మైనింగ్ కార్మికులు ఉన్నారని అన్నారు.

## తెలంగాణ స్కూల్ బ్రేక్‌ఫాస్ట్‌కు ఫార్మా దిగ్గజాల చేయూత

ఫార్మా దిగ్గజాలు పెద్ద ఎత్తున సహకారం అందించాయి. దివీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్, అరబిందో ఫార్మా లిమిటెడ్ సంస్థలు హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ (HKMCF)తో చేతులు కలిపాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా చౌటుప్పల్, సంగారెడ్డిలలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్లు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా కోడంగల్‌లోని కిచెన్‌ను ఆధునీకరించనున్నారు.

దివీస్ రూ.12.18 కోట్ల విరాళం

చౌటుప్పల్‌లో గ్రీన్ ఫీల్డ్ సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు దివీస్ ల్యాబొరేటరీస్ రూ. 12.18 కోట్లు విరాళంగా ప్రకటించింది. ఈ కిచెన్ ద్వారా యాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల్లోని 31 మండలాల్లోని 1,234 పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లోని 60,000 మంది విద్యార్థులకు రోజూ పౌష్టికాహారం అందనుంది.

అరబిందో రూ.10 కోట్ల సహకారం

అరబిందో ఫార్మా రూ. 10 కోట్ల విరాళంతో సంగారెడ్డిలో బ్రౌన్ ఫీల్డ్ కిచెన్ ఏర్పాటుతో పాటు కోడంగల్ కిచెన్ ఆధునీకరణను చేపడుతోంది. దీని ద్వారా సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లోని 43 మండలాల్లోని 1,264 పాఠశాలల్లోని 85,000 మంది పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ అందుతుంది.

సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో చెక్కుల అందజేత

శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో దివీస్ ల్యాబ్స్ వైస్ ప్రెసిడెంట్ మధు బాబు, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ & ఎండి నిత్యానంద రెడ్డి చెక్కులను ఎఖవీజఖీ ప్రెసిడెంట్ శ్రీమాన్ సత్య గౌర చంద్ర దాస స్వామీజీ కి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దివీస్, అరబిందో సంస్థలను అభినందిస్తూ "ఏ చిన్నారి ఆకలి కారణంగా విద్యకు దూరం కాకూడదు" అనే తన దృక్పథాన్ని ఈ సంస్థలు బలపరిచాయని అన్నారు.

"ఈ కార్యక్రమం దేశానికే బెంచ్‌మార్క్" - సత్య గౌర చంద్ర దాస

ఎఖవీజఖీ ప్రెసిడెంట్ సత్య గౌర చంద్ర దాస మాట్లాడుతూ "పిల్లల విద్యకు ఆకలి అడ్డంకి కాకూడదనే ముఖ్యమంత్రి దృక్పథం చారిత్రాత్మకం. దివీస్, అరబిందో విరాళాలు లక్షలాది పిల్లలకు ప్రతిరోజూ పరిశుభ్రమైన ఆహారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని తెలిపారు.

దివీస్ వైస్ ప్రెసిడెంట్ మధు బాబు

నిరంతర ప్రగతి పిల్లల సంక్షేమంతోనే ప్రారంభమవుతుంది. చౌటుప్పల్ కిచెన్ సమాజం పట్ల మా అంకితభావానికి నిదర్శనం" అన్నారు.

అరబిందో ఎండి కె. నిత్యానంద రెడ్డి

ఇప్పటివరకు ఎఖవీజఖీ కు మేము 6 సెంట్రలైజ్డ్ కిచెన్లు అందించాం. వీటి ద్వారా లక్షలాది పేద పిల్లలకు రోజూ ఆహారం అందుతోంది" అని పేర్కొన్నారు.

## పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదు

సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించి ఏపీకి అవసరమైన నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. పవన్ కల్యాణ్ పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదని.. యువతను, మహిళలను చైతన్యపరిచేలా జనసేన పార్టీ తొలి అడుగులు వేసిందన్నారు. విజయవాడ నగరం ఉద్యమాల గడ్డ అని.. రాజకీయ చైతన్యానికి మరోపేరని మంత్రి అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయవాడ నాయకులకు గుర్తింపు ఉండేదన్నారు. మూడు రాజధానులని వైసీపీ అధినేత జగన్ రెడ్డి ప్రకటిస్తే.. జనసేన ఉద్యమం చేసిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన పార్టీ జనసేన అని తెలిపారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి చాలా మంది భయపడ్డారని.. జనసేనలో వీర మహిళలు, జన సైనికులు ధైర్యంగా నిలబడ్డారన్నారు. విజయవాడ కార్పొరేషన్‌లో 34 స్థానాల్లో నిలబడ్డారని.. క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొని నిలబడిన తీరు ఆదర్శమని కొనియాడారు.పార్టీలో ఉన్న కార్యకర్తల మాట నాయకులు వినాలని.. ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరూ నోరు జారవద్దని, అనవసర రాద్ధాంతాలు చేయవద్దని సూచించారు. జనసేనలో మరో గ్రూపు లేదని... ఎవరైనా పవన్ కల్యాణ్ గ్రూపే అని చెప్పుకొచ్చారు. 'కూటమిలో మనం ఉన్నాం.. కలిసికట్టుగా పనిచేయాలి. అభిప్రాయబేధాలు ఉంటే కూర్చుని, చర్చించి పరిష్కరించుకోండి. జనసేన సభ్యత్వం నమోదులో కీలకంగా చాలా మంది పని చేశారు. జనవాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో జనవాణిని నిర్వహించాలి. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాన్ని బలంగా తిప్పి కొట్టాలి. మనకు పత్రికలు, ఛానళ్లు లేవు.. కార్యకర్తలే మన మీడియా. పవన్ ఆలోచనలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి' అంటూ పిలుపునిచ్చారు. నేడు పంచాయతీ రాజ్ శాఖను దేశంలోనే రెండో స్థానంలో పవన్ కల్యాణ్ నిలబెట్టారని మంత్రి తెలిపారు. విజయవాడలోని 64 డివిజన్లలో జనసేన బలోపేతం కావాలన్నారు. కేవలం బీఫాం తెచ్చుకుని నిలబడితే గెలుపు రాదని.. కూటమిలో ఉన్నాం కాబట్టి అందరినీ కలుపుకుని వెళ్లాలని సూచించారు. ఎక్కడ జనసేన సీట్లు తీసుకోవాలి, ఎక్కడ పోటీ చేయాలనేది అధినేత పవన్ కల్యాణ్ అంతిమంగా నిర్ణయిస్తారన్నారు. అన్ని ప్రాంతాల్లో త్వరలోనే జనసేనాని కమిటీలను ప్రకటిస్తారన్నారు.

గతంలో జనసేనకు వచ్చిన ఓట్లు, సీట్లను పరిశీలించి.. కొత్త ప్రణాళికతో ముందుకు సాగాలని నేతలకు మంత్రి నాదెండ్ల మనోహర్ నిర్దేశిరచారు. జనసేన పార్టీ కోసం గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు సొంతంగా పనిచేశారని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర బాగు కోసం కూటమి విజయం సాధించాలని అందరం కలిసి పని చేశామని చెప్పారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం అంతా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మిత్రపక్ష పార్టీల నేతలను కలుపుకుని ముందుకు సాగాలని నేతలకు సూచించారు. పార్టీ కోసం పని చేసే వారిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ గుర్తించి ప్రోత్సహిస్తారని మంత్రి తెలిపారు. జనసేన పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లేలా పని చేయాలని అన్నారు. జనసేన పార్టీ బలం పెంచుకోవడం ద్వారా ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. నేడు జనసేనలో ఎంతోమంది సామాన్య కార్యకర్తగా పని చేసి వివిధ హోదాలు సంపాదించారన్నారు. రాష్ట్రంలో వైసీపీ వంటి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేలా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ కార్పొరేషన్‌లో కూటమి పార్టీ విజయకేతనం ఎగురవేయాలని కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే బొలిశెట్టి , సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, రావి సౌజన్యతో పాటు విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## సిజెపి ఆందోళనలపై ఎలాంటి పిటిషన్లు లేవు

పేర్కొన్నారు. కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) ఆందోళనలపై అసలు పిటిషనే దాఖలు కాలేదని అన్నారు. గత రెండు రోజులుగా మీడియా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. అత్యవసర పిటిషన్‌ను సీజేఐ విచారణకు స్వీకరించలేదని తప్పుడు వార్తలు ప్రసారం చేస్తోందన్నారు. శుక్రవారం కోర్టు విచారణ ప్రారంభమైన తర్వాత న్యాయవాదులు తమ కేసులను అత్యవసరంగా స్వీకరించాలని విజ్ఞప్తి చేసిన సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు సీజేపీ ఆందోళనలకు సంబంధించి ఒక్క పిటిషన్ కూడా దాఖలు కాలేదు. ఈ అంశంపై విచారణ చేపట్టాలని ఎవరో ఒక లాయర్ మాత్రం విజ్ఞప్తి చేశారు. ఓ అభ్యర్థనను పిటిషన్‌గా ఎలా స్వీకరిస్తాం అని సీజేఐ అన్నారు. జులై 20న సీజేపీ చేపట్టిన చలో పార్లమెంట్ ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో అత్యవసరంగా విచారణ చేపట్టాలని న్యాయవాది నరేంద్ర మిశ్రా బుధవారం సుప్రీం కోర్టును అభ్యర్థించారు. పోలీసు దాడులకు సంబంధించి తన వద్ద వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఆందోళనకారుల్లో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారని, వారి కోసమైనా అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. అయితే, సుప్రీం కోర్టు అందుకు తిరస్కరించినట్లు వార్తలు వచ్చాయి. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని, అలాగే పిటిషనర్ కూడా సమయం వృథా చేసుకోవద్దని సీజేఐ హితవు పలికినట్లు రాసుకొచ్చాయి. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా..' మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సీజేఐ అన్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. మరోవైపు, కోర్టు విచారణలకు సంబంధించిన ఆడియో, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంపై సుప్రీం కోర్టు నిషేధం విధించింది. ఒక వేళ పోస్టు చేయాలనుకుంటే సుప్రీం కోర్టు లేదా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్స్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆదేశించింది. కోర్టు కార్యకలాపాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం వల్ల దుర్వినియోగమవు తున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వికాస్ సింగ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా అంగీకరించారు. నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై పూర్తి వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ముందస్తు చర్యల్లో భాగంగా నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

వ్యవస్థలో కీలక అంశాలపై చర్చించారు. దాదాపు గంటన్నరపాటు ఈ చర్చలు జరిగాయి. తమ డిమాండ్లను సీజేపీ లిఖితపూర్వకంగా ప్రభుత్వం ముందుంచింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని సీజేపీ ప్రతినిధులు స్పష్టం చేశారు. పేపర్ లీక్ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటుకు ర్యాలీ నిర్వహించిన విద్యార్థులపై పెట్టిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించాలని స్పష్టం చేశారు. ఇందుకు కేంద్ర మంత్రులు స్పందిస్తూ తమకు ఒక రోజు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో, రేపు మరోసారి భేటీ అయ్యేందుకు ఇరు వర్గాలు నిర్ణయించాయి. కేంద్రం మంత్రులతో సమావేశం అనంతరం సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. కేంద్రం ముందు 3 ప్రధాన డిమాండ్లు పెట్టామని సీజేపీ ప్రతినిధి సౌరభ్ దాస్ తెలిపారు. మూడింట్లో రెండు డిమాండ్లపై కేంద్రం సానుకూలంగా ఉందని అన్నారు. విద్యార్థులపై కేసుల ఎత్తివేతకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని తాము కోరినట్టు చెప్పారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సంబంధించి రేపటి వరకు కేంద్రం గడువు కోరిందని సౌరభ్ దాస్ చెప్పారు.కేంద్రం, కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధుల మధ్య చర్చలు ముగిశాయి. ఇందులో భాగంగా కేంద్రం ముందు సీజేపీ మూడు ప్రధాన డిమాండ్లను ఉంచింది. ధర్మేంద్ర ప్రధాన్ (రాజీనామా, పేపర్ లీక్‌ల కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం, విద్యార్థులపై కేసులు ఎత్తివేయడం వంటి డిమాండ్లు చేసినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు. ప్రధాన్ రాజీనామా తప్ప మిగతా రెండు డిమాండ్లకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని వెల్లడించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న తమ డిమాండ్‌పై రేపు మధ్యాహ్నం వరకు ప్రభుత్వం సమయం కోరిందని పేర్కొన్నారు. త్వరలోనే ఆయనను పదవి నుంచి తొలగిస్తుందని తాము ఆశిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 2గంటలపాటు జరిగిన ఈ సమావేశానికి కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ హాజరుకాగా.. సీజేపీ తరఫున పార్టీ జాతీయ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా వెళ్లారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో విద్యాశాఖ మంత్రి రాజీనామా తప్ప మరేదీ ఆమోదయోగ్యం కాదని సీజేపీ డిమాండ్ చేసింది. అది నెరవేరకపోతే ఉద్యమం మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించింది. ప్రధాన్ వైదొలిగే వరకు తమ నిరసనలు కొనసాగుతాయని పునరుద్ఘాటించింది.

# సంపాదకీయం

## బొద్దింకలను తేలికగా తీసుకోరాదు !

దేశంలో ఏ ఆందోళన జరిగినా దాని వెనక రాజకీయాలు ఉన్నాయని ఆరోపించడం పాలకులకు అలవాటుగా మారింది. అంతే తప్ప ఆ ఆందోళనల వెనక ఉన్న సత్యాలను గుర్తించడం లేదు. ఆక్రందనలను వినడం లేదు. ఆందోళనల వెనక ఉన్న సమస్యలను గుర్తించడం లేదు. దేశంలో కాంగ్రెస్, బిజెపిలు ఎవరు పాలకులుగా ఉన్నా జరుగుతున్నది ఇదే. రాష్ట్రాల్లో కూడా ఇదే తరహా పాలనను కొనసాగిస్తున్నారు. దేశంలో ఇప్పుడు కాక్రోచ్ జనతాపార్టీ చేస్తున్న ఆందోళనను ముందే గ్రహించి, చర్యలు తీసుకోవడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. నీట్ పేపర్ లీక్ అయిన వెంటనే పలు రకాలుగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. కానీ కేంద్రం చూసీచూడనట్లు ఉంటూ వచ్చింది. తమకు తోచిన విధంగా చర్యలు తీసుకుంది. మళ్లీ పరీక్ష నిర్వహణకు షెడ్యూల్ ప్రకటించింది. అయితే ఇప్పుడు బొద్దింకల ఆందోళన వెనక కేవలం ఒక్క నీట్ పరీక్ష మాత్రమే లేదన్న సత్యాన్ని ఇప్పటికీ పాలకులు గుర్తించడం లేదు. బొద్దింకలు ఎవరన్నదాని పై ఆరా తీసి, వారి వెనక పాకిస్థాన్, అమెరికా, కాంగ్రెస్, ఆప్ ఉందన్న ఆరోపణలను ముందుకేసి, సమస్యలను పక్కన పెడుతున్నారు. కానీ బొద్దింకల వెనక ఆక్రోశం ఉంది. ఆందోళన ఉంది. ఆవేదనా ఉంది. దీనిని అర్థం చేసుకోవడంలో, పరిష్కరించడంలో పాలకులు ఏళ్లుగా విఫలం అవుతున్నారు. ఎల్‌నినో వస్తే నీటి కరువు లేకుండా చేసుకునే ఆలోచనలు కూడా పాలకులల వద్దలేదు. జలవనరులను శాశ్వతంగా ఉపయోగించుకునే ప్రణాళికలు లేవంటే వీరిని ఏమనాలి. అందుకే ఇవన్నీ కలగలిపిన నిరసనలే ఢిల్లీలో బొద్దింకల ఆందోళనలకు ప్రతిరూపంగా చూడాలి. దేశాంలో నిరాశా,నిస్పృహలో ఉన్న యువత వేదిక కోసం చూస్తోంది. బొదింకల గుంపు వెనకాల ఉండి తమ ఆందోళనల ఆజ్యాన్ని పోశారు. అంతే తప్ప వీటి వెనక ఎవరున్నారన్నది వారికి అవసరం లేదు. బిజెపి 12 ఏళ్ల పాలనలో పేరుకుపోతున్న అనేకానేక సమస్యలపై యువతలో దాగివున్న ఆగ్రహం పెల్లుబికింది. అంతకుముందు యూపిఎ పదేళ్ల పాలనలోనూ ఇలాంటి కోపమే యువతలో ఆవహించింది. దానిని బిజెపి క్యాష్ చేసుకుని అధికారానికి వచ్చింది. అధికారంలో ఉన్న వారు సమస్యలను గుర్తెరిగి పరిష్కరించడం అలవాటు చేసుకోవడం లేదు. ఎసి గదుల్లో కూర్చుని పోలీసులు ఇచ్చిన నివేదికలను ముందేసుకుని చేస్తున్న చర్య కారణంగా ప్రజల మనస్సులను తెలుసుకోలేక పోతున్నారు. దేశంలో ధరలు పెరుగుతున్నాయి. విద్య, వైద్యం ఖరీదైనదిగా మారింది. ఆస్పత్రులు మాఫియాగా మారాయి. ప్రజల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు లక్షల్లో ఫీజులు గుంజుతున్నాయి. నిరుద్యోగం ఏటికేడు పెరుగుతోంది. అలాగే రూపాయి విలువ పడిపోతోంది. ఇవన్నీ కూడా తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలు. పాలకులు అన్నవారికి ఇవే ముఖ్యం కావాలి. కానీ సమస్యలను గుర్తించకుండా, వీటిపై ఎక్కడా మోడీ ప్రభుత్వం ఫోకస్ పెట్టిన దాఖలాలు లేవు. నాయకులు జీతాలు పెరిగాయి. అలా అనడం కన్నా పెంచేసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిల జీతాలు, భత్యాలను ఇబ్బడిముబ్బడిగా పెంచుకున్నారు. కార్లు, విమాన ప్రయాణాలు అన్నీ ప్రజల డబ్బుతోనే ఎంజాయ్ చేస్తున్నారు. అధికారంలోకి రాగానే కోట్లు వెచ్చించి బంగళాలు కట్టుకుంటున్నారు. ప్రాజెకట్‌ఉల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారు. కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారు. కానీ వీటివల్ల ప్రజలకు మిగిలింది సున్నా. తెలివి ఉండి కాస్తా చదువుకున్న వారంతా విదేశాలకు వెళ్లిపోతున్నారు. ఇక్కడే ఉన్నవారు తిండికి లేక, ఉద్యోగం రాక, కూలీ దొరక్క అల్లాడిపోతున్నారు. చదువుకున్న వారి పరిస్తితి మరీ దయనీయంగా ఉంది. బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాత పెద్ద ఎత్తున పరిశ్రలమ స్థాపన లాంటివి జరగడం లేదు. ఉన్న పరిశ్రమలను మూసేస్తున్నారు. ఇలాంటివన్నీ కూడా నిరుద్యోగ, చదువుకున్న యువతలో అసహనం పెంచుతోంది. సర్ ప్రక్రియ లాంటిదే తీసుకుంటే చాలా క్లిష్టంగా ఉంది. చదువుకున్న వారే ఈ ప్రక్రియలో పాల్గొనడం కష్టంగా ఉంది. దేశంలో మోసాలు, దగాలు, రకరకాల ఆన్‌లైన్ మోసాలు పెరిగాయి. చట్టాలు ఉన్నా, ఉన్నవాడికే చుట్టంగా మారాయి. ప్రధాని మోడీ ప్రజలతో మమేకం అయి వుంటే ఇవన్నీ తెలిసేవి. కానీ మోడీ పార్లమెంటుకు రావడం తక్కువే. అక్కడ చర్చలో పాల్గొనడం కూడా తక్కువే. గతంలోలాగా ఇప్పుడు పార్లమెంటులో చర్చలకు అవకాశం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా నియంతృత్వ ధోరణులను వ్యతిరేకించే వారంతా రోడ్డెక్కుతున్నారు. ఆక్రమిత కాశ్మీర్ కావచ్చు, అర్జెంటీనా కావచ్చు... ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలకు దిగుతున్నారు. సమస్య చిన్నదే అని మనం అనుకుంటే సరిపోదని గుర్తించాలి. ఎందుకంటే అంతరాంతరాల్లో దాగివున్న ఆందోళనలకు, ఆగ్రహానికి ప్రతిరూపమే కాక్రోచ్ ఉద్యమం. గనులు, భూములు, ఫ్యాక్టరీల మీద ఆధిపత్యం ఉన్నవాళ్లంతా అధికారంలో ఉంటున్నారు. ఆ సంపదపై ఆధిపత్యాన్ని కొనసాగించటానికి అధికారం అడ్డం పెట్టుకుంటున్నారు. ఇలాంటి సమయాల్లో సోషల్ మీడియా ప్రజాగ్రహాన్ని కొంతమేరకు కదిలించేలా చేయగలుగుతోంది. కోట్లాది గొంతుకలను ఏకం చేస్తోంది. గతంలో ఎప్పుడూ ఇంతటి వైవిధ్య, విశాల వేదిక ప్రజలకు అందుబాటులో లేదు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించలేని పరిస్థితిని సృష్టించిన తర్వాత సోషల్ మీడియానే జననాడిగా మారుతోంది. అసమ్మతులకూ, అసంతృప్తులకూ వేదికగా మారక తప్పటంలేదు. టీవీలూ, పత్రికలూ అధికార పార్టీలకు బాకాలుగా మారిన ప్రస్తుత ప్రపంచంలో సోషల్ మీడియా ప్రజలను ఏకతాటిపైకి తెస్తోంది. అన్ని దేశాల్లోనూ యువత సోషల్ మీడియానే ఆసరాగా చేసుకుని ప్రభుత్వాలను ప్రశ్నించటం మొదలు పెట్టారు. పాలకులు చేస్తున్న తప్పులపై ఎప్పటికప్పుడు విమర్శలు చేస్తున్నారు. జవాబుదారీతనం కోసం డిమాండు చేస్తున్నారు. అలా చేయడంలో భాగంగానే నీట్‌లో జరిగిన అవకతవకలకు బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిగిపోవాలని కోరటం ద్వారా కాక్రోచ్ పార్టీ కార్యక్షేత్రంలోకి దిగింది

# మంత్రి నారా లోకేష్ ను కలిసిన కొంకుల

## బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు

### పట్టణ సుందరీకరణ, స్టేడియం, పార్క్ కోసం మంత్రికి వినతి పత్రం అందించిన

టిడిపి సీనియర్ లీడర్ డాక్టర్ కొంకుల రాంబాబు బద్వేలు, జూలై 24 (విజన్ ఆంధ్ర) బద్వేలు మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని విధాల ఆదుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు కొంకుల రాంబాబు ఐటి, విద్యాశాఖ అమరావతిలోని మంత్రి ఛాంబర్ లో నారా లోకేష్ ను కలిసి వినతి పత్రం అందించి బద్వేలు మున్సిపాలిటీలో సుమారులక్షకు పైగా జనాభా కలిగిన కడప జిల్లా లోని బద్వేలు మున్సిపాలిటీకి 35 వార్డులు ఉన్నాయని గతంలో ప్రభుత్వ నిధులతో గత వైకాపా ప్రభుత్వంలో వారి పార్టీకి సంబంధించిన వార్డులకు మరియు జనసంచారం లేని ప్రాంతాలలో సిమెంటు రోడ్లు, మురుకు నీటి కాలువలు, కల్వర్టులు నిర్మించారని పట్టణంలోని తెలుగుదేశం పార్టీకి అనుకూలమైన వార్డులలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆయన మంత్రికి వివరించారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలు ఎక్కువ శాతం పట్టణంలో నివసిస్తున్నారని వారికి సంబంధించిన వార్డులలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను గత పాలకుల నిర్లక్ష్యం చేయడంతో నేడు ఆయా వార్డు ప్రజలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు.



బద్వేల్ ప్రజలు ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్న పట్టణ సుందరీకరణ, క్రీడాకారుల కొరకు స్టేడియం, ఆహ్లాద వాతావరణం కోసం ఒక పార్కు కొరకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి అన్ని విధాల బద్వేల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని ఆయన మంత్రిని కోరారు. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరలో బద్వేల్ మున్సిపాలిటీకి నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు

# సోమాలియా చిన్నారికి కేర్ హాస్పిటల్స్‌లో పునర్జన్మ

హైదరాబాద్, జూలై 24 (విజన్ ఆంధ్ర): సోమాలియాకు చెందిన 9 నెలల చిన్నారి మాస్టర్ షఫీ మహమ్మద్ హుస్సేన్‌కు ప్రాణాపాయ స్థితికి చేరిన హైడ్రోసెఫాలస్, అరుదైన కొరాయిడ్ ప్లెక్సస్ గ్లియోన్యూరల్ ట్యూమర్‌కు కేర్ హాస్పిటల్స్ వైద్యులు ఒకే శస్త్రచికిత్సలో రెండు క్లిష్ట న్యూరోసర్జరీలు విజయవంతంగా నిర్వహించినట్లు కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్ గుప్తా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ లక్ష్మీనాథ్



శివరాజు నేతృత్వంలోని బృందం ముందుగా వీపీ షంట్ అమర్చి మెదడుపై ఒత్తిడిని తగ్గించి, అనంతరం కణితిని పూర్తిగా తొలగించినట్లు తెలిపారు. బయాప్సీ పరీక్షలో కన్సల్టెంట్ పాథాలజిస్ట్ డాక్టర్ విజయ అరుదైన పీడియాట్రిక్ గ్లియోన్యూరల్ ట్యూమర్‌గా నిర్ధారించారని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం మెరుగుపడి మూడు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యాడని తెలిపారు. శిశువుల్లో అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హరిత

### విద్యార్థులతో ముచ్చటించి, అభ్యసన సామర్థ్యాల పరిశీలన
### ుమెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశం
### .ుపాఠశాల ఆవరణలో 'వనమహోత్సవం' మొక్కలు నాటిన కలెక్టర్



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై:24.(విజన్ ఆంధ్ర) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హరిత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పరిశీలించారు.ుపాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధనా తీరును, ఉపాధ్యాయుల పనితీరును కలెక్టర్ సమీక్షించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారి అభ్యసన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారుునాణ్యమైన భోజనం, పరిశుభ్రత తప్పనిసరి:అనంతరం పాఠశాల వంటశాలను మరియు భోజన వసతులను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందిస్తున్నదీ లేనిదీ ఆరా తీశారు. వంటశాలలో నిరంతరం పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలని, విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని అన్నారుపర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతఅని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన 'వనమహోత్సవం' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ... "పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. నాటిన ప్రతి మొక్కనూ దత్తత తీసుకొని, అది పెరిగే వరకు జాగ్రత్తగా సంరక్షించాలన్నరు ు పాఠశాలల అవసరమైన మౌలిక వసతులను వెంటనే మెరుగుపరచాలని, విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం లేదు

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉచిత డాక్యుమెంట్ తయారీ సేవలు.

కడప,జులై 24( విజన్ ఆంధ్ర)వైఎస్సార్ కడప జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్. నెం.396 ద్వారా ప్రజలకు మరింత పారదర్శకమైన, సులభమైన, వేగవంతమైన మరియు ప్రజా కేంద్రిత రిజిస్ట్రేషన్ సేవలను అందించాలనే లక్ష్యంతో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు (=వస్త్రఅర్‌తీఫ్‌అశీఅ ావఐఖు ఖవఅఎతీుం) ఏర్పాటు చేయాలని నిర్ణయించిందనీ జిల్లా రిజిస్టర్ పివిఎన్ బాబు తెలిపారు,అయితే, ఈ జి.ఓ.ను ఉపసంహరించుకోవాలని కోరుతూ డాక్యుమెంట్ రైటర్ల సంఘం సభ్యులు 20-07-2026 నుండి సమ్మె చేపట్టారు. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల అమలుతో తమ జీవనోపాధికి భంగం కలుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై డాక్యుమెంట్ రైటర్ల సంఘంతో చర్చించి సమస్యను,సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర కమిషనర్ మరియు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, అధికారి 23-07-2026న సంఘ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో సంఘ ప్రతినిధులు సమ్మెను విరమించుకోవడానికి అంగీకరించి, అందుకు సంబంధించిన నిర్ణయంపై సామూహికంగా సంతకాలు కూడా చేశారన్నారువెంటనే వారు తమ నిర్ణయాన్ని మార్చుకుని సమ్మెను కొనసాగించాలని నిర్ణయించడంతో, రిజిస్ట్రేషన్ సేవల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అసౌకర్యం ఏర్పడుతోందన్నారుఈ నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రిజిస్ట్రేషన్ సేవలను నిరంతరంగా అందించేందుకు రిజిస్ట్రేషన్ & స్టాంపులు శాఖ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిందనీ. రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన పబ్లిక్ డేటా ఎంట్రీ మాడ్యూల్ (ాబఎశ్రీఱష ఇఖు జుఅ- ~తీఎ వీశీఐబ్రీవ) ద్వారా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే డాక్యుమెంట్ల తయారీ, డేటా ఎంట్రీ తదితర సేవలను సంబంధిత శాఖ సిబ్బంది ప్రజలకు అందిస్తున్నారనీఈ సేవల కోసం ప్రజల నుండి ఎటువంటి రుసుము వసూలు చేయబడదనీ డాక్యుమెంట్ తయారీ మరియు డేటా ఎంట్రీ సేవలు పూర్తిగా ఉచితంగా అందించబడతాయన్నారుఅందువల్ల, డాక్యుమెంట్ రైటర్ల సమ్మె కారణంగా ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. తమ రిజిస్ట్రేషన్ అవసరాల కోసం సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్భయంగా సందర్శించి సేవలను పొందవచ్చనీ శాఖ అధికారులు మరియు సిబ్బంది ప్రజలకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సజావుగా, వేగవంతంగా పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారనీ జిల్లా ప్రజలు ఈ ఉచిత సదుపాయాన్ని వినియోగించుకొని తమ రిజిస్ట్రేషన్ పనులను యథావిధిగా పూర్తి చేసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ పివియన్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# కొత్మీర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

దహేగం, జూలై 24 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగం మండలంలోని కొత్మీర్ గ్రామ పంచాయతీలో శ్రీ శ్రీ విజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఐ కేర్ కాగజ్ నగర్ మరియు లయన్స్ క్లబ్ వారి సహకారంతో, గ్రామ సర్పంచ్ నాయికిని సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన నేత్ర వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులు ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరీక్షించి, కంటి ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. వయస్సు సంబంధిత కంటి సమస్యలు, చూపు మందగించడం, కంటి మంట, నీరు కారడం వంటి సమస్యలతో వచ్చిన వారికి ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయడంతో పాటు కళ్లద్దాలు కూడా పంపిణీ చేశారు. కంటి శస్త్రచికిత్స అవసరమైన రోగులను గుర్తించి, వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని శ్రీ శ్రీ విజన్ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించేందుకు కృషి



చేస్తామని తెలిపారు. ఐ కేర్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్సలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శిబిరంలో పాల్గొన్న గ్రామ ప్రజలు ఉచితంగా కంటి పరీక్షలు, మందులు, కళ్లద్దాలు అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయికిని సత్యనారాయణ గ్రామ కార్యదర్శి పుష్పలత ప్రజలు. గదే రమేష్ , = మల్లేష్ + సురేష్ జుమ్మడి మహేష్ ప్రజాప్రతినిధులు, శ్రీ శ్రీ విజన్ ఫౌండేషన్. ఐ కేర్ లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్య బృందం, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# పెద్దపల్లి జిల్లాలో 128 ఎకరాల్లో మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్

### నాణ్యమైన మొక్కల సరఫరాపై కంపెనీలకు ఆదేశాలు
### ప్రభుత్వ ప్రోత్సాహకాలతో ఆయిల్‌పామ్ సాగు విస్తరించాలని రైతులకు పిలుపు
### ఆయిల్‌పామ్ మొక్కలు నాటిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై-24(విజన్ ఆంధ్ర)పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో 128 ఎకరాల మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించి, రైతు గీట్ల పవన్‌కుమార్‌రెడ్డి 17 ఎకరాల్లో చేపట్టిన తోటలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలు, నాణ్యమైన మొక్కల సరఫరా, ఫ్యాక్టరీ నిర్మాణ పురోగతిపై అధికారులు, కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. తిరుమల ఆయిల్‌కెమ్ ఫ్యాక్టరీ పనులు అక్టోబర్‌లో పూర్తై కార్యకలాపాలు



ప్రారంభమయ్యేలా చర్యలు కొనసాగుతున్నాయని కంపెనీ ఎండీ మనీష్ బురారియా తెలిపారు. రైతులకు నాణ్యమైన మొక్కలనే సరఫరా చేయాలని కంపెనీ ప్రతినిధులకు కలెక్టర్ ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, వి బి జి రామ్ జి పథకం కింద 100 శాతం సబ్సిడీతో లభిస్తున్న ఫార్మ్‌పాండ్లను వినియోగించి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటి వినియోగంతో దీర్ఘకాలిక ఆదాయం అందించే ఆయిల్‌పామ్ సాగును రైతులు విస్తృతంగా చేపట్టి ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి ఎన్‌టీఏను రద్దు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి

మక్తల్, జులై 24 విజన్ ఆంధ్ర పి.డి.ఎస్.యు, ఎన్.ఎస్.యు.ఐ, ఏ.వై.ఏ.ఎం మక్తల్ నియోజక వర్గ కమిటీ పిలుపు మేరకు నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బంద్ సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏ.వై.ఏ.ఎం అధ్యక్షులు పృధ్విరాజ్, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహేష్, యవజన కాంగ్రెస్ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ, దేశంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని అన్నారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో జరుగుతున్న వరుస వైఫల్యాలు, పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు, సాంకేతిక లోపాలు, అవకతవకల కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు న్యాయం కోసం ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకతను తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు న్యాయం కోరుతూ శాంతియుతంగా నిరసనలు చేపడితే వారిపై పోలీసు బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థుల గొంతును అణిచివేయడం కాకుండా వారి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని, సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని బి. మహేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు, జిల్లా కోశాధికారి గణేష్, మండల్ నాయకులు వెంకటేష్, రవి ఎన్.ఎస్.యు.ఐ, ఏ.వై.ఏ.ఎం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారు.

# శాతం కూటమి వైపే ఉన్నారా

విజయవాడ, జూలై 24ఏపీలో తాజాగా మరోసారి ఐవీఆర్ ఎస్ సర్వే జరిగిందా? ప్రజల అభిప్రాయాలను మరోసారి సీఎం చంద్రబాబు తెలుసుకున్నారా? వారి అభిప్రాయాలను దూసుకున్నారా? అంటే.. ఔనన అంటున్నారు టీడీపీ నాయకులు. పార్టీ పరంగా కాదు.. ఈ సారి కూడా సర్కారు పరంగానే సర్వే సాగిందని చెబుతున్నారు. పార్టీ వర్గాల కథనం మేరకు.. గత మే-జూన్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మంది నుంచి ప్రభుత్వం ఫీడ్ బ్యాక్ తీసుకుంది. ప్రధానంగా ఇది సర్కారు విజయంపైనే సాగిందని చెబుతున్నారు. ం మొత్తంగా 5 అంశాలపై ఈ దఫా ఐవీఆర్ ఎస్ సర్వే సాగిందని నాయకులు తెలిపారు. 1) ప్రభుత్వ సంక్షేమ పథకాలు: వీటిపైనే ఎక్కువగా ఫోకస్ చేస్తున్న సర్కారు.. గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన దానికంటే ఎక్కువగానే ఇస్తున్నారు. అలాగే.. అన్ని వర్గాలకు కూడా మేలు చేస్తున్నాం

# శస్త్రచికిత్స చేసి పునర్జన్మ నిచ్చిన కేకే స్వర ఆస్పత్రి

## ట్రామాటిక్ దయాఫ్రాగ్మాటిక్ హెర్నియాగ్యాస్ట్రిక్ పెర్ఫొరేషన్‌కు క్లిష్ట ఆపరేషన్
## రోగి ప్రాణాలు కాపాడిన వైద్య బృందం



బోడుప్పల్,జూలై 24(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్‌లోని కేకే స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు అత్యంత అరుదైన, ప్రాణాపాయ స్థితికి దారితీసే ట్రామాటిక్ దయాఫ్రాగ్మాటిక్ హెర్నియా విత్ గ్యాస్ట్రిక్ పెర్ఫొరేషన్ కేసుకు విజయవంతంగా అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడారు. క్లిష్ట పరిస్థితిలో ఆస్పత్రికి చేరిన రోగికి వైద్యులు వెంటనే శస్త్రచికిత్స చేపట్టి విజయవంతంగా చికిత్స అందించారు.రోగికి ఎమర్జెన్సీ ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీతో పాటు థొరాకొటమీ నిర్వహించి, ఓమెంటల్ ప్యాచ్ రిపేర్ మరియు దయాఫ్రాగ్మాటిక్ హెర్నియా రిపేర్ ప్రక్రియలను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండగా, వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను డా. ఎల్. సాయి భార్గవ్ (లాపరోస్కోపిక్ సర్జన్), డా. అరుణ్ కనాలా (థొరాసిక్ సర్జన్), డా. జి. క్రాంతి కిరణ్ (క్రిటికల్ కేర్ & అనస్థీషియా నిపుణులు), డా. కృష్ణస్వామి (పల్మనాలజిస్ట్), ఆర్ఎంఓ కుమారస్వామి సమన్వయంతో కూడిన వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కేకే స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా. శ్రీకాంత్ మోటే మాట్లాడుతూ సమయానికి సరైన నిర్ధారణ, వైద్య బృందం సమన్వయం, అత్యాధునిక వైద్య సాంకేతికతతో ఈ అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేయగలిగామని తెలిపారు. అత్యవసర వైద్యం నుంచి సూపర్ స్పెషాలిటీ సేవల వరకు అత్యున్నత ప్రమాణాలతో చికిత్స అందించడం తమ ఆస్పత్రి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# పీర్జాదిగూడలో ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

## -గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా ఇద్దరు విద్యార్థులకు స్కూల్ ఫీజుల చెల్లింపు
## మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం



బోడుప్పల్,జూలై 24(విజన్ ఆంధ్ర) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పుట్టినరోజు పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. ఐటీ, పారిశ్రామిక, పట్టణాభివృద్ధి రంగాల్లో తెలంగాణను దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల కల్పన, మున్సిపల్ సేవల ఆధునీకరణ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ఆదర్శనీయమని అన్నారు.రాజకీయ నాయకుడిగానే కాకుండా సమాజ సేవకు ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తిగా కేటీఆర్ ఎన్నో సేవా కార్యక్రమాలకు ప్రేరణగా నిలిచారని, ఆయన జన్మదినాన్ని ప్రతి ఏడాది సేవా దినోత్సవంగా నిర్వహించడం బీఆర్ఎస్ కార్యకర్తల సంప్రదాయంగా మారిందని పేర్కొన్నారు. 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన సుబ్రత్ పరిహారి, కిరణ్ కులకర్ణి కుటుంబాల ఇద్దరు విద్యార్థుల స్కూల్ ఫీజులను చెల్లించి వారి విద్యాభ్యాసానికి అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు.అదేవిధంగా బీఆర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వందలాది మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోగా, పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్లూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కొండే పోచయ్య, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, నాయకులు జావీద్ ఖాన్, అకుల మధుకర్,శ్యామలశ్రీనివాస్, శ్యామలసాయిలు, అంజనేయులు, బాలరాజు కోటేశి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, నర్సిరెడ్డి, రాంరెడ్డి, గడీల జగన్ రెడ్డి, రాయల అశోక్, జోసెఫ్ రెడ్డి, సతీష్, బుల్లెట్ శంకర్, చిర్ర సంతోష్, పాతం నరేందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, విజయ్,మల్లం వెంకటేష్, ప్రవీణ్ రెడ్డి, సాగర్ రెడ్డి, అశోక్ రెడ్డి, నారాయణ రెడ్డి, సాయి శెట్టి, కోల శ్రీనివాస్, శంకరయ్య, సత్యం, మధు, శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్‌టీచర్స్ మీటింగ్ 4.0కు విశేష స్పందన

## జిల్లావ్యాప్తంగా 2,042 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఘనంగా నిర్వహణ
## 1.50 లక్షల మందికిపైగా విద్యార్థులు, తల్లిదండ్రుల భాగస్వామ్యం
## ఉత్సాహంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు






కడప,జూలై 24 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడం, పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా చేపట్టిన "మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (ఎం.పీ.టీ.ఎం) – 4.0" కార్యక్రమం వైఎస్ఆర్ కడప జిల్లాలో పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది.జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఆదర్శ, గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఒకే సమయంలో ఈ సమావేశాలను నిర్వహించారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో, ఆయా రెవెన్యూ డివిజన్ల పరిధిలో నియమితులైన మండలస్థాయి ప్రత్యేక అధికారుల సమక్షంలో కార్యక్రమాలునిర్వహించగా, ప్రజాప్రతినిధులు,అధికారులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ విద్యపై తమ విశ్వాసాన్ని చాటారు. 2,042 విద్యాసంస్థల్లో ఒకేసారి నిర్వహణజిల్లాలో మొత్తం 2,042 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ ' టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. వీటిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు కూడా ఉన్నాయి.ఈ సమావేశాల్లో 1,53,697 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల చదువు, హాజరు, అభ్యాస నైపుణ్యాలు, భవిష్యత్ లక్ష్యాలపైఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా చర్చించారు.పాఠశాలలకు రూ.46.67 లక్షల నిధులుఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం జిల్లాలోని పాఠశాలలకు రూ.46,67,400 విడుదల చేసింది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాలలకు నిధులు కేటాయించారు.నిధుల కేటాయింపు ఇలా.030 మంది విద్యార్థులు రూ.900,31100 మంది రూ.2,250,101250 మంది రూ.4,5002511000 మంది రూ.6,750,1001 మందికి పైగా రూ.9,000ఈ నిధులతో పాఠశాలల అలంకరణ, స్వాగత ఏర్పాట్లు, విద్యార్థుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తాగునీరు, ఇతర మౌలిక ఏర్పాట్లు చేపట్టారు.అందంగా ముస్తాబైన పాఠశాలలుజిల్లాలోని పాఠశాలలను రంగురంగుల తోరణాలు, బెలూన్లు, పూల అలంకరణలు, స్వాగత ద్వారాలు, రంగవల్లులతో ప్రత్యేకంగా అలంకరించారు. తల్లిదండ్రులకు ఘన స్వాగతం పలుకుతూ విద్యార్థులు సంప్రదాయ బద్ధంగా ఆహ్వానం అందించారు. పాఠశాలల ప్రాంగణాల్లో విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనలు, సైన్స్ నమూనాలు, కళాఖండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహంచదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, విజ్ఞాన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించిప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు.ప్రభుత్వ విద్యపై విశ్వాసానికి నిదర్శనంజిల్లావ్యాప్తంగా జరిగిన మెగా పేరెంట్స్ ' టీచర్స్ మీటింగ్‌కు లభించిన విశేష స్పందన ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు, ప్రజాప్రతినిధులు వారి ప్రసంగాల ద్వారా తెలిపారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసే దిశగా ఈ సమావేశాలు కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పెద్ద ఎత్తున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# నీతి తారా పోర్టల్ ద్వారా జిల్లాలో సమగ్ర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 24,(విజన్ ఆంధ్ర)నీతి ఆయోగ్ అమలు చేస్తున్న ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం, ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడంలో నీతి తారా పోర్టల్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నీతి తారా పోర్టల్ వినియోగం, డేటా ఎంట్రీ, డేటా పర్యవేక్షణ, విశ్లేషణలపై జిల్లా స్థాయి అధికారులు, సాంకేతిక సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన కీలక పనితీరు సూచికలను నిరంతరం పోర్టల్‌లో నమోదు చేసి, వాటిని విశ్లేషించడం ద్వారా జిల్లాలోని అభివృద్ధి సూచీల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించవచ్చని తెలిపారు. డేటా ఆధారిత ప్రణాళికలు రూపొందించడం, లోపాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టడం, ప్రభుత్వ పథకాల అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో నీతి తారా పోర్టల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పోర్టల్‌లో నాణ్యమైన సమాచారాన్ని సకాలంలో నమోదు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో నీతి తారా పోర్టల్ వినియోగ విధానం, డేటా మానిటరింగ్, నివేదికల విశ్లేషణ, సాంకేతిక అంశాలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈడిఎం గౌతం రాజ్, ఏబీఎఫ్ డా. బాలరాజు రాజారాం, ఈడి.సిఈఎల్ మాస్టర్ ట్రైనర్ నర్సింగ్ దాస్, ఎడెల్ టెక్నికల్ అసిస్టెంట్ ఉదయ్, సంబంధిత ప్రతినిధులు, జిల్లాలోని వివిధ శాఖల సాంకేతిక సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# 200 కోట్లతో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నుపరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 24 జులై కోహెడ మండలంలో తంగ ళ్లపల్లి గ్రామ శివారులో దాదాపు 23 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం క్షేత్రస్థాయిలోపరిశీలించారు. నిర్మాణ ప్రాంతం మొత్తం కలియ తిరిగారు. రాష్ట్రంలోనే నిర్మాణ పురోగతిలో ఖమ్మం జిల్లా తోసమానంగాఅగ్రస్థానంలోకొనసాగుతుందని, 23 ఎకరాల్లో అతి పెద్ద విద్యాసంస్థ నిర్మాణం కావున మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలో యుద్ధ ప్రతిపాదకన పూర్తి చెయ్యాలనిఈడబ్ల్యూఐడిసిఇంజనీరింగ్అధికారులనుఆదేశించారు.అధునాతన సాంకేతిక విధానంలో లిమై-వన్ టెక్నాలజీలి తో ఎలాంటి ఇటుకలు వాడకుండా ఈ కాంప్లెక్స్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. చుట్టూ కొండల నడుమ పచ్చని చెట్లమధ్యనిర్మితమవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్రంలో ఒక రోల్ మెడల్ గా నిలుస్తుందని తెలిపారు.

# గురుకులలో కమిటీలను వేసి వారి సమక్షంలో సరుకులను సజావుగా అందించేటట్లు చూడాలని ప్రిన్సిపల్ లను ఆదేశించిన కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 24 జూలైసిద్దిపేటజిల్లాలోని అన్ని గురుకులాలో విద్యార్థులతో మెస్ కమిటీలు వేసి, వంట సరుకులను వారి సమక్షంలో సహవుగా అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ప్రిన్సిపల్లనుఆదేశించారు.కోహెడ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలోపరిశీలించారు.అన్నం, క్యాబేజీ, పప్పు, రసం, పెరుగులను తనికి చేశారు. కూరలు నాణ్యతతో పాటు రుచికరంగా ఉన్నాయా అని విద్యార్థులతో ఆరా తీశారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ప్రతి వంటకం రుచికరంగా విద్యార్థులందరికీ సరిపోయేలా వండాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ తనికి చేశారు. రికార్డు రాయకపోవడం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట సిబ్బందికి సరుకులు అందించే ముందు గురుకులంలో విద్యార్థులతో వేసిన మేస్-కమిటీ సమక్షంలో మాత్రమే అందించాలని ఇష్టానుసారంగాజూనియర్అసిస్టెంట్,ఉపాధ్యాయులు, వంట సిబ్బంది వ్యవహరిస్తే సహించేది లేదనిహెచ్చరించారు.ప్రతి రోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం సంబంధించి సరుకులుకొలతప్రకారంఅందించినప్పుడే రికార్డులో రాయాలని ఇలా రాయకపోవడం పైన విచారణ జరపాలని డిసిఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.

# వాంకిడి, భంబారా ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఆకస్మిక తనిఖీ



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 24,(విజన్ ఆంధ్ర)కొమురం భీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి, భంబారా ఆశ్రమ ఉన్నత పాఠశాలలను జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (ఐబొూ) శ్రీ జాదవ్ అంబాజీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులహాజరు, తరగతి గదుల బోధన, వసతి గృహ నిర్వహణ, భోజనశాల, వంటశాల, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, వైద్య సదుపాయాలు, భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.విద్యార్థులలతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, ఆహారం నాణ్యత, వసతి సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పోషకాహారం అందేలా అధికారులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు విద్యార్థినులకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీతో పాఠశాల నిర్వహణపై మరింత బాధ్యతతో పనిచేయాలని సిబ్బందికి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జాదవ్ అంబాజీ స్పష్టం చేశారు ఈసందర్భంగా భంబారా ఆశ్రమ పాఠశాల విద్యార్థుల కు బెడ్ సీట్, టూవాలా నోట్ బుక్స్ పంపిణి చేశారు,ఈసందర్భంగా పాఠశాల సిబ్బంది జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జాదవ్ అంబాజీ గారికి శాలువా తో సన్మానం చేసారు కార్యక్రమం లో పి ఏం ఆర్ సి ఏ సి ఏం ఓ పూర్కా ఉద్దవ్ వాంకిడి భంబారా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు మాడుగుల నారాయణ మూర్తి ,డి లక్ష్మిప్రస్సన్న, వార్డెన్ మంగవతి,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీటీఏడీఏ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## గడువులోగా ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి
## గుడి చెరువు సుందరీకరణ తుది దశ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 24 (విజన్ ఆంధ్ర బ్యూరో):వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన విస్తరణ, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, గుడి చెరువు బండ్ పార్క్ అభివృద్ధి, సుందరీకరణ, బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ, ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు 80 అడుగుల రహదారి నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.దేవస్థానం విస్తరణ పనులను దశలవారీగా ప్రణాళిక ప్రకారం చేపట్టి, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని చెప్పారు.గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను పరిశీలించిన కలెక్టర్, ఆర్చ్‌తో పాటు మిగిలిన తుది దశ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన సందర్భంగా, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 అడుగుల రహదారి విస్తరణ పనుల పురోగతిని కూడా పరిశీలించిన కలెక్టర్, పనుల వేగాన్ని మరింత పెంచాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, ఆర్ అండ్ బీ ఎస్ఈ భీమ్లా, ఈఈ నరసింహాచారి, పర్యాటక శాఖ ఎస్ఈ సరిత, దేవస్థానం ఈఈ రాజేష్, నీటి పారుదల శాఖ ఈఈ దయాకర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: బీఆర్ఎస్వీ డిమాండ్

## -హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిరసనలో పాల్గొన్న చారకొండ బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు

చారకొండ,జూలై 24 (విజన్ ఆంధ్ర):నీట్ పేపర్ లీక్ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో చారకొండ మండలం నుంచి బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీక్ అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షల నిర్వహణలో పారదర్శకతను తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు బొమ్మరమోని రమేష్, షేక్ సలీం,పసుల శ్రీనివాస్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు సరిరాం నాయక్,జగన్,మహేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన టిడిపి ఇన్చార్జి సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు, జూలై 24 (విజన్ ఆంధ్ర) నియోజకవర్గంలోని అట్లూరు మండలం మన్యం వారిపల్లె గ్రామానికి చెందిన ఉత్పత్తి వారి పల్లె శంకర్ రెడ్డి అనారోగ్యంతో ఉండగా చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 73 వేల ను బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం ఉదయం తన నివాస గృహంలో శంకర్ రెడ్డి కి సీఎం సహాయ నిధి చెక్కును అందచేశారు ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అదేవిధంగా అనరోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్న పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని తెలిపారు అదేవిధంగా, అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని వారికి అండగా నేను ఎల్లప్పుడూ ముందుంటూ పేద ప్రజలకు సహాయం చేస్తానని ఆయన తెలిపారు

## బీసీ స్టడీ సర్కిల్‌లో నిరుద్యోగ యువతకు ఉచిత ఫౌండేషన్ కోర్స్

**జూలై 25 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ**

**టీజీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రాములు**



గద్వాల జూలై 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధన లక్ష్యంగా 125 రోజుల ఉచిత ఫౌండేషన్ కోర్స్ నిర్వహిస్తున్నట్లు టీజీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు బీసీ,ఎస్సీ ,ఎస్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని ఆయన పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన అభ్యర్థులు [illegible] వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ జూలై 25,2026 నుంచి ప్రారంభమై ఆగస్టు 14,2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఆగస్టు 18న విడుదల చేయనున్నట్లు, ఆగస్టు 20 నుంచి 24 వరకు ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించి, ఆగస్టు 25 నుంచి కోచింగ్ ప్రారంభం కానుందని వివరించారు. అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, గ్రామీణ ప్రాంత అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు,పట్టణ ప్రాంత అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2.00 లక్షల లోపు ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. గతంలో బీసీ స్టడీ సర్కిల్‌లో కోచింగ్ పొందిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. ఈ ఫౌండేషన్ కోర్స్‌లో గ్రూప్-×,గ్రూప్-××,గ్రూప్-×××, గ్రూప్-×ు, బ్యాంకింగ్,స్టాఫ్ సెలెక్షన్ కమిషన్,రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్, పోలీస్ రిక్రూట్‌మెంట్ తదితర రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలకు సమగ్ర శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధనతో పాటు వీక్లీ టెస్టులు,గ్రాండ్ టెస్టులు నిర్వహించబడతాయని, లైబ్రరీ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. కోచింగ్ కాలంలో అభ్యర్థులకు ప్రతి నెల రూ. 1,000 చొప్పున బుక్ ఫండ్,రవాణా భత్యంగా స్టైపెండ్ అందజేయనున్నట్లు తెలిపారు. మొత్తం సీట్లలో 75 శాతం బీసీ అభ్యర్థులకు, 25 శాతం ఇతర వర్గాల అభ్యర్థులకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు ఇది మంచి అవకాశమని,అర్హులైన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 08546-293022, 9985434941 ఫోన్ నంబర్లు కు సంప్రదించాలన్నారు.

## అడ్డాకల్ మండలంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పర్యటన

**పొన్నకల్ గ్రామంలో రీ-సర్వే పనుల పరిశీలన.**

**తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష**



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి జూలై 24(విజన్ ఆంధ్ర): అడ్డకాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పర్యటించి పొన్నకల్ గ్రామంలో జరుగుతున్న నాన్ కెడస్టల్ భూములరీ-సర్వే పనులను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను తనిఖీ చేశారు. ముందుగా పొన్నకల్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే పనులను పరిశీలించి, గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పొన్నకల్‌రాచాల గ్రామాల మధ్య ఉన్న సరిహద్దు రేఖ (బౌండరీ లైన్) రీ-సర్వే ప్రక్రియను కలెక్టర్ మ్యాప్ ద్వారా ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రాచాల, పొన్నకల్ గ్రామాల రైతులు, గ్రామస్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, గ్రామస్థుల సహకారంతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే సందర్భంగా తలెత్తే సాంకేతిక సమస్యలు లేదా గ్రామస్తులకు ఉన్న సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని, పూర్తి అవగాహన కల్పిస్తూ ఎలాంటి వివాదాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారుగ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయం ముందు ఉన్న కోనేరు శిథిలావస్థకు చేరుకోవడంతో, దానిని పునర్నిర్మించాలని గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. కోనేరు పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం అడ్డాకల్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, భూభారతి, మీ సేవ, సాధారణ దరఖాస్తులకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్. బి హరిప్రియ,అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. అశోక్,అడ్డాకల్ తహసీల్దార్ కె. శేఖర్, మండల స్థాయిలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగామాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



నారాయణపేట , జూలై 24 ( విజన్ ఆంధ్ర) రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట తారక రామారావు 50వ జన్మదిన వేడుకలు నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు విజయ్ సాగర్ఆధ్వర్యంలో కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేస్తూ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు నారాయణపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ విజయ్ సాగర్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం నిత్యం పనిచేసే నాయకుడు కేటీఆర్, అధికారంలో ఉన్న ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తి చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వానికి నిరంతరం గుర్తు చేసి ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న మ నాయకుడు కల్వకుంట్ల తారక రామారావుజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో నారాయణపేట నియోజకవర్గంలో బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం తో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ముందుండి సైనికుల పనిచేస్తారని అన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇస్తామని చెప్పి కొందరికే నిరుపేద అర్హులైన వారికి ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ, నాడేపల్లి భరత్, పార్టీ ముఖ్య నాయకులు చెన్నారెడ్డి, సుదర్శన్ రెడ్డి కన్నా జగదీష్, ప్రతాప్ రెడ్డి, గురు లింగప్ప,బోయ లక్ష్మణ్, రాంరెడ్డి దేవరాజ్ పళ్ళ వెంకట్ రాములు, ఆనంద్, రఘు, శ్రీనివాస్, శరత్ కుమార్, శేఖర్, మల్కేడ్ అనిల్ కుమార్, అప్పి గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల మన్ననలు పొందాలి



సూర్యాపేట జూలై 24:(విజన్ ఆంధ్ర)ప్రజలకు నాణ్యమైన వైద్య నిర్ధారణ సేవలను అందుబాటు ధరల్లో అందిస్తూ రాయల్ స్కానింగ్ సెంటర్ వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది ఆకాంక్షించారు. శుక్రవారం జిల్లా కేంద్రం విద్యానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ స్కానింగ్ సెంటర్‌ను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, వైద్య రంగంలో సకాలంలో, కచ్చితమైన వ్యాధి నిర్ధారణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానింగ్, డయాగ్నస్టిక్ సేవలు సూర్యాపేట ప్రజలకు మరింత చేరువ కావడం అభినందనీయమన్నారు. వైద్య సేవలను కేవలం వ్యాపార కోణంలో కాకుండా సేవా దృక్పథంతో అందించాలని, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా నాణ్యమైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. రోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, నమ్మకమైన సేవల ద్వారా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవాలని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మెరుగైన వైద్య, ఆరోగ్య సదుపాయాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే వైద్య సంస్థలు, సేవా సంస్థలు మరిన్ని ఏర్పాటవ్వాలని ఆకాంక్షించారు. అనంతరం రాయల్ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నాణ్యత, నమ్మకం, సేవా దృక్పథమే సంస్థకు మంచి పేరు తీసుకొస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్,డాక్టర్ ఊర రామ్మూర్తి,ముదిరెడ్డి రమణారెడ్డి, మద్దెబోయిన శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వైద్యులు, రాయల్ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ట్రైబల్ (గిరిజన) బాలికల హాస్టల్ మంజూరు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన పివైఎల్ జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య**

గద్వాల జూలై 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గిరిజన విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమైన వసతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జిల్లా కేంద్రంలో వెంటనే ట్రైబల్ బాలికల హాస్టల్‌ను మంజూరు చేయాలని కోరుతూ పివైఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని మారుమూల గ్రామాల నుంచి పాఠశాల, కళాశాల విద్య కోసం గద్వాలకు వచ్చే గిరిజన విద్యార్థినులు సురక్షితమైన వసతి లేకపోవడంతో చదువును మధ్యలోనే మానివేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు ప్రైవేట్ హాస్టళ్లలో ఉండటం భారంగా మారిందన్నారు. గిరిజన బాలికల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని, జిల్లా కేంద్రంలో అన్ని మౌలిక వసతులతో కూడిన ట్రైబల్ బాలికల హాస్టల్‌ను తక్షణమే మంజూరు చేసి, ఈ విద్యా సంవత్సరంలోనే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ వినతిపై జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించి, గిరిజన విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు చేపట్టాలని పివైఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మిచేడు కార్తీక్, గంజిపేట కోళ్ల ఆంజనేయులు, రాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా కాటారం ఆసుపత్రికి కుర్చీల బహుకరణ

**'గిఫ్ట్ ఏ స్మైల్'తో రోగులకు అండగా కాటారం బీఆర్ఎస్ నాయకులు**



కాటారం డివిజన్ ప్రతినిధి, జూలై 24 (విజన్ ఆంధ్ర) : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా కాటారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోగులు, వారి సహాయకుల కోసం కుర్చీలను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం అందజేశారు. కాటారం పీహెచ్‌సీలో రోజురోజుకు ఔట్ పేషెంట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. కేటీఆర్ జన్మదినాన్ని ఆర్భాటంగా కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సూచించిన "సంబరాలు వద్దు ▪ సేవనే ముద్దు" అనే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. అలాగే కాటారం ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మినీ మాతా ▪ శిశు ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మరోసారి కోరారు. ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పంతకాని సడవలి, ఊర వెంకటేశ్వరరావు, నాయకులు తోట జనార్ధన్, కొండ గొర్ల వెంకటస్వామి, లక్ష్మీ చౌదరి, మంతెన అర్చన, జక్కు శ్రవణ్, మానేం రాజబాబు, జాడి శ్రీశైలం, ఊరకొండ లింగయ్య, ఆత్కూరి బాలరాజు, కామెడీ ప్రమోద్, గాజుల విక్రం, మంతెన చిరంజీవి, మంతెన టోనీ, సకినాల ప్రశాంత్, ఉప్పు సంతోష్, రామిల్ల రాజు, కొండపర్తి రవి, తూటి మనోహర్, సంగటి రమణరెడ్డి, మొరహరి చారి, వంగల రాజేంద్రచారి, జాగరి మహేష్, పూత సంతోష్, రత్న రమేష్, జిముడ వంశీ, అంబటి సాగర్, పైడాకుల మహేందర్, శ్రీరాముల రజనీకాంత్, తోట సంపత్, మంతెన శ్రావణ్, కొలుగూరి సంతోష్, జంజర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ పూర్తి చేయాలి



సూర్యాపేట జూలై 24:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట పట్టణంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను, బీఎల్‌ఓల పనితీరును ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని 20వ వార్డులోని వెంకన్న బావి ప్రాంతంలో, 13వ వార్డు మానస నగర్, 40వ వార్డు ప్రాంతాలలో ఆయన నేరుగా పర్యటించి, ఓటర్ల నమోదు, ఫారాల సేకరణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు బీఎల్‌ఓలతో మాట్లాడుతూ 13వ వార్డులోని బూత్ లో ప్రక్రియ మందకొడిగా నియోజకవర్గంలోనే ఈ చాలా తక్కువ శాతం నమోదు అయిందని వేగవంతం చేయాలని అన్నారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అర్హులైన ఓటరు జాబితా నుంచి మిగిలిపోకుండా, ఇంటింటికీ వెళ్లి పూర్తి స్థాయిలో ధృవీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన పత్రాలను సమర్పించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, వెలుగు వెంకన్న,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొలగాని బాలు గౌడ్, 40వ వార్డు కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి,13వ వార్డు కౌన్సిలర్ భూక్య కౌసల్య, భూక్య మహేష్, సర్ పరిశీలకులు డీసీసీ కార్యదర్శి నెరేళ్ల మధు గౌడ్, మాజీ కౌన్సిలర్ వల్దాసు దేవేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, 20వ వార్డు నాయకులు అయ్యన్న, చంటి, వినయ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, మద్దెబోయిన శ్రీనివాస్, పడిదల రవి, చెరుకు రాము, ఫని, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సర్వే, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల జూలై 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంను పూర్తిచేసి రైతులకు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ఆ దిశగా అధికారులు జిల్లాలోని ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లాలోని నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంను పూర్తిచేసి రైతులకు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ఆ దిశగా అధికారులు జిల్లాలోని ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి ప్రైమరీ డిక్లరేషన్ పూర్తయి అవార్డు స్థాయిలో ఉన్న భూముల వివరాలను అడిగారు. అనంతరం వివిధ మండలాల వారీగా ఆయా గ్రామాల పరిధిలో చేయాల్సిన భూ సేకరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన జాయింట్ ఇన్స్పెక్షన్ పూర్తి చేయాలన్నారు. మల్లమ్మ కుంట రిజర్వాయర్ కు కావలసిన భూసేకరణకు సంబంధించి తనగల గ్రామస్తులతో మరోసారి గ్రామ సభ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ సేకరణ విషయంలో ఇరిగేషన్ ఉన్నతాధికారులు తమ కిందిస్థాయి అధికారులతో తరచూ సమన్వయ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆర్ అండ్ ఆర్ గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని పేర్కొన్నారు. అసైన్డ్ భూముల సేకరణకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో గ్రామసభలు నిర్వహించి నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. జూరాల, నెట్టెంపాడు ప్రాజెక్టుల చుట్టుపక్కల ఉన్న ఇరిగేషన్ రహదారులను అభివృద్ధి చేసేందుకు ఆర్ అండ్ బి శాఖ ముందుకొచ్చిందని నీటిపారుదల శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపిస్తే ప్రభుత్వానికి నివేదిస్తానన్నారు. భూ సేకరణపై తరచు సమీక్ష సమావేశాలు తప్పకుండా నిర్వహిస్తామని, అధికారులు ఎప్పటికప్పుడు పురోగతి సాధిస్తూ కావాల్సిన భూసేకరణ లక్ష్యాలను సాధ్యమైనంత తొందరగా చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈలు సంజీవ్ ప్రసాద్, శ్రీనివాసులు, ఆయా మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**వృద్ధులకు పండ్లు, బిస్కెట్ల పంపిణీ**

**సేవా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నేతలు**



బోడుప్పల్, జూలై 24 (విజన్ ఆంధ్ర):మాజీ ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ లో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. బంధారపు శ్రీధర్ గౌడ్ సహకారంతో బోడుప్పల్ పోస్టాఫీస్ సమీపంలోని వృద్ధులకు పండ్లు,బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గత రెండు రోజులుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు మద్దతు తెలుపుతారని అన్నారు. కేటీఆర్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ఆయన ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేసేలా ఉండాలని ఆకాంక్షిస్తూ బోడుప్పల్ బీఆర్ఎస్ నాయకుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,నాయకులు కొత్త రవి గౌడ్, బంధారపు శ్రీధర్ గౌడ్, రాజిరెడ్డి, యువ నాయకులు విప్లవ్ రెడ్డి, మైసగల శ్రీకాంత్, ఉప్పర్ విజయ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జటప్రోల్లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మండల నాయకులు కార్యకర్తలు**



కొల్లాపూర్ జూలై 24 : (విజన్ ఆంధ్ర)కొల్లాపూర్,పెంట్లవెల్లి మండలలతో పాటు జటప్రోలు లో బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కేటీఆర్ జన్మదిన వేడుకల్లో గ్రామ, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేశారు, బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, నాయకులు జై కేటీఆర్ జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. పార్టీ పట్ల కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహం, కేటీఆర్‌పై ఉన్న అభిమానం ఈ వేడుకల్లో స్పష్టంగా చూపించారు. వేడుకల అనంతరం మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లో పార్టీకి ఉన్న ఆదరణ, కేటీఆర్ నాయకత్వంపై విశ్వాసమే ఈ ఉత్సాహానికి కారణమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో , మండల్ సీనియర్ నాయకులు విజయ రామారావు, రాజేష్, సురేందర్ గౌడ్, గ్రామ పెద్దలు బంగారు వెంకటస్వామి, బొల్లార్పు పుల్లన్న, మాజీ సర్పంచ్ ఎస్కే కాజా, ప్రస్తుత ఉపసర్పంచ్ ప్రమోద్ గౌడు, బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు, కార్యకర్తలు యువ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల - అయిజ మీదుగా రాయచూర్ కు బస్సు సౌకర్యం కల్పించాలి

### డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన నడిగడ్డ బహుజన సమితి జిల్లా అధ్యక్షులు బండారు ఎస్. రాజ్



గద్వాల జూలై 24 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రం నుండి అయిజ మీదుగా కర్నూల్ , రాయచూర్ కు ప్రత్యక్ష బస్సు సౌకర్యం కల్పించాలని నడిగడ్డ బహుజన సమితి జిల్లా నాయకులు కోరుతూ గురువారం తెలంగాణ ఆర్టీసీ గద్వాల్ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు.జిల్లా అధ్యక్షులు బండారు ఎస్. రాజ్ మాట్లాడుతూ గద్వాల్, అయిజ, బలిగేర ప్రాంతాల నుండి కర్నూల్, రాయచూర్ కు వెళ్లే విద్యార్థులు, రోగులు, వ్యాపారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రత్యక్ష బస్సు లేకపోవడంతో ప్రయాణికులు మధ్యలో బస్సులు మారాల్సి వస్తుందని, దీనివల్ల సమయం, డబ్బు వృధా అవుతుందని తెలిపారు. ఉదయం 7:00 గంటల నుండి బలిగేరా నుంచి అయిజ కు బస్సు సౌకర్యం లేక స్కూల్ కు, కాలేజీ కి వెళ్లే విద్యార్థుల చాలా ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. ప్రజా అవసరాల దృష్ట్యా వెంటనే గద్వాల్ – అయిజ మీదుగా కర్నూల్, రాయచూర్ కు ప్రత్యక్ష బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.బస్సు సౌకర్యం కల్పించని యెడల నడిగడ్డ బహుజన సమితి తరుపున బస్సు డిపో ముందు ధర్న చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నడిగడ్డ బహుజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్,తుమ్మల చెరువు రాజ్, జిల్లా ఉపాధ్యక్షులు సల్కాపురం మాజీ సర్పంచ్ ఆంజినేయులు, జిల్లా కార్యదర్శి నాయక్, గజేంద్ర, మార్లబీడు ప్రకాష్, మల్లెందొడ్డి ఆంజినేయులు, మల్దకల్ మండలం అధ్యక్షులు మేకల సోంపల్లి రామకృష్ణ, ఐజ మండలం అధ్యక్షులు పక్కిరప్ప, కొండపల్లి గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# పని తీరు మెరుగు పరచుకోకపోతే శాఖా పరమైన చర్యలు తప్పవు

### – జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ హెచ్చరిక.

నారాయణపేట, జూలై 24 (విజన్ ఆంధ్ర) జిల్లాలో మహిళా సంఘాల కార్యకలాపాలు, స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) పనితీరు, నిధుల వినియోగం, ఎన్‌పీఏలు లేకుండా నిర్వహణ వంటి అన్ని అంశాల్లో నారాయణపేట జిల్లా రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. అయితే ప్రస్తుతం జిల్లాలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పని తీరు మెరుగు పరచుకోకపోతే శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రియాంక హెచ్చరించారు.శుక్రవారం జిల్లా కేంద్రం సమీపంలో గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏపీఎంలు, సీ సీ లు, ఎంఎంఎస్ ఓ బీ లు, జెడ్ ఎంఎస్ ఓ బీ లతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ( సోషల్ మొబైలైజేషన్) నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఏపీఎంలు, సీసీలతో ప్రతి సమావేశంలో సానుకూలంగా మాట్లాడినా, ఇంకా పనితీరులో గణనీయమైన మెరుగుదల కనిపించడం లేదన్నారు. జిల్లాలో ఐబీ కార్యకలాపాల పనితీరు రాష్ట్రంలో చివరి స్థానంలో ఉండడం ఆందోళనకరమని పేర్కొన్నారు.గ్రూపుల్లో చేరాల్సిన అర్హుల జాబితా ఉన్నప్పటికీ, కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. అలాగే వృద్ధుల నమోదు విషయంలో కూడా జిల్లా లక్ష్యానికి చాలా వెనుకబడి ఉందని తెలిపారు.ఒక వారంలోనే పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలని, ఏపీఎంలు, సీసీలకు లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు చెప్పారు. ఇకపై నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ప్రతి సమావేశంలో హెచ్చరికలు ఇవ్వాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు.కొంతమందిలో "ఏళ్ళుగా ఇదే విధంగా పనిచేస్తున్నాం, ఏం చేసినా ఇదే పరిస్థితి" అనే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తోందని విమర్శించారు. ఆ ధోరణిని వెంటనే మార్చుకుని బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పనితీరు మెరుగుపడకపోతే ఆ పదవిలో కొనసాగడం వల్ల జిల్లాకు ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు.ఒక సీసీ ఉండటం వల్ల అదనంగా ఎన్ని సంఘాలు ఏర్పడ్డాయి, ఎంతమందిని సభ్యులుగా చేర్చారు, ఎంత నిధులు సమీకరించారు వంటి ఫలితాలు కనిపించాలని అన్నారు. ఒక కొత్త సంఘం ఏర్పాటు చేసిన తర్వాత శిక్షణలు, బ్యాంకు ఖాతాల ప్రారంభం, ఇతర ప్రక్రియలు పూర్తి




కావడానికి కనీసం ఆరు నెలల సమయం పడుతుందని, అందువల్ల ఈ పనులను గత ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయాల్సి ఉండేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్త ఆర్థిక సంవత్సరంలోకి వచ్చిన తర్వాత కూడా జిల్లా వెనుకబడటం ఆందోళన కలిగిస్తోందన్నారు.ఈ సందర్భంగా పీడీ డీఆర్‌డీఏకు సూచనలు చేస్తూ, తాము మాత్రమే పనిచేయడం కాకుండా కిందిస్థాయి సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ముఖ్యంగా డీపీఎంలు, ఏపీఎంలు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోతే వారిపైనే ముందుగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇకపై జరిగే ప్రతి సమీక్ష సమావేశానికి పీడీ, డీపీఎం, ఏపీఎం ముగ్గురూ తప్పనిసరిగా హాజరు కావాలని, వారితోనే నేరుగా సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. ప్రతి అధికారి తమ పనితీరు, సాధించిన లక్ష్యాలపై స్పష్టమైన వివరాలు ఇవ్వాలని ఆదేశించారు.అదేవిధంగా, ప్రస్తుత పనితీరులో మార్పు రాకపోతే కనీసం ఒక సీసీపై, అవసరమైతే ఏపీఎంలపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోనని స్పష్టం చేశారు.ఏపీఎంలు, సీసీలు తమ పనితీరును మరింత మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తాను జిల్లాకు వచ్చి రెండు నెలలు మాత్రమే అయినప్పటికీ జిల్లా పరిస్థితులపై పూర్తి అవగాహన ఏర్పడిందని, అయితే ఏళ్ల తరబడి పనిచేస్తున్న అధికారులు ఇంకా ఎందుకు లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, బ్యాంక్ లింకేజీ, ఎన్‌పీఏల తగ్గింపు, సంస్థాగత నిర్మాణం (ఇన్‌స్టిట్యూషనల్ బిల్డింగ్) వంటి అన్ని కార్యకలాపాలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి సీసీ పనితీరును ఎక్స్ ఎల్ షీట్ రూపంలో నమోదు చేసి, ప్రస్తుత స్థితి, లక్ష్యాలు, సాధించిన పురోగతిని వివరాలతో సమర్పించాలని ఆదేశించారు. నేటి పనితీరు నివేదికను వెంటనే సమర్పించడంతో పాటు, మరో 15 రోజుల తర్వాత అదే నమూనాలో పురోగతి నివేదిక ఇవ్వాలని సూచించారు.జిల్లా అన్ని కీలక సూచికల్లో చివరి స్థానంలో ఉండటం ఆందోళనకరమని పేర్కొంటూ, ఇకపై ప్రతి అధికారి పనితీరు కంప్యూటరైజ్డ్ విధానంలో సమీక్షిస్తామని తెలిపారు. ఎవరు లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారో క్షణాల్లో గుర్తించే విధంగా వ్యవస్థను రూపొందించాలని డీఆర్‌డీఏ ను ఆదేశించారు.పనితీరు సరిగా లేని అధికారులు, సిబ్బందిపై ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నేరుగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే వారికి బదులుగా ఇతర అధికారులను ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తామని స్పష్టం చేశారు. ఇకపై మండలాల వారీగా కారణాలు వినే పరిస్థితి ఉండదని, ఫలితాలే ప్రమాణంగా తీసుకుంటామని చెప్పారు.ప్రతి మండలంలో ఎన్‌పీఏలను తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, మహిళలు చేపట్టగలిగే ఆదాయోపాధి కార్యక్రమాలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి రోజు నిన్నటి కంటే మెరుగైన ఫలితాలు సాధించే దిశగా అధికారులు పనిచేయాలని, ఒకే స్థాయిలో ఉండిపోవడం సరైన విధానం కాదన్నారు.ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి కోసం పలు పథకాలు అమలు చేస్తోందని, భవనాల నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన చోట ఇంకా మంజూరు చేయాల్సిన భవనాలను వెంటనే ఆమోదిస్తామని చెప్పారు. నిధుల కొరత లేదని, పనులు ఎంత త్వరగా పూర్తిచేసి బిల్లులు సమర్పిస్తే అంత త్వరగా తదుపరి విడత నిధులు విడుదల అవుతాయని వివరించారు. పనులు ఆలస్యం చేస్తే నిధుల విడుదల కూడా ఆలస్యమై, తదుపరి ఆర్థిక సంవత్సరానికి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.మహిళా సంఘాల భవనాల నిర్మాణ పురోగతిని కూడా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ శాఖ, సర్పంచ్ లేదా ఇతర ఏజెన్సీ ఎవరు నిర్మించినా, చివరకు వాటిని వినియోగించేది మహిళా సంఘాలేనని, అందువల్ల భవనాలను త్వరగా పూర్తి చేయడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్) నిధుల వినియోగంపై కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. గతంలో నిధుల విడుదలలో ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి పెండింగ్ నిధుల సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ భవనాలకు సంబంధించిన కొద్ది పనులు మినహా మిగిలిన వాటికి నిధులు విడుదలయ్యాయని, మిగిలిన వాటికి కూడా త్వరలోనే నిధులు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.ఈ విషయాలను క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలు, సర్పంచ్‌లు, సంబంధిత అధికారులకు వివరించి అపోహలను తొలగించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలపడం సాధ్యమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీ ఆర్డీ ఏ వెంకట్ రాములు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

కొత్తగూడెం బ్యూరో, జూలై 25(విజన్ ఆంధ్ర)సింగరేణి సంస్థను కాపాడుకోవడం, లాభాల బాటలో నడిపించడం, పోటీ ప్రపంచంలో మరింత బలోపేతం చేసి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, యాజమాన్యం అందరి ఉమ్మడి బాధ్యత అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, సంస్థ భవిష్యత్తుకు అవసరమైన ప్రతి నిర్ణయానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎస్‌సీసీఎల్, తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (టీఎస్‌జెన్‌కో) ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఎస్‌సీసీఎల్ సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, టీఎస్‌జెన్‌కో సీఎండీ హరీష్‌తో పాటు సింగరేణి డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ఎస్‌సీసీఎల్ సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ సంస్థ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, బొగ్గు ఉత్పత్తి, కొత్త గనుల అభివృద్ధి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, ఆధునిక సాంకేతికత వినియోగం, ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణకు సింగరేణి ఆత్మవంటిదని, 130 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సంస్థను కాలానుగుణంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బహిరంగ వేలం విధానాన్ని అమలు చేయడంతో ప్రైవేట్ సంస్థల నుంచి పోటీ పెరిగిందని,




ఈ పరిస్థితుల్లో నాణ్యత, ఉత్పాదకత, ఆధునిక సాంకేతికత, వ్యయ నియంత్రణ ద్వారా పోటీతత్వాన్ని పెంచుకోవాలని సూచించారు.బీఎస్‌ఎన్‌ఎల్ ఉదాహరణను ప్రస్తావిస్తూ, పెరుగుతున్న పోటీని సమర్థంగా ఎదుర్కోలేక వెనుకబడిన పరిస్థితి సింగరేణికి రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులకు సూచించారు.జెన్‌కోతో పాటు ఇతర విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు సరఫరా చేసే బొగ్గు అత్యున్నత నాణ్యతతో ఉండాలని, బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే బొగ్గు వాషింగ్ చేపట్టి యాష్ కంటెంట్ తగ్గించాలని ఆదేశించారు. గ్రేడ్–4, గ్రేడ్–5, గ్రేడ్–6 ప్రమాణాల ప్రకారం శాస్త్రీయంగా బ్లెండింగ్ చేసి సరఫరా చేయడం ద్వారా వినియోగదారుల విశ్వాసాన్ని పెంచాలని చెప్పారు.సింగరేణి లాభాల్లో ఉంటేనే వేలాది మంది కార్మికుల కుటుంబాల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని పేర్కొంటూ, సంస్థను లాభాల బాటలో నడిపించడం ప్రతి అధికారి, ఉద్యోగి, కార్మికుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి గని స్థాయిలో చర్చలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.గత పదేళ్లలో కొత్త బొగ్గు బ్లాకుల అభివృద్ధిలో ఆశించిన పురోగతి లేదని పేర్కొన్న ఆయన, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త బొగ్గు బ్లాకులను వేగంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నైనీ బ్లాక్, తాడిచర్ల–2 ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు.భవిష్యత్తులో సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా థర్మల్ పవర్, సోలార్, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో విస్తరించాలని సూచించారు. అలాగే లిథియం, కోబాల్ట్, రేర్ ఎర్త్ మినరల్స్ వంటి క్రిటికల్ మినరల్స్ అన్వేషణ, మైనింగ్ రంగంలోకి ప్రవేశించాలని, అవసరమైతే విదేశాల్లోని మినరల్ బ్లాకుల వేలాల్లో కూడా పాల్గొనే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.సింగరేణి బోర్డు సమావేశాలు ఇకపై కేవలం పరిపాలనా అంశాలకు పరిమితం కాకుండా సంస్థ విస్తరణ, పెట్టుబడులు, సాంకేతిక ఆధునికీకరణ, దీర్ఘకాలిక అభివృద్ధి వ్యూహాలపై చర్చించే వేదికగా మారాలని, కార్పొరేట్ సంస్థల తరహాలో స్పష్టమైన లక్ష్యాలు, కాలపట్టికతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రాజెక్టుల అమలులో జాప్యానికి తావు లేకుండా పెండింగ్ అంశాలను ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరించాలని, శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఎల్–నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని కూడా అధికారులను ఆదేశించారు.తెలంగాణలో అత్యధిక ఆదాయం ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణిని మరింత అభివృద్ధి చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే సంస్థగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో ఆరోగ్య పరీక్షలపై అవగాహన

### స్పెషల్ ఆఫీసర్ శేషు



గద్వాల జూలై 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)గద్వాల పట్టణంలోని జమ్మిచేడ్ లో గురువారం స్పెషల్ ఆఫీసర్ శేషు ఆధ్వర్యంలో స్థానిక అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ నందు 91 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 4వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఉన్న విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు చేసి, ఎత్తు, బరువు, హెచ్ బి, కంటి చూపు పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు – డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియాలి లక్షణాలు, వాటి నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు. స్నానం చేయాలి, గోళ్ళు కత్తిరించుకోవాలి, మరిగించిన నీరే తాగాలి, ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండనివ్వొద్దు అని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడీ సూపర్‌వైజర్ శ్యామ్ సుందర్, ఎంఎల్‌ఎచ్ పి.ప్రేమలత, ఏఎన్ఎం శోభ,ఏఎస్ హెచ్ ఏ. కార్యకర్తలు హుస్సేనమ్మ, సావిత్రి, ఉపాధ్యాయులు పురుషోత్తం, వెంకట్రాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం 'డ్రై డే' విధానం పాటించాలి

### కౌన్సిలర్ వనం రమేష్



దుబ్బాక విజన్ ఆంధ్ర రిపోర్టర్దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేటలో శుక్రవారం సందర్భంగా ఈ రోజు లి9వ వార్డు కౌన్సిలర్ వనం రమేష్, 7 వ వార్డు కౌన్సిలర్ గోవింద శోభ రాణి విష్ణువర్ధన్ రెడ్డిలి లు వార్డులలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు 'డ్రై డే' విధానాన్ని పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించారూ. ప్రతి శుక్రవారం క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బందితో కలిసి ప్రతి వారం డ్రై డే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మురుగు గుంతలను పూడ్చివేయడం, నీరు నిల్వ ఉండే కుంటలు, గుంతల్లో ఆయిల్ బాల్స్ లేదా కిరోసిన్ ఆయిల్ వేయడం వంటివి చేయాలన్నారు. కొబ్బరి బొండాలు, పాడైన టైర్లు, ఇతర వ్యర్థ వస్తువులను ఇంటి పరిసరాల్లో నిల్వ ఉంచకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వార్డుల ప్రజలందరూ దోమల కాటుకు గురికాకుండా ఉండేందుకు పొడవాటి చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాలన్నారు. జ్వరంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ వెంటనే రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారం తప్పనిసరిగా నింపండి

### గడువులోగా ఫారాలు సమర్పించాలి
### బీఎల్ఏ, బీఎల్వోలు చురుకుగా పనిచేయాలి
### ఓటరు నమోదు మనందరి బాధ్యత
### బీఎల్ఏలు, అప్రమత్తంగా పనిచేయాలి
### ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 24 ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్లక్ష్యం చేయొద్దని, గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు నింపి సమర్పించి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి లుపునిచ్చారు. బీఎల్ఏలు, బీఎల్వోలు, పార్టీశ్రేణులుసమన్వయంతో పనిచేసి అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని ఆదేశించారు. తెలకపల్లి మండల కేంద్రము పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను శుక్రవారం మంత్రి స్వయంగా పరిశీలించారు. వార్డు కార్యాలయంలో ఏర్పాటుచేసినహెల్ప్‌డెస్క్‌ను సందర్శించి, ఓటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఫారాల పంపిణీ, స్వీకరణ, నమోదు ప్రక్రియపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి వార్డు, గ్రామంలోని బీఎల్ఏలు, బీఎల్వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అర్హులైన స్థానిక ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితానుంచితొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ



వహించాలని సూచించారు. పారదర్శకమైన ఓటరు నమోదు ప్రక్రియలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన సమీక్షలో బీఎల్ఏలు, బీఎల్వోల పనితీరును ఎమ్మెల్యే పరిశీలించారు. ఫారాల పంపిణీ సజావుగా జరుగుతోందా.నింపిన ఫారాలను సకాలంలో తిరిగి సేకరిస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.డిజిటలైజేషన్‌లో ఎలాంటి తప్పిదాలుచోటుచేసుకోకుండా ఆపరేటర్లతో అత్యంత జాగ్రత్తగాపనిచేయించాలనిసూచించారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను వెంటనే డిజిటలైజ్ చేయాలని, ఫారాలు నింపడంలో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించి అవసరమైన సహాయం అందించాలని బీఎల్వోలకు ఆదేశించారు.ఇళ్ల వద్ద అందుబాటులో లేని ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు సేకరించి ఫారాలు అందజేయాలని సూచించారు. బీఎల్వోలకు కేటాయించిన పరిధిలో అందుబాటులో లేని ఓటర్ల వివరాలను వెంటనే సూపర్వైజర్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

## మున్సిపల్ అభివృద్ధే మా లక్ష్యం



సూర్యాపేట జూలై 24:(విజన్ ఆంధ్ర)మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 5వ వార్డు దురాజ్‌పల్లిలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న మురికి కాలువ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందన్నారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వార్డుల వారీగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ధరావత్ విజయ సక్రు నాయక్, కాంగ్రెస్ నాయకులు మద్దేబోయిన శ్రీనివాస్, మద్దేబోయిన తిరుమలేష్, నబి ఖాన్, కొత్తపల్లి వెంకన్న, మున్సిపల్ డిఈ ప్రణయ్ రెడ్డి, వార్డు ఆఫీసర్ మహేష్, కాంట్రాక్టర్ ఇమ్రాన్ ఖాన్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగుంటపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిక

### కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.

వనపర్తి బ్యూరో జులై 24 (విజన్ ఆంధ్ర ):వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ మంత్రివ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పాత,కొత్త వాళ్ల కలియికతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలోకందూరు.శాంతయ్య ,దండు.లక్ష్మయ్య,కందూరి.ఎల్లయ్య,చిన్నవెంకటస్వామి,దండు.రాజు, పానుగంటి.రాజు,గొర్ల.సతీష్ ,పానుగం టి.గోపాల్,గొర్ల.రమేష్,పానగంటి.మహేష్,గొర్ల.రాజు,చరణ్,ఆర్కటం. ఆంజనేయులు,గున్న.చంద్రారెడ్డి,పోతురాజు.బాలయ్య,మధు,పానుగంటి.రవి ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,చిట్యాల.రాము, పానుగంటి. రాము, ధర్మ శాస్త్రి,భగవంతు యాదవ్, మైకెల్, పుల్లయ్య ,బాలయ్య,వి.రాము,రాజేశ్వర్ రెడ్డి,శంషుద్దీన్,విష్ణు, కొమ్ము.రాము,స్వామి,జి.రాజు ఉన్నారు.

## సూర్యాపేట కోర్టు చౌరస్తాలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు

సూర్యాపేట జూలై 24:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో సూర్యాపేట టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ పర్యవేక్షణలో సిబ్బంది ఈ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వాహన చోదకుల లైసెన్సులు, వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని, ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న, హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమోదు చేశారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలను కాపాడడానికే ఈ నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకయ్య, కానిస్టేబుల్ డార్విన్ పాల్గొన్నారు.



# తక్కువ నీటితో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే పంటలను సాగు చేయాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 24 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో తక్కువ నీటితో ఎక్కువ ఆదాయాన్నిచ్చే పూలు కూరగాయలు, పండ్లు ఆయిల్ ఫాం వంటి ఉద్యాన పంటల సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండలం మదన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల స్కీం ల సబ్సిడీ పై ప్రజలు అవగాహన కలిపించుకోవాలని ఉద్యాన పంటల సాగు పై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల స్కీం ల పై అవగాహన కలిపించుకొని ప్రత్యామ్నాయ పంటల ఏర్పాటుకు వ్యక్తిగతంగా ముందుకు రావాలని సూచించారు. కూరగాయలు, పూలు ఆర్గానిక్ పంటలు వేస్తె ఆదాయం ఎక్కువ వస్తుందని, పెట్టుబడి పెట్టి లాభ సాటి పంటలు పండించే విధంగా సంబంధిత అధికారులు అవగాహనా కలిపిస్తారని అన్నారు.



మదన్ పల్లిలో ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఉద్యాన శాఖ ఎంఐడిహెచ్ పథకం ద్వార సెర్ఫ్ డి ఆర్ డి ఓ వారి సహకారం తో 40 0 చ.మీ. వైశ్యాలం లో అలివేలు అనే మహిళా రైతు షెడ్ నెట్ లో సాగుచేస్తున్న చామంతి పంటను కలెక్టర్ పరిశీలించారు. షెడ్ నెట్ లో సాగు చేసే పంటలకు చీడ సమస్యలు రాకుండా బయట పంటలతో పోలిస్తే అదిక దిగుబడులు వచ్చే అవకాశ ముంటుందని అన్నారు. అనంతరం మండలంలోని మదన్ పల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పదవ తరగతి భౌతిక శాస్త్రము లోని పాఠాంశానికి సంబంధించిన అంశాలను ఐఎఫ్ పి ప్యానెల్ లో ప్రదర్శిస్తూ విద్యార్థుల ద్వారా సమాధానాలను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా తరగతి గదులు లేనందున వాటిని మంజూరు చేయడానికి ప్రపోజల్ పంపించమని హెడ్మాస్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, డి ఆర్ డి ఏ శ్రీనివాస్, ఉద్యానవన శాఖా అధికారి మహమ్మద్ సత్తార్, ఎం పి డి ఓ వినయ్ కుమార్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి మహమ్మద్ అబ్దుల్ గని, కేయూటి కంపెనీ ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి శానిటేషన్ కిట్టు, దుస్తుల పంపిణీ



వెల్దండ జూలై 24( విజన్ ఆంధ్ర).మండల పరిధిలోని వెల్దండ గ్రామ పంచాయతీ సిబ్బందికి శుక్రవారం గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా శానిటేషన్ కిట్టు మరియు దుస్తువుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గిరి గౌడ్, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, వార్డు సభ్యులు, నాయకులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, గుద్దటి కిష్టల్, పసునోజు వాణి పురుషోత్తం,గోసుల కొండల్,ముదికొండ కవిత రమేష్, మసిగుండ్ల వెంకటేష్, మరిపల్లి మంజుల శ్రీను,జంగిలి సునీత ఆనంద్, పిల్లి దేవేందర్, శిరుశనగండ్ల శేఖర్, గోపిరెడ్డి రఘు,రేవల్లి శోభ రాజు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 3 నాటికి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలి,

### అర్హులైన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదు

### తూడుకుర్తిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) జులై 24 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా తూడుకుర్తి గ్రామంలో కొనసాగుతున్న ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని 146, 147, 148, 149 పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వారు బూత్‌ల వారీగా నమోదవుతున్న ఓటర్ల వివరాలు, డిజిటలైజేషన్ పురోగతి, పెండింగ్ నమోదులు, అధికారుల పనితీరును సమీక్షించారు. సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకుని, నమోదు ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తూడుకుర్తి గ్రామ పరిధిలో మొత్తం 5,419 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 4,668 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని, ఇంకా 781 మంది ఓటర్ల వివరాలను నమోదు చేయాల్సి ఉందని, ఈ సందర్భంగా ఆర్డీవో



అర్చన గ్రామంలో చేపట్టిన డిజిటలైజేషన్ పనుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాల వారీగా పురోగతిని వివరిస్తూ, 144వ పోలింగ్ కేంద్రంలో మొత్తం 1,059 మంది ఓటర్లలో 887 మంది వివరాలు నమోదు చేసి, ఇంకా 172 మంది వివరాలు నమోదు చేయాల్సి ఉందన్నారు. 145వ పోలింగ్ కేంద్రంలో 1,223 మంది ఓటర్లలో 965 మంది వివరాలు నమోదు చేసి, 258 మంది వివరాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా 146వ పోలింగ్ కేంద్రంలో 870 మంది ఓటర్లలో 824 మంది వివరాలు నమోదు చేసి, కేవలం 46 మంది వివరాలు మాత్రమే నమోదు చేయాల్సి ఉందన్నారు. 147వ పోలింగ్ కేంద్రంలో 909 మంది ఓటర్లలో 744 మంది వివరాలు నమోదు చేసి, 165 మంది వివరాలు నమోదు చేయాల్సి ఉందని తెలిపారు. 148వ పోలింగ్ కేంద్రంలో 641 మంది ఓటర్లలో 564 మంది వివరాల డిజిటలైజేషన్ పూర్తికాగా, 77 మంది వివరాలు నమోదు చేయాల్సి ఉందన్నారు. 149వ పోలింగ్ కేంద్రంలో 717 మంది ఓటర్లలో 654 మంది వివరాలు నమోదు చేసి, ఇంకా 63 మంది ఓటర్ల వివరాలు నమోదు చేయాల్సి ఉందని నాగర్ కర్నూల్ ఆర్డీవో అర్చన కలెక్టర్‌కు వివరించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ,ఃః.. ఆగస్టు 3వ తేదీలోపు ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని, ఇంటింటికీ వెళ్లి పెండింగ్‌లో ఉన్న ప్రతి ఓటరు వివరాలను సేకరించి నమోదు చేయాలని స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, నమోదు చేసే ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు,సూపర్‌వైజర్లు, రెవెన్యూ సిబ్బంది పరస్పర సమన్వయంతో పని చేసి నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా సమగ్రత, పారదర్శకతను కాపాడడంలో డిజిటలైజేషన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న కలెక్టర్, ఈ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతతో నిర్వహించి ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. వారి వెంట నాగర్ కర్నూల్ ఆర్డీఓ అర్చన, నాగర్ కర్నూల్ తాహసిల్దార్ తబితా రాణి,డిటి కిరణ్ కుమార్, పోలింగ్ కేంద్రాల బూతు స్థాయి అధికారులు, సూపర్వైజర్లు తదితరులు ఉన్నారు

## ఎక్కడి చెత్త అక్కన్నే.. గ్రామ ప్రజల ప్రాణాలకు రక్షణ ఏదిఅయ్యా గ్రామ సర్పంచ్ ఎక్కడ

అయిజ జూలై 24 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఏక్లాస్ పురం గ్రామంలో ఎక్కడ చెత్త అక్కన్నే కుప్పలుగా పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసే గ్రామపంచాయతీ సర్పంచ్ గాని సెక్రెటరీ గాని నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు గ్రామ ప్రజలకు ప్రబలుతున్నాయి. అయ్యా సర్పంచ్ గారు గ్రామంలో చెత్తను మురుగు కాల్వలను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ చల్లించి గ్రామమును శుభ్రంగా ఉంచవలనని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## ఉపాధ్యాయులు విద్యలో జిల్లాను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలి

### ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జూలై 24 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి విద్యలో జిల్లాను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. గద్వాల పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు దశలవారీగా నిర్వహించే ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను మూడు రోజులుగా నిర్వహిస్తుండగా శుక్రవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఉపాధ్యాయులు వివిధ శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు. బోధన అభ్యసన నైపుణ్యాలతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి మెరుగైన ఫలితాలను సాధించవచ్చన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేకంగా పునఃశ్చరణ తరగతులను నిర్వహించాలని, ప్రతి తరగతిలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండి ఒకరు పాఠాలు చెబుతుంటే మరొక ఉపాధ్యాయుడు విద్యార్థులు ఏ విధంగా వింటున్నారో గమనించాలన్నారు. ప్రాథమిక స్థాయి విద్య నుంచే విద్యార్థులకు ఆంగ్ల భాష నైపుణ్యాలు మెరుగుపడేలా బోధించాలన్నారు. ఫలితంగా విద్యార్థులు భవిష్యత్తులో వివిధ పోటీ పరీక్షల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందని తద్వారా వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. ఏఐ వంటి సాంకేతికతను కూడా వినియోగించి ఉపాధ్యాయులు పాఠాలు బోధించేందుకు కృషి చేయాలని సూచించారు. గతేడాది కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారని, ఎంతవరకు తమ పాఠశాలలలో శిక్షణ ద్వారా తెలుసుకున్న విషయాలను అమలు చేస్తున్నామని ప్రతి ఒక్క టీచర్ తమను తాము ప్రశ్నించుకోవాలన్నారు. విద్యార్థులు బట్టీ విధానంలో చదవకుండా పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటే ఎక్కువ కాలం గుర్తుంచుకొని పరీక్షల్లో ప్రతిభ చాటే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి మైఖేల్, శిక్షకులు గోపాల్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకా దేవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శాస్త్రీయ సాగు సూచనలు అందించాలి,

### ప్రత్యామ్నాయ పంటలే వర్షాభావానికి పరిష్కారం,

### వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి,

### నాగర్‌కర్నూలు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 27ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, రైతులను అప్రమత్తం చేయడంతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయంపై ప్రభావం, భూగర్భ జలాల లభ్యత, నీటి సంరక్షణ చర్యలు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో నమోదైన వర్షపాతం, సాధారణ వర్షపాతంతో పోలిస్తే లోటు, మండలాల వారీ పరిస్థితులు, భూగర్భ జలాల మట్టాలు, చెరువులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, గత ఏడాది సాగైన పంటలు, ఈ ఖరీఫ్ సీజన్ సాగు లక్ష్యాలు, రైతుల పంటల ఎంపికపై శాఖల వారీగా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా




కలెక్టర్ మాట్లాడుతూ,ఃః. ఎల్‌నినో ప్రభావాన్ని తేలికగా తీసుకోకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో రైతులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ నిర్ణయాలు తీసుకునేలా మార్గనిర్దేశం చేయాలని చెప్పారు. వర్షాభావానికి గురయ్యే అవకాశం ఉన్న మండలాలు, గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. వాతావరణ శాఖ అంచనాలను రైతులకు వెంటనే చేరవేసి, వర్షపాతం, నేల తేమ, భూగర్భ జలాల లభ్యత ఆధారంగా సాగు సూచనలు అందించాలని తెలిపారు. అధిక నీరు అవసరమయ్యే వరి వంటి పంటలకు బదులుగా పత్తి, కందులు, మినుములు, పెసలు, ఉలవలు, జొన్నలు, సజ్జలు, రాగులు, ఇతర చిరుధాన్యాలు, ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఈ పంటలు తక్కువ నీటితో మంచి దిగుబడి ఇవ్వడంతో పాటు రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని, భూసారాన్ని కూడా పరిరక్షిస్తాయని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, నాణ్యమైన విత్తనాలు, పంటల బీమా, మార్కెటింగ్ అవకాశాలు, కనీస మద్దతు ధరలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతుల్లో ఉన్న అపోహలను తొలగించి ప్రత్యామ్నాయ పంటలపై విశ్వాసం పెంపొందించాలని సూచించారు. నీటి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంకుడు గుంతల నిర్మాణం, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల మ్యాపింగ్ నిర్వహించి, నీటి వినియోగంపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రతి నీటి చుక్కను విలువైన వనరుగా భావిస్తూ నీటి వృథాను అరికట్టేందుకు 'జల ప్రతిజ్ఞ' కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే తాగునీటిని తాగునీటి అవసరాలకు మాత్రమేవినియోగించాలని, భూగర్భ జలాలను అవసరానికి అనుగుణంగా మాత్రమే ఉపయోగించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వర్షాభావ ప్రభావం వ్యవసాయంతో పాటు తాగునీరు, పశుసంవర్ధక రంగం, గ్రామీణ జీవన విధానంపై కూడా పడుతుందని పేర్కొన్న కలెక్టర్, ప్రతి శాఖ ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామసభల ద్వారా రైతులకు వర్షాభావ పరిస్థితులు, నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రభుత్వ పథకాలు, పంటల బీమాపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు దేవ సహాయం, చెన్నయ్యతో పాటు వ్యవసాయ, ఉద్యానవన, భూగర్భ జలాలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విపక్షాలది చౌకబారు రాజకీయం

### కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



నారాయణపేట , జూలై 24 ( విజన్ ఆంధ్ర) నీట్ వ్యవహారంపై పార్లమెంట్ లో చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా విపక్షాలు రాజకీయ లబ్ధికోసం రచ్చ చేస్తూ చౌకబారు రాజకీయం చేస్తున్నాయని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురివింద తన నలుపు ఎరగనట్లు విపక్షాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. విపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పేపర్ లీక్ అయితే పట్టించుకొని ఆయా పార్టీలు నేడు దేశంలో అరాచకం సృష్టిస్తున్నయని మండిపడ్డారు. కానీ నీట్ పేపర్ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకున్న అనవసర రాద్ధాంతం చేస్తూ దేశాన్ని అస్థిర పరచడానికి కుట్ర పన్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో టెన్త్ పేపర్ లీకేజీ అయినప్పుడు బాధ్యత వహించి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. కానీ విపక్షాల కుటిల రాజకీయాలను ప్రజలు గ్రహిస్తున్నారని తప్పక బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం

### రోడ్డు పక్కన వాహనాలు నిలిపితే చలాన్లు.. సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్..



సూర్యాపేట జూలై 24:(విజన్ ఆంధ్ర)జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 పై ప్రమాదాల నివారణకు, రాత్రి వేళల్లో భద్రతను మరింత బలోపేతం చేయడానికి సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ శుక్రవారం సూర్యాపేట పట్టణంలో ఎఫ్.సి.ఐ గోదాం జంక్షన్ వద్ద బ్లాక్ స్పాట్ పరిశీలించారు. అనంతరం డిఎస్పీ కార్యాలయం నందు ట్రాఫిక్ ఎస్ఐ యాదవెందర్, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది, సూర్యాపేట టౌన్ పోలీసులతో కలిసి ఒక ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, హైవేలపై రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత తీవ్రతరం చేయాలని ఆదేశించారు. వాహనదారులు తమ వాహనాలను రహదారి పక్కన రోడ్డు మార్జిన్లలో నిలపకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు పక్కన అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసే వాహనాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, అలాంటి వారిపై తక్షణమే చలాన్లు విధించడానికి ఒక ప్రత్యేక వాట్సాప్,కమ్యూనికేషన్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు పక్కన వాహనాలను ఆపకుండా నిరంతరం నిఘా ఉంచాలన్నారు. సమావేశం అనంతరం డిఎస్పీ సూర్యాపేట హైవే పరిధిలోని పలు ప్రమాదకర ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ స్వయంగా పరిశీలించారు. రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారిన కొన్ని గుంతలను ఆయన గుర్తించారు. వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఆ గుంతలను ఈరోజు లోపే 24 గంటల్లోగా పూడ్చివేసి, సమస్యను పరిష్కరించాలని జాతీయ రహదారి అధికారులను డిఎస్పీ ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట టౌన్ పోలీస్ సిబ్బంది, హైవే అథారిటీ ప్రతినిధులు మరియు హైవే పెట్రోలింగ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కే టీ ఆర్ జన్మదిన వేడుకలు



మక్తల్, జులై 24 విజన్ ఆంధ్ర "బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను మక్తల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మక్తల్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకలు జరుపుకున్నారు. మక్తల్‌లోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేటీఆర్ విశేష సేవలు అందించారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో వెనుకబడిందని విమర్శించారు. రైతు సంక్షేమ పథకాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆరోపిస్తూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలని అన్నారు. కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు, మరింత శక్తి ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు ఐక్యంగా సాగుదాం

### జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం టీయూడబ్ల్యూజే హెచ్ 143 సభ్యత్వ నమోదు ప్రారంభం

నారాయణపేట, జూలై 24 (విజన్ ఆంధ్ర) జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూజే హెచ్' 143) నాయకులు పేర్కొన్నారు. జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. జిల్లా అధ్యక్షుడు కాలాల్ ఆనంద్ కుమార్ గౌడ్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు వారధి నవీన్ కుమార్, టెంజూ జిల్లా అధ్యక్షుడు అవుటి రాజశేఖర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టు ల పాత్ర కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడి యా ప్రతినిధులు నిరంత రం పనిచేస్తున్నారని నాపేర్కొన్నారు. విధి నిర్వహ ణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటి తంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులను సంఘం పరిధిలోకి తీసుకు వచ్చి వారి సమస్యలను



సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన ప్రభుత్వ పథకాల అమలు, అక్రిడిటేషన్, ఆరోగ్య భద్ర త, ఇళ్ల స్థలాలు, వృత్తిప రమైన భద్రత తదితర అంశాలపై నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని నాయకులు తెలి పారు. జర్నలిస్టుల సమస్య లను గుర్తించి వాటి పరి ష్కారానికి యూనియన్ తరఫున కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. సభ్యత్వ నమోదుకు పిలుపు-అర్హులైన జర్నలిస్టులు యూనియన్ సభ్యత్వం తీసుకుని సంఘాన్ని బలోపేతం చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకు లు డి. నారాయణ, లింగం మహ్మద్ రఫీ, హర్షద్ ఫైస ల్, జహీర్ సోఫీ, మోహన్ రాజ్, తాటి మధు, హుసేన్ పాషా, మహ్మద్ హుసేన్, సంతోష్, వెంకట్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి.కాఫీ ని అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

వడ్డేపల్లి జూలై 24 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే విజయుడు వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణానికి చెందిన భీముడు ఆపరేషన్ కొరకు 3,00,000/- రూపాయల ఎల్ఓసి కాఫీని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి LIC ఏజెంట్ల సంఘ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**- అధ్యక్షుడిగా సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నిరంజన్ ఏకగ్రీవ ఎన్నిక**

**- ఏజెంట్ల సమస్యలపై బీఎంఎస్ కృషి**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 24 (విజన్ ఆంధ్ర): కల్వకుర్తిలో భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంఘ్ జనరల్ బాడీ సమావేశం ఘనంగా జరిగింది. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుని పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమం నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికి బీఎంఎస్ హామీ

ఈ సందర్భంగా భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) నాయకులు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బి ఎం ఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

బి ఎం ఎస్ రాష్ట్ర ఇన్సూరెన్స్ విభాగం జోన్ కార్యదర్శి బాలస్వామి



మాట్లాడుతూ "ఏజెంట్ల హక్కుల పరిరక్షణకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. పెండింగ్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. అవసరమైతే ఎల్ఐసి యాజమాన్యం, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్థాయిలోనూ ప్రస్తావించి న్యాయం జరిగేలా చూస్తాం" అని హామీ ఇచ్చారు. ఏజెంట్ల సంక్షేమం, సేవా నిబంధనల మెరుగుదల, సేవా భద్రత, ప్రోత్సాహకాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో తీర్మానించారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం

అధ్యక్షుడుగా సురేష్ గౌడ్,వర్కింగ్ అధ్యక్షుడుగా ఎం.డి. దస్తగిరి,ప్రధాన కార్యదర్శిగా నిరంజన్,కోశాధికారిగా జంగయ్య ను ఎన్నుకున్నారు.

పెద్ద ఎత్తున హాజరైన నాయకులు

ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ అఖిల భారత కోశాధికారి బి. జగదీష్ కుమార్, అఖిల భారత కార్యదర్శి కె. సత్యనారాయణ రెడ్డి, జోనల్ వర్కింగ్ అధ్యక్షుడు బి. సంపత్ రావు, జనరల్ కార్యదర్శి ఎం. బాలస్వామి తో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే పదవీ విరమణ పొందిన శాఖ మేనేజర్ హనుమండ్లు, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, జంపుల కృష్ణయ్య, వాగుల్దాస్, కల్వ ఆంజనేయులు, తిరుపతయ్య యాదవ్ తదితరులు, అచ్చంపేట, కల్వకుర్తి నుంచి వచ్చిన రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, ఎల్ఐసి ఏజెంట్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


చివరి మాట: సంస్థ అభివృద్ధితో పాటు ఏజెంట్ల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని నూతన కార్యవర్గం సభ్యులు తెలిపారు...

# ఉమ్మడి పాలమూరు జిల్లా అంతా కేటీఆర్ జన్మదిన హోరు

**సేవా కార్యక్రమాలతో జిల్లా మారుమోత**

**- కల్వకుర్తిలో గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ**

**- "బీఆర్ఎస్ విజయం ఖాయం" అని జోస్యం...**



**రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్....**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 24 (విజన్ ఆంధ్ర)బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల



జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, సేవా కార్యక్రమాలు నిర్వహించి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

కల్వకుర్తిలో ఘనంగా వేడుకలు – రోగులకు పండ్ల పంపిణీ

కల్వకుర్తి పట్టణంలో కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రోగులకు స్వయంగా పండ్లు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా మళ్లీ ముందుకు సాగుతుంది అని ధీమా వ్యక్తం చేశారు.

కేటీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, యువతకు ఆయనే స్ఫూర్తి అని కొనియాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల




పథకం, మిషన్ భగీరథ, యంగ్ ఇండియా స్కూల్స్ ద్వారా పాలమూరుకు చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన ఆశయాలను కొనసాగిస్తాం" అని గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

కేటీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, కేసీఆర్ మళ్లీ రావాలి" అంటూ నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు.

పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎడ్మ సత్యం,రాచోటి శ్రీశైలం, మాజీ వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్ రాము నాయక్, మాజీ కౌన్సిలర్ సూర్య ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్,మాజీ సర్పంచ్ జంగయ్య, మాజీ కౌన్సిలర్ భోజి రెడ్డి,సైదులు గౌడ్, వార్డు మెంబర్స్ కిషోర్, నరేష్ నాయకులు పర్వతాలు యాదవ్,తహెర్ అలీ,మూర్తి,బాలగౌడ్,సూరి,మోహన్ గౌడ్,

గజ్జె శేఖర్ గౌడ్,సాధిక్, కరోనా ఖాదర్, బాలయ్య,మల్లేష్,నక్క ప్రదీప్,వెంకటేష్,రాజు యాదవ్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన ఆధార్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



కేటి దొడ్డి జూలై 24 (విజన్ ఆంధ్ర) గద్వాల నియోజకవర్గం లోని కె. టి దొడ్డి మండల కేంద్రంలో నూతన ఆధార్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరై నూతన ఆధార్ సెంటర్ ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే సతీమణి కి షాప్ యజమాని రవి, మహిళలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సతీమణి సమక్షంలో మొదటగా ఆధార్ ను నమోదు ప్రక్రియను ప్రారంభించి ధ్రువీకరణ పత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, సర్పంచ్ నారాయణ,ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్లు రాధా రెడ్డి, మధుమతి, నాయకులు ఉరుకుందు యుగేందర్ గౌడ్, వెంకన్న గౌడ్, గోపాల్ రెడ్డి, గోపి, మల్లేష్ గౌడ్, కొండన్న, రంగారెడ్డి, నాసిర్, వీరేష్, మహాదేవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు డాగ్స్ ఆరోగ్యం, సంరక్షణపై ప్రత్యేక దృష్టి

**వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి కెన్నెల్ తనిఖీ**

**నేర దర్యాప్తులో కీలకంగా ఉన్న శునకాల సంరక్షణకు ఆదేశాలు**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 24 (విజన్ ఆంధ్ర): నేరాల దర్యాప్తు, పేలుడు పదార్థాల గుర్తింపు వంటి కీలక విధుల్లో పోలీసు శునకాలు పోషిస్తున్న పాత్రను గుర్తిస్తూ వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీమతి సునీత రెడ్డి స్పష్టం చేశారు.

శుక్రవారం ఆమె జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పోలీసు డాగ్ కెన్నెల్ ను సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కెన్నెల్‌లోని పోలీసు శునకాల ఆరోగ్య పరిస్థితి, వాటికి కల్పిస్తున్న భద్రతా ఏర్పాట్లు, నివాస సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఆహారం, వైద్యం, పరిశుభ్రతపై సమీక్ష

కెన్నెల్‌లోని అధికారులతో ఎస్పీ సునీత రెడ్డి సమీక్ష నిర్వహించారు. శునకాలకు అందిస్తున్న ఆహార నాణ్యత, క్రమం తప్పకుండా అందిస్తున్న



వైద్య సేవలు, కెన్నెల్ పరిసరాల పరిశుభ్రతతో పాటు నివాస సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటి శిక్షణ, దినచర్య, వ్యాయామ విధానాల గురించి కూడా అధికారులతో చర్చించారు.

ఎస్పీ కీలక సూచనలు

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శునకాలు విధి నిర్వహణలో పోలీసు బలగాలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. నేర స్థలాల్లో ఆధారాలు సేకరించడం, పేలుడు పదార్థాలను గుర్తించడం, అనుమానితులను గుర్తించడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నందున వాటి ఆరోగ్యం, శ్రేయస్సుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ

# దేవుని మాన్యం భూములను గ్రామ ప్రజలకు అప్పగించాలి

**- వీపనగండ్లలో టీఆర్పీ ఆధ్వర్యంలో భారీ ధర్నా**

**- ఒకే కుటుంబ గుత్తాధిపత్యంపై మండిపాటు..**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 24 (విజన్ ఆంధ్ర):వీపనగండ్ల గ్రామంలోని 32 ఎకరాల దేవుని మాన్యం భూములను ఒకే కుటుంబ గుత్తాధిపత్యం నుండి విడిపించి, గ్రామ ప్రజలకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ (ట్రా) ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న టీఆర్పీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ మాట్లాడుతూ విపనగండ్ల గ్రామంలో వందేళ్లుగా సాగుతున్న భూ దౌర్జన్యాన్ని సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. గ్రామంలోని సుమారు 32 ఎకరాల దేవుని మాన్యం భూములను ఒకే సామాజిక వర్గానికి చెందిన గంగిరెడ్డి కుటుంబం అతి తక్కువ ధరకే లీజుకు తీసుకుని అనుభవిస్తోందని ఆమె ఆరోపించారు. స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఈ భూములను సాగు చేసుకునే అవకాశం ఇవ్వకుండా, ప్రశ్నించిన వారిపై పోలీసులను మరియు అధికార బలాన్ని అడ్డుపెట్టుకుని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. దేవుని ఆస్తులు గ్రామ ప్రజలందరికీ చెందాలని, తక్షణమే ఈ భూములను పేదలకు సాగు నిమిత్తం అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో



రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని పటేల్ వనజ స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పిట్టల శంకర్, సుశీల, బిక్షపతి గౌడ్, జిల్లా అధ్యక్షులు విజయకుమార్ యాదవ్, కోట్ల వాసుదేవ్ తో పాటు స్థానిక గ్రామ ప్రజలు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి,మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్**

గద్వాల జూలై 24( విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ నిర్వహించారు. అంతకముందు పార్టీ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి,జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకేటీఆర్ తెలంగాణ అభివృద్ధికి, పారిశ్రామిక రంగ విస్తరణకు, ఐటీ రంగ ప్రగతికి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం,అభివృద్ధి, సుస్థిరమైన పాలన కోసం కేటీఆర్ ఎల్లప్పుడూ కృషి చేస్తూ దేశవ్యాప్తంగా



యువ నాయకులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. జన్మదిన వేడుకలను కేవలం శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమంగా మొక్కలు నాటడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో పచ్చదనం పెంపొందించడంతోపాటు పర్యావరణంపై అవగాహన కూడా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి విద్యార్థి సంఘాలు**




గద్వాల జూలై 24 (విజన్ ఆంధ్ర కరస్పాండెంట్)నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారానికి పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని పిడిఎస్‌యు,ఏఐఎస్ఎఫ్ , ఎన్ఎస్ యుఐ,యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌తో దేశవ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళనలు నిర్వహిస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడం, అక్రమ కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్, అంతకంటే పైస్థాయి ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు, విద్యార్థులపై జరుగుతున్న నిర్బంధ చర్యలకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా వారిపై లాఠీచార్జ్ చేయడం, కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేయడం కేంద్ర ప్రభుత్వ అహంకార వైఖరికి నిదర్శనమని నాయకులు విమర్శించారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, లాఠీచార్జ్‌కు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, దేశ యువత భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు హలీం పాష, భరత్, వెంకటేష్, హరీష్, వామన్‌పల్లి రంగస్వామి, ప్రవీణ్, రాజు యాదవ్ తదితర విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేశారు.

# ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్, ఆదేశాల మేరకు బూత్ లెవల్ ఏజెంట్లకుతో సమీక్ష సమావేశం

అయిజ జూలై 24 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో ఏఐసీసీ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఆదేశాల మేరకు అయిజ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బిఎల్ఏ), పార్టీ తరఫున ఎస్ఐఆర్. ప్రక్రియ విధి విధానాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అయిజ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహబూబ్ పాషా, రఘు గౌడ్ ఆధ్వర్యంలో బిఎల్ఏ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కౌన్సిలర్లు మద్దిలేటి, సులోచనమ్మ, మైనర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బూత్ బిఎల్ఏ కు తన బూత్ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి,కొత్త ఓటర్ల నమోదు,పేర్ల సవరణలు, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి బూత్‌లో ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో బిఎల్ఏ ల పాత్ర ఎంతో కీలకమైనది. ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేసి,మన బూత్‌ను ఆదర్శ బూత్‌గా తీర్చిదిద్దేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# తాటిపాముల గ్రామంలో బిఎల్ ఓ లకు సన్మానం



శ్రీరంగాపురం జులై 24 (విజన్ ఆంధ్ర ):శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామం లోని బిఎల్ ఓ గా పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు సంగీత, భారతి, చెనమ్మ ఓటర్ల సవరణ కార్యక్రమంలో 100శాతం పూర్తీ చేసిన సందర్భముగ సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ గ్రామ పెద్దలతో కలసి సంగీత, భారతి చెనమ్మ లను ఘనంగా సన్మానిచారు. సాహితీ కళా వేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతు తాటిపాముల గ్రామంలోని బిఎల్ ఓ లు గా పని చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు ఓటర్ల సవరణ కార్యక్రమం (సర్) లో చురుకుగా పాల్గోని డ్యూటీని అంకిత భవంతో పనిచేసి ప్రతి ఇంటింటికీ వెల్లి ఓటర్ల సవరణ కార్యక్రమం సుమారు వంద శాతం పూర్తి చెయ్యడం అభినందించధగ్గ విషయం అన్నారు. అంగన్‌వాడీ టీచర్లుగా మరియు ప్రభుత్వం విజయవంతము చేయడములో కార్యక్రమాలు అంగన్‌వాడీ టీచర్లు పాత్ర అభినందించ డ్డగ్గ విషయం అన్నారు. ప్రభుత్వ ఫత కాలు అంగన్‌వాడీ టీచర్లు విజయవంతంగా నిర్వహిస్తున్నారు సమస్యలు పరిష్కరిం చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కార్యక్రమంలో తాటిపాముల గ్రామ పెద్దలు కుమ్మరి ఆంజనేయులు, హేమసుందర్ రెడ్డి,బోయ శ్రీను బొంబాయి రామన్న,బోయ కురుమన్న, వడ్డె యెంకన్న హనుమంతు రెడ్డి ,చంద్రయ్య,హరికృష్ణ,చక్రవర్తి, గంధం విష్ణు, తధితరులు పాలుగొన్నారు.

# గోసేవలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు



ఎల్బీనగర్, జూలై 24 (విజన్ ఆంధ్ర): ఎల్.బి. నగర్ నియోజకవర్గం, హస్తినాపురం డివిజన్ పరిధిలోని భైరమల్‌గూడ హనుమాన్ గోశాలలో బీజేపీ సీనియర్ నాయకులు సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గోవులకు మొక్కజొన్న పంపిణీ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గోవులకు మొక్కజొన్న పంపిణీ చేసి గోసేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ, ఎల్.బి.నగర్‌లోని ఈ గోశాలలో గోసేవ చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ గోశాలతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే ఒక రోజు ముందే ఇక్కడికి వచ్చిన అనంతరం తనకు రాష్ట్ర అధ్యక్షుడి బాధ్యతలు లభించాయని గుర్తుచేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా మరోసారి గోమాతకు పూజలు సమర్పించడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర ప్రజలందరూ శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గోమాతను ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, డివిజన్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కుట్ర రాజకీయాలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం.



నల్లబెల్లి: జులై 24,విజన్ ఆంధ్ర; నల్లబెల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి క్రాస్ రోడ్డు నేషనల్ హైవే 365వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ వైఖరికి నిరసనగా ధర్నా కార్యక్రమం మరియు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ మాట్లాడుతూ...విద్యార్థులు,యువత భవిష్యత్తుతో రాజకీయ లబ్ధి కోసం చెలగాటమాడడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు. నీట్ అంశాన్ని విద్యార్థుల సంక్షేమం కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ దేశవ్యాప్తంగా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ,ప్రజా సమస్యలపై సభలో మాట్లాడకుండా రోడ్లపై నిరసనల పేరుతో రాజకీయ డ్రామాలు చేయడం రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు.అదేవిధంగా, కాంగ్రెస్ పాలనలో సుమారు 27 సార్లు వివిధ నియామక, ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలు చోటుచేసుకున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కార్యకర్తలు ,గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

- ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ



అబ్దుల్లాపూర్ మెట్, జూలై 24 (విజన్ ఆంధ్ర): నీట్ పేపర్ లికేజికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలనీ ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధక్షులు భూక్యా వినోద్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ డిమాండ్ చేశారు. ఢిల్లీలో సోమవారం నాడు సిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంట్ ర్యాలీలో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల మీద విద్యార్థుల మీద వెళ్లి పోలీసులు జరిపిన అమానుష లాటి చార్జ్ కి నిరసనగా శుక్రవారం వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపు మేరకు విద్యాసంస్థల బందులో భాగంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల అబ్దుల్లాపూర్ మెట్టు మండల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలను బందు చేసి మెట్టు మండల కేంద్రంలో భారీ సంఖ్యలో విద్యార్థులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా భూక్య వినోద్ నాయక్, శివ మాట్లాడుతూ.. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి మధ్య పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ వచ్చిందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. ఈ దేశ పౌరులైన నీటి విద్యార్థులు వారి తల్లిదండ్రులు కాక్రోచ్ జనతా పార్టీ కార్యకర్తలు పేపర్ లీకేజ్ కి నిరసనగా శాంతియుతంగా పార్లమెంటు వరకు ర్యాలీ నిర్వహిస్తే వారిపై పోలీసులు లాటిఛార్జ్ చేసి అత్యంత దారుణంగా కొట్టడం అనేది ఈ దేశ పాలకులు సిగ్గుపడాల్సిన విషయమని అన్నారు. ఢిల్లీ ఘటనలో పోలీసులతో పాటుగా మతోన్మాద గుండాలు కూడా విద్యార్థుల పైన దాడులు చేశాయని, వెంటనే జాతీయ మానవ హక్కుల కమిషన్, సుప్రీంకోర్టు స్పందించి ఈ ఘటనను సుమోటోగా స్వీకరించి విచారణ జరిపించి విద్యార్థుల మీద దాడులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నీట్ పరీక్షని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు ఆందోజు నిఖిల్, సత్యం, అరవింద్, వెంకట్ దుర్గాప్రసాద్, చందు, మధు యాదవ్, క్రిష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, పాషా, రోహిత్, చరణ్, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం వచ్చే వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలి

- ప్రతి శుక్రవారం పొడి దినం కార్యక్రమంలో పాల్గొన్న డిఎంహెచ్ఓ. డాక్టర్ సంధ్యకిరణ్మై



మల్దకల్ జూలై 24(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం, ప్రతి మంగళవారం పొడి దినం కార్యక్రమంలో భాగంగ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సంధ్యకిరణ్మై, జిల్లా అదికారుల బృందం పిఓ.డా.ప్రసూన రాని, డిపిహెచ్ఎన్ఓ. వరలక్ష్మి స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వర్షాకాలంలో వాతావరణ మార్పులు, నిల్వ నీరు, దోమలు, ఈగల కారణంగ జ్వరం, జలుబు, దగ్గు, డెంగీ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ఎక్కువగ వ్యాపిస్తాయి వీటిని నివారించేందుకు జిల్లా ఆరోగ్య శాఖ యంత్రాంగం కార్యాచరణ చేపట్టింది. ఈ నెల 6వ తేది నుంచి పిఓ - -ఎన్సీవిబిడిసి. డాక్టర రాజు, టీమ్ పర్యవేక్షణలో జ్వర సర్వేకు శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం.లు, ఆశా వర్కర్లు బృందాలుగ ఏర్పడి ఇంటింటికి వెళ్లి జ్వర తీవ్రతను గుర్తించి కట్టడి చేసేందుకు వివరాలు సేకరించారు జ్వర కేసులు ఎక్కువ ఉన్నచోట తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారి చేయడం జరిగింది. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో, ఏరియా ఆసుపత్రిలో,జిల్లా ఆసుపత్రిలో అవసరమైన వారికి వ్యాధి నిర్ధారించడానికి అన్ని పరీక్షలు చికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

# ఆగస్టు 25లోగా విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు అందించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 24,(విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలలో చదివే విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ శాఖల అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, వర్షాకాలం పంటల సాగు, సీజనల్ కండిషన్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ అన్ని యాజమాన్యాల క్రింద పనిచేస్తున్న పాఠశాలలు గురుకులాలలో 1వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో దుస్తుల సరఫరా, విద్యార్థుల కొలతలు, మాస్టర్ టైలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలకు దుస్తులు కుట్టేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో వరికి బదులు ఆరుతడి పంటల సాగు వైపు రైతులకు అవగాహన కల్పించాలని, కందులు, పెసర్లు, కూరగాయల పంటలు సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి హాజరయ్యారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల చివరికల్లా విద్యార్థులకు ఒక జత ఏకరూప దుస్తులు పంపిణీ పూర్తి చేయాలని తెలిపారు. దుస్తులు ఇంకా సరఫరా కాని వాటిపై ప్రతిరోజూ రాష్ట్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం ఉన్నందున వారికి బదులు మారుతడి పంటల సాగుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం వ్యాధుల నివారణపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సచ్చిదానంద చారి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనపత్తి రైతులకు వెంటనే పేమెంట్ చెల్లించాలి

- టిఆర్ఎస్ పార్టీ నాయకులు గొంగళ్ళ రంజిత్ కుమార్




గద్వాల జూలై 24 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గద్వాల నియోజకవర్గ ఇంచార్జి గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలో డిసెంబర్ నెలలో ఇచ్చిన పంటకు ఇప్పటి దాకా విత్తనపత్తి రైతులకు ఇవ్వాల్సిన పేమెంట్ ను ఇవ్వకుండా తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారని,వెంటనే రైతులకు పేమెంట్ చెల్లించి న్యాయం చేయాలని లేనిపక్షంలో తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ చేపడతామని టిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి గొంగళ్ళ రంజిత్ కుమార్ హెచ్చరించారు.విత్తన కంపెనీలు, ఆర్గనైజర్లు రైతుల శ్రమను దోపిడీ చేస్తూ కమిషన్‌లు, వడ్డీల పేరుతో అన్యాయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దాదాపు 45 వేల ఎకరాలకు పైగా సాగవుతున్న విత్తనపత్తి పంటకు సంబంధించి రైతులకు ఇవ్వాల్సిన పేమెంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఈ సమస్యపై గతంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించామని అట్టి విషయాన్ని గుర్తు చేశారు.రైతులు పండించిన పంటకు ఇప్పటి వరకు పేమెంట్ ఇవ్వకుండా ఆలస్యం చేయడం అన్యాయమని,రైతుల సమస్యలను పరిష్కరించే వరకు టిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు వెంటనే బకాయిలు చెల్లించకపోతే తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే ఉద్యమ కార్యాచరణను ప్రకటించి ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు లవన్న, మీసాల కిష్టన్న, అడవిరావులచెర్వు గ్రామ సర్పంచ్ కృష్ణ, ఉపసర్పంచ్ గుండన్న, మండల నాయకులు గోపాల్, మల్దకల్ మునెప్ప, జగదీష్, జమ్మన్న, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 3న చలో ఢిల్లీ విద్యార్థి గర్జన జయప్రదం చేయండి


-ఆల్ ఇండియా వర్కర్స్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ రాయబండి పాండురంగాచారి పిలుపు



ఎల్బీనగర్, జూలై 24 (విజన్ ఆంధ్ర): విద్యార్థి నిరుద్యోగ హక్కులకై, సామాజిక తెలంగాణ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘాలతో ఆగస్టు 3న విద్యార్థి సమస్యలపై చలో ఢిల్లీ విద్యార్థి గర్జన జయప్రదంచేయాలని ఆల్ ఇండియా వర్కర్స్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ రాయబండి పాండు రంగాచారి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున ఎల్బీనగర్ మహాత్మ జ్యోతిబాపూలే, మహానుభావుల విగ్రహాల దగ్గర సామాజిక తెలంగాణ ఫ్రంట్ పిలుపుమేరకు విద్యార్థి గర్జన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని బుర్ర రాకేష్ గౌడ్ అధ్యక్షతన కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా వర్కర్స్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ రాయబండి పాండురంగం హాజరై ప్రసంగిస్తూ.. దేశంలో కామన్ విద్యా విధానం ప్రవేశపెట్టాలని,విద్య హక్కు చట్టం 2009ను వెంటనే దేశవ్యాప్తంగా అమలు చేయాలిని,అన్ని యూనివర్సిటీలలో పరిశోధక విద్యార్థులకు పూర్తి ఫెలోషిప్ ఇవ్వాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులు నియంత్రించాలని, బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు 40శాతం బడ్జెట్లో నిధులు కేటాయించి ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో అందరికీ కామన్ విద్యా విధానం అమలయ్యే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని పాండురంగచారి డిమాండ్ చేశారు. దేశంలో నీట్ పరీక్షలతో పాటు ఎన్నో పరీక్షలు లీకుల పర్వం జరగడం వల్ల విద్యార్థులు చాలా నష్టపోయారని, ఈ లీకుల బిజెపి ప్రభుత్వాన్ని వెంటనే బర్తరపు అయ్యేంతవరకు ఢిల్లీలో చేస్తున్న విద్యార్థులందరికీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. అదేవిధంగా విద్యార్థులు మరణించిన వారికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో సామాజిక తెలంగాణ ఫ్రంటు ఆధ్వర్యంలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా మన హక్కులు సాధించేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సామాజిక తెలంగాణ ఫ్రంట్ అనిల్, శ్రీకాంత్, ప్రశాంత్,అజయ్ వి శివ గౌడ్, వర్కర్స్ పార్టీ నాయకులు వి.వెంకటస్వామి, ఎం మల్లాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15లోపు ప్రతి విద్యార్థికి యూనిఫాం అందాలి

- అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలి
- యూనిఫాంల స్టిచ్చింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి
- ఇందిరమ్మ ఇళ్లు, వివో భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి
- ఎల్ నినో నేపథ్యంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు
- గ్రామాలాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి
- పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, బిల్లులు త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, జులై 24 విజన్ ఆంధ్ర : ఆగస్టు 15లోపు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ యూనిఫాంలు అందేలా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాల ద్వారా యూనిఫాంల స్టిచ్చింగ్ పనులను వేగవంతం చేసి, ఏ ఒక్క విద్యార్థి కూడా యూనిఫాం లేకుండా మిగలకుండా పకడ్బందీగా ప్రణాళిక అమలు చేయాలని సూచించారుకలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం సాయంత్రం అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీపీఓ జగదీశ్వర్, డీఆర్‌డీఓ గీత, జెడ్పీ సీఈఓ పవన్ కుమార్, జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యూనిఫాంల తయారీ, గ్రామాల్లో తాగునీటి సరఫరా, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, వివో భవనాల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై సమీక్షించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి కొరత రాకుండా ముందస్తు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలు జరిగేలా చూడాలని, వివో భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాకు 332 వివో బిల్డింగులు మంజూరు అయ్యాయని నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. పెన్షన్ మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, బిల్లులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి, శానిటేషన్ డ్రైవ్‌ను మోడల్‌గా నిర్వహించాలని తెలిపారు. అలాగే నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్‌పై గ్రామ గ్రామాన ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, జలసిరి కింద నీటి సంరక్షణ పనులను ముమ్మరం చేయాలని, గ్రామాలను అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ విషయంలో నిర్లక్ష్యం ఉండరాదనిఏ ఒక్క విద్యార్థికి యూనిఫాం అందలేదనే ఫిర్యాదు రాకూడదుఅని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# ఆయిల్ ఫామ్ సాగును మరింతగా పెంచాలి

- ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులకు వివరించాలి.
- లాభాలు అందుకున్న రైతులతో తరగతులు చెప్పించాలి.
- తోటల సందర్శనకు తీసుకెళ్లాలి
- కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, జులై 24 విజన్ ఆంధ్ర : దీర్ఘకాలంగా లాభాలు అందించే ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆయా శాఖల అధికారులతో ఆయిల్ ఫాం సాగు పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం, నిర్దేశించుకున్న లక్ష్యం తెలుసుకున్నారు. రైతువేదికల ద్వారా, గ్రామపంచాయతీల ద్వారా ఆయిల్ ఫామ్ సాగుతో కలిగే లాభాలు, ప్రభుత్వ రాయితీలను రైతులకు వివరించాలని సూచించారు. మండలాల వారీగా, గ్రామాల వారీగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న, సాగుకు ఆసక్తి ఉన్న రైతుల వివరాలు తయారు చేయాలని ఆదేశించారు. ఎల్ నినో – వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని.. సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే జిల్లాలోనే ఆయిల్ ఫామ్ నర్సరీకి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ లాభాలు పొందుతున్న రైతుల తోటల వద్దకు సాగుకు ఆసక్తి ఉన్న వారిని తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఏఈవోలకు 25 ఎకరాల చొప్పున టార్గెట్ నిర్దేశించి చేరుకునేలా పర్యవేక్షించాలన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి జిల్లాకు మరిన్ని మొక్కలు తెప్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో గత నాలుగేళ్లలో 2640 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించామని.. ఈ ఏడాది వెయ్యి ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు 767 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశామని .. అందులో 474 ఎకరాలకు సంబంధించిన రైతులు.. 90 శాతం సబ్సిడీ పోను ఒక్కో మొక్కకు 20 చెల్లించారని అధికారులు.. కలెక్టర్ కు విన్నవించారు. ఇప్పటివరకు 180 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించామని.. మరో 170 ఎకరాల్లో త్వరలోనే మొక్కలు నాటించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలకు నీటిని అందించేందుకు ఎస్సీ ఎస్టీ రైతులకు 90 శాతం, సన్న కారు రైతులకు 80 శాతం, సాధారణ రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు క్రియాశీలకంగా వ్యవహరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి బ్యూరో , జూలై: 24(విజన్ ఆంధ్ర )జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు క్రియాశీలకంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.శుక్రవారం కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ పాండుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ సగటున 74 శాతం పూర్తయిందని తెలిపారు. నిర్ణీత గడువులోగా డిజిటలైజేషన్ పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణతో అన్ని చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఓటరు జాబితాలో గుర్తించిన అనామలీస్ (వ్యత్యాసాలు) ఉన్న సందర్భాల్లో సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నోటీసులో పేర్కొన్న సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించడం ద్వారా తమ ఓటు హక్కును కొనసాగించుకోవచ్చని తెలిపారు. ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లను గుర్తించి, బూత్ స్థాయి అధికారుల ద్వారా ఫారాలు సేకరించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.జిల్లాలో నియోజకవర్గాల వారీగా డిజిటలైజేషన్ పురోగతి వివరాలను వెల్లడిస్తూ, నారాయణఖేడ్ 87 శాతం, ఆందోల్ 83 శాతం, జహీరాబాద్ 78 శాతం, సంగారెడ్డి 74 శాతం, పటాన్‌చెరు 58 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. తమ పరిశీలనలో గుర్తించిన పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి, ఈఆర్‌వోలు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోయిలకొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి. జానకి



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జూలై 24 (విజన్ ఆంధ్ర): ప్రజలకు సత్వర, పారదర్శక, నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే ప్రతి అధికారి, సిబ్బంది ప్రధాన లక్ష్యంగా ఉండాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి సూచించారు. శుక్రవారం ఆమె కోయిలకొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ, క్రైమ్ రేటు, కమ్యూనిటీ పోలీసింగ్ అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలతో సత్సంబంధాలను బలోపేతం చేసేలా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రజా సేవయే ధ్యేయంగా పనిచేసి పోలీసు శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం కలిగేలా కృషి చేయాలని ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కోయిలకొండ ఎస్.ఐ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# సిగ్నల్స్ వద్ద ట్రాఫిక్ తగ్గించేందుకు బొల్లార్డ్ మార్కింగ్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 24,(విజన్ ఆంధ్ర ) : సిగ్నల్స్ పాయింట్ వద్ద ట్రాఫిక్ నిబంధనలు తగ్గించెందుకు ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కలిసి బొల్లార్డ్స్, మార్కింగ్ ఏర్పాట్లు పరిశీలించారు.



శుక్రవారం ట్రాఫిక్ సిఐ హస్నన్, మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీర్ రాజేందర్ సిబ్బంది తో కలిసి ఐబి చౌరస్తా లో గల ట్రాఫిక్ జంక్షన్ లో ఫ్రీ లెఫ్ట్ లో వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా బొల్లార్డ్స్, మార్కింగ్ చేయనున్నారు.ఫ్రీ లెఫ్ట్ వద్ద స్పష్టంగా కనిపించేల తెల్లని స్టాప్ లైన్ ను డివైడర్స్ వేయనున్నారు.ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రద్దీ తగ్గించేందుకు రోడ్ల మూలలను విస్తరించి లెఫ్ట్ టర్న్ కోసం ప్రత్యేక లెన్న ను వేరు చేస్తారు.ఫ్రీ లెఫ్ట్ మార్గంలో అక్రమంగా నిలిపిన వాహనాలను, తోపుడు బండ్లను అధికారులు తొలగిస్తారు.దీంతో పట్టణంలోని సిగ్నల్స్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టారు. ఇక వాహనదారులకు ఇబ్బందులు తొలగినట్టే.... భౌతిక ఏర్పాట్లు (Bollards & Markings): ట్రాఫిక్ పోలీసుల ఇంజనీరింగ్ సెల్‌తో కలిసి మున్సిపల్ సిబ్బంది జంక్షన్ల వద్ద ఫ్రీ లెఫ్ట్ స్పష్టంగా కనిపించేలా తెల్లటి స్టాప్ లైన్లు, డివైడర్లు మరియు బోల్లార్డ్స్ (Bollards) ఏర్పాటు చేస్తారు.రోడ్ల విస్తరణ: సిగ్నల్స్ వద్ద రద్దీ తగ్గించేందుకు రోడ్ల మూలలను (Junctions) విస్తరించి, లెఫ్ట్ టర్న్ కోసం ప్రత్యేక లేన్లను వేరు చేస్తారు.అడ్డంకుల తొలగింపు: ఫ్రీ లెఫ్ట్ మార్గంలో అక్రమంగా నిలిపిన వాహనాలు, తోపుడు బండ్లు లేదా ఇతర ఆటంకాలను మున్సిపల్ సిబ్బంది తొలగిస్తారు.

# లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



నల్లబెల్లి: జులై 24, విజన్ ఆంధ్ర; నీట్ పరీక్ష పేపర్ లీకేజి పై మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోతు చరణ్ సింగ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలుపుతు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు మరియు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ని మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అక్రమ అరెస్టులో నిరసిస్తూ మరియు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై బిజెపి ప్రభుత్వం అవలంబించిన మొండి వైఖరిని నిరంకుషత్వాన్ని నిరసిస్తూ నేడు నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రుద్రగూడెం బస్టాండ్ ఆవరణంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల విద్యార్థుల యూనిఫామ్ తయారీ వెంటనే పూర్తి చేయాలి

**- భూగర్భ జలాల సంరక్షణకు చర్యలు వేగవంతం చేయాలి**

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



ఆదిలాబాద్, జూలై 24 (విజన్ ఆంధ్ర): విద్యార్థులకు అందించే యూనిఫామ్ ల తయారీ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లతో యూనిఫామ్ ల తయారీ, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు తదితర అంశాలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, జిల్లాల వారీగా స్కూల్ యూనిఫామ్ తయారీ వివరాలను సమీక్షించారు. తయారీ పూర్తయిన వెంటనే దుస్తులను పిల్లలకు అందించాలన్నారు. ఇటీవలి కురిసిన వర్షాలు, వాతావరణ పరిస్థితులపై సమీక్షించారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి జలసిరి కార్యక్రమంలో పనులను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను తెలుసుకున్నారు. రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో ఈ నెల 27, 28, 29 తేదీలలో విత్తన మేళాలు నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులతో కలిసి హాజరయ్యారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి ప్రజల్లో మరింత విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. పెద్ద ఎత్తున ఫామ్ పాండ్ ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. యూనిఫామ్ ల తయారీ వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్డిఏ రవీందర్, పిడి మెప్మా రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ లో విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల సమీక్ష



కాగజ్ నగర్ జులై 24 ( విజన్ ఆంధ్ర) కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో విద్యుత్ సరఫరా పరిస్థితి, పంపిణీ వ్యవస్థ నిర్వహణపై కాగజ్‌నగర్‌లో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ టి. మధుసూదన్, చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) శ్రీ బి. అశోక్, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, కుమురం భీమ్ ఆసిఫాబాద్ శ్రీ ఉత్తమ్ జాడే ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఈలు, ఎస్‌ఏఈలు, ఏడీఈలు, డీఈలు మరియు ఎస్‌ఏఓలతో సమీక్ష నిర్వహించారు. వినియోగదారులకు, ముఖ్యంగా వ్యవసాయ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మార్చాలని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఆదేశించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వినియోగదారుల ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని సూచించారు. అనంతరం కాగజ్‌నగర్ పవర్ కాంపౌండ్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల నాణ్యతను నిర్ధారించడంతో పాటు, తగినంత సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం 132 కేవీ కాగజ్‌నగర్ (ఈస్ట్‌గావ్) సబ్‌స్టేషన్‌ను సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని సమీక్షించారు. తదుపరి 132 కేవీ ఆసిఫాబాద్ సబ్‌స్టేషన్ వద్ద నూతనంగా నిర్మించిన 5 కి.మీ. పొడవైన 33 కేవీ లైన్‌ను ప్రారంభించారు. ఈ లైన్ ద్వారా వాంకిడి మండలంలో విద్యుత్ సరఫరా విశ్వసనీయత మరింత మెరుగుపడనుంది. అనంతరం దట్టమైన అటవీ ప్రాంతం గుండా వెళ్లే 33 కేవీ తిర్యాని లైన్‌పై చేపట్టిన కవర్డ్ కండక్టర్ పనులను పరిశీలించారు. అటవీ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈ (ఎంఆర్టీ), ఆసిఫాబాద్ శ్రీ వీరేశ్, ఏడీఈ (ఓపీ), ఆసిఫాబాద్ శ్రీ డి. శ్రీనివాస్, ఏడీఈ (ట్రాన్స్‌కో) శ్రీ గోప, ఎస్ఏఓ శ్రీ దేవిదాస్, శ్రీ రవీందర్, ఏఈ శ్రీ ఫిరోజ్ ఖాన్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా “బెనాక గోల్డ్“ యాన్యువల్ సెలబ్రేషన్స్

**-మెగా బ్రదర్ నాగబాబు చేతుల మీదుగా “బెనాక గోల్డ్“ మహోత్సవం**



రంగారెడ్డి జిల్లా బ్యూరో జూలై 24 (విజన్ ఆంధ్ర): బెనాక గోల్డ్ సంస్థ యాన్యువల్ సెలబ్రేషన్స్ శుక్రవారం హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. మెగా బ్రదర్ నాగబాబు ఈ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారు. బెనాక గోల్డ్ యాన్యువల్ సెలబ్రేషన్స్ లో నాగబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంస్థను సక్సెస్ ఫుల్ గా నిర్వహిస్తున్న హిందూ లీడర్, సోషల్ వర్కర్, బెనాక గోల్డ్ వ్యవస్థాపకులు భరత్ కుమార్. ఎస్, టీమ్ కు నాగబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బెనాక గోల్డ్ ఫౌండర్ భరత్ కుమార్.ఎస్. మాట్లాడుతూ.. ప్రముఖ తెలుగు సినిమా నటులు, హీరో నాగబాబు మా ఫ్యామిలీ మెంబర్ లాంటివారు. మమ్మల్ని ఎప్పుడూ గైడ్ చేస్తుంటారు. ఆయన లాంటి వండర్ ఫుల్ పర్సన్ సపోర్ట్, గైడెన్స్ మాకు లభించడం సంతోషంగా ఉందన్నారు. మీఅందరి నమ్మకాన్ని పొందిన మా సంస్థ యాన్యువల్ సెలబ్రేషన్స్ చేసుకుంటున్నామన్నారు. మీగోల్డ్ ను సేల్ చేసుకోకండి, సేవ్ చేసుకోండి అనేది మా సంస్థ ఇస్తుందన్నారు. అనంతరం యంగ్ డైరెక్టర్ దీపక్ ఆవుల మాట్లాడుతూ.. బెనాక గోల్డ్ కోసం యాడ్ చేయాలని అనుకున్నప్పుడు ఎవరైతే బాగుంటుంది అని ఆలోచించామని, అప్పుడు మాకు అనిపించిన ఒకే ఒక సెలబ్రిటీ నాగబాబునేనన్నారు. ఆయన అయితేనే ఈ యాడ్ కు బాగుంటుందని నిర్ణయించామని ఆయన తెలియజేశారు. నాగబాబుతో బెనాక గోల్డ్ యాడ్ కు డైరెక్షన్ చేయడం హ్యాపీగా, ఆనందంగా ఆయన ద్వారా ఈ సంస్థకు మంచి ప్రచారం లభిస్తుందని నమ్ముతున్నామన్నారు. ఈ సందర్భంగా మెగా బ్రదర్ నాగబాబు మాట్లాడుతూ.. బంగారం అనేది మా భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్లో ఒక భాగమని, మధ్య తరగతి కుటుంబ సభ్యులు, పేద వారు కూడా కొంతైనా బంగారం దాచుకోవాలని ప్రయత్నిస్తారు. కష్టం వచ్చినప్పుడు, ఏదైనా అవసరంలో ఆ బంగారం మనల్ని ఆదుకుంటుందనే నమ్మకం కూడా వారిలో ఉంటుందన్నారు. బంగారానికి మనం ఇచ్చే ప్రాధాన్యత చాలా ఎక్కువని, శుభాకార్యం చేయాల్సిన వచ్చినా, మరేదైనా అవసరంలో బంగారం కుదవపెట్టి డబ్బులు తెచ్చుకుంటామని తెలిపారు. కొన్నిసార్లు ఆ బంగారం విడిపించుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని, అలాంటి వారి బంగారాన్ని విడిపించి, అప్పుడున్న మార్కెట్ వ్యాల్యూ ప్రకారం విలువగట్టి, ఆ డబ్బును వాయిదాల పద్ధతిలో చెల్లించే సౌకర్యాన్ని బెనాక గోల్డ్ సంస్థ కల్పిస్తోందన్నారు. ఈ వివరాలన్నీ భరత్ చెప్పినప్పుడు పేద, మధ్య తరగతి వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుందని అనిపించిందని, నమ్మకం కుదిరిందన్నారు. అందుకే ఈ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించేందుకు ముందుకొచ్చాను. ఈ సంస్థ మరింత అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నానని నాగబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపితం చేయడమే లక్ష్యం

**- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా. రియాజ్**



పెంచికలపేట్, జూలై 24 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దాహేగాం, పెంచికలపేట్ మండలాలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్ల (దీూాలు) సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా. రియాజ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యాచరణ, ఓటరు నమోదు ప్రక్రియపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. డా. రియాజ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలంటే బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉండాలని అన్నారు. ప్రతి బూత్‌లో కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బీఎల్ఏలు ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఏడాది పొడవునా చురుకుగా పనిచేయాలని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. అలాగే చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి పని పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ, పార్టీ విజయానికి బూత్ స్థాయి వ్యవస్థే వెన్నెముక అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త తన బూత్‌ను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించాలని అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వమే కాంగ్రెస్ పార్టీ బలం అని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీకి మరింత ఆదరణ పెరిగేలా ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దాహేగాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతుగంటి భీమన్న, పెంచికలపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సముద్రాల రాజన్న మాట్లాడుతూ మండలాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. బూత్ స్థాయి కమిటీలను మరింత చురుకుగా మార్చి ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ లెవల్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

# పక్కాగా ఓటరు జాబితా.. జిల్లాలో 92.69 శాతం పూర్తయిన డిజిటలైజేషన్

**- తప్పుల్లేని జాబితా రూపకల్పనే లక్ష్యం**

**- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట జూలై 24:(విజన్ ఆంధ్ర) : జిల్లాలో ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ శరవేగంగా సాగుతోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితాను పారదర్శకమైన, తప్పుల్లేని ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా, డిజిటలైజేషన్ పురోగతిపై ఆయన పత్రిక ప్రకటనలో పలు అంశాలను వెల్లడించారు.

92.69 శాతం డిజిటలైజేషన్ పూర్తి

జిల్లా వ్యాప్తంగా సర్ ప్రక్రియ ఓటర్ల వివరాలను ఆన్‌లైన్ చేసే డిజిటలైజేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 10,08,252 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 9,34,581 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. అంటే దాదాపు 92.69 శాతం పని పూర్తయిందని, మిగిలిన 73,671 మంది ఓటర్ల డేటాను కూడా త్వరలోనే సిస్టమ్‌లో అప్‌లోడ్ చేస్తామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో బీఎల్వోలు ఓటరు జాబితాలో ప్రతి ఒక్కరి వివరాలు సరిగ్గా ఉండేలా చూసేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 1,205 పోలింగ్ కేంద్రాలకు గానూ,ప్రతి బీఎల్వో తమ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సరిచూస్తున్నారని, కొత్త ఓటర్ల నమోదుతో పాటు చనిపోయిన వారు, శాశ్వతంగా ఇళ్లు మారిన వారి వివరాలను ఒకటి కంటే ఎక్కువ చోటూ ఓటు ఉన్నవారిని ఎప్పటికప్పుడు గుర్తించి నమోదు చేస్తున్నారని వివరించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా ఓటరు కార్డుల్లో తప్పులు దొర్లకుండా, డూప్లికేట్ ఓట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. సాంకేతికతను ఉపయోగించుకుని ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నామని మొత్తం ఓటర్లు: 10,08,252, డిజిటలైజేషన్ అయిన వారు: 9,34,581, ఇంకా కావాల్సిన వారు: 73,671, డిజిటలైజేషన్ శాతం: 92.69 %, బీఎల్వోలు,పోలింగ్ బూతులు: 1,205 ఈ సందర్భంగా వెల్లడించారు.

# రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




గద్వాల జూలై 24 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో ఆరుతడి పంటలపై దృష్టి సారించేలా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం ఏకరూప దుస్తులు, వర్షపాతం, వ్యవసాయ పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాదు నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఆగస్టు 15లోగా అందించేలా నిబంధనల ప్రకారం కుట్టించాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో ఆయా జిల్లాల్లో పంటల సాగుపై సమీక్షించారు. ఈనెల 27వ తేదీ నుంచి 29 వరకు మండలాల వారీగా రైతులు సద్వినియోగం చేసుకునేలా విత్తన మేళాలను నిర్వహించాలని ఆదేశించారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసీ అనంతరం మాట్లాడారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో యూనిఫామ్స్ కుట్టిస్తున్నందున అవసరమైన సామాగ్రిని వారికి అందజేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్టిచ్చింగ్ ఉండాలని ఆదేశించారు. ఆయా మండలాల వారీగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య, వారికి కావాల్సిన ఏకరూప దుస్తుల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగు పెరిగేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కలిగించాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాల్లో భవిష్యత్తులో తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా శాఖలలోని వివిధ అంశాలకు సంబంధించి మండల, గ్రామస్థాయి యాక్షన్ ప్లాన్లను రూపొందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీఈవో విజయలక్ష్మి, డిపిఓ శ్రీకాంత్, డిఆర్డిఓ ముషాహిదా బేగం, డిఏఓ వీరప్ప, సిపిఓ పాపయ్య, డిడబ్ల్యుఓ సునంద, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్: యూనిఫాంల కుట్టింపు వేగవంతం చేయాలి

**- కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి జూలై 24( విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ పాఠశాలలు మరియు కేజీబీవీ విద్యార్థులకు యూనిఫాంల కుట్టింపు పనులను వేగవంతం చేసి, ఆగస్టు 15 నాటికి అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మహిళా సంఘాల (ఎస్ఎస్జి) ద్వారా కుట్టిస్తున్న యూనిఫాంల నాణ్యతను ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో సుమారు 89,584 ఎకరాల్లో వరి సాగు తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గేలా విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో ఎక్స్టెన్షన్ అధికారులకు 5 వేల ఎకరాల ప్రత్యామ్నాయ పంటల సాగు లక్ష్యాన్ని నిర్దేశించి కార్యాచరణ చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డీఆర్‌డీఓ నరసింహులు, వ్యవసాయ అధికారి గోవినాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎక్కడి చెత్త అక్కన్నే.. గ్రామ ప్రజల ప్రాణాలకు రక్షణ ఏది

**- అయ్యా గ్రామ సర్పంచ్ ఎక్కడ**



అయిజ జూలై 24 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఏక్లాస్ పురం గ్రామంలో ఎక్కడ చెత్త అక్కన్నే కుప్పలుగా పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసే గ్రామపంచాయతీ సర్పంచ్ గాని సెక్రెటరీ గాని నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు గ్రామ ప్రజలకు ప్రబలుతున్నాయి. అయ్యా సర్పంచ్ గారు గ్రామంలో చెత్తను మురుగు కాల్వలను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ చల్లించి గ్రామమును శుభ్రంగా ఉంచవలనని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా అటవీ శాఖ అధికారిగా రేవంత్ చంద్ర



గద్వాల జూలై 24 (విజన్ ఆంధ్ర బ్యూరో) : నాగర్ కర్నూల్ జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్రకు వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో శుక్రవారం గద్వాలలోని అటవీ శాఖ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది డిఎఫ్ఓకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు జిల్లాల్లో అటవీ సంరక్షణ, వనమహోత్సవం కార్యక్రమాల అమలు, మొక్కల పెంపకం, సంరక్షణ, అటవీ భూముల పరిరక్షణ, అటవీ అగ్నిప్రమాదాల నివారణ, వన్యప్రాణుల సంరక్షణ తదితర కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ అదనపు బాధ్యతలతో అటవీ శాఖ పనులు మరింత సమన్వయంతో, సమర్థవంతంగా నిర్వహించబడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# రెండు గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు...

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 24( విజన్ ఆంధ్ర) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఆర్థిక, పాలనాపరమైన అక్రమాలు వెలుగుచూడటంతో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 1. బెజ్జూర్ జీపీ (కార్యదర్శి: శ్రీ ఎం. వైకుంఠం): రికార్డుల్లో ఉన్న లైట్లు క్షేత్రస్థాయిలో లేకపోవడం, స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడం, నిబంధనలకు విరుద్ధంగా బిల్లులు డ్రా చేయడం, అసంపూర్తి పనులకు నిధులు విడుదల చేయడం వంటి లోపాలు గుర్తించారు. 2. రవీంద్రనగర్-I జీపీ (మాజీ కార్యదర్శి: శ్రీ ఎల్. విజయ్): అధిక ధరలకు లైట్లు కొనుగోలు, 15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు, సరఫరాదారులకు కాకుండా వ్యక్తికి నేరుగా నగదు చెల్లించడం వంటి అక్రమాలు వెలుగుచూశాయి. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం వీరిపై ఎందుకు క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదో 3 రోజుల్లోగా లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని, లేనిచో నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పశువులు ప్రమాదాలకు కారణం కావద్దు

**- నగర పాలక సంస్థ కమిషనర్ జి. అన్వేష్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 24,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలోని కొంతమంది పశువుల యజమానులు తమకు చెందిన ఆవులు, గేదెలను పట్టణ పరిధిలో విచ్చలవిడిగా వదిలివేయడం వల్ల అవి ప్రధాన రహదారులు, పురవీధుల్లో సంచరిస్తూ పాదచారులకు మరియు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించడమే కాకుండా, ప్రమాదాలకు కారణమై గాయాలపాలయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, పశువులు ప్రమాదాలకు కారణం కావద్దని మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ జి. అన్వేష్ అన్నారు. పశువుల యజమానులు తమకు చెందిన ఆవులు, గేదెలను ఏడు రోజులలోపు తప్పనిసరిగా తమ స్వంత ఇంటి ఆవరణలో లేదా తగిన సురక్షిత ప్రదేశంలో ఉంచుకోవాలన్నారు.నిర్దేశించిన 7 రోజుల గడువు అనంతరం కూడా పశువులను పట్టణంలోని రహదారులు, పురవీధుల్లో విచ్చలవిడిగా వదిలినట్లయితే, అట్టి పశువులను మంచిర్యాల నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పట్టుకొని, గోశాలలకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి బాధ్యత పశువుల యజమానులదే అని తెలిపారు.పశువుల యజమానులు ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి, నగరంలో ప్రజల భద్రతకు మరియు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు.

# వెంకట సాయి నగర్ కాలనీ బాక్స్ కల్వర్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, జులై 24 (విజన్ ఆంధ్ర ) : రామంతపూర్ భగాయత్ పరిధిలోని వెంకట సాయి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన బాక్స్ కల్వర్ట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన కమిటీ సభ్యులు, గౌరవ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వెంకట సాయి నగర్ కాలనీ అభివృద్ధికి తను పూర్తి సహకారం అందిస్తానని వారు అన్నారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, కొన్ని వీధుల్లో డ్రైనేజీ లైన్ల పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, అవసరమైన నిధులను మంజూరు చేయించి అన్ని అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, ఎండి జాంగీర్, నాయకులు, డాక్టర్ బి వి చారి ,కాలనీ అధ్యక్షుడు ఎ. విజయేందర్ రెడ్డి, సర్వ సత్తయ్య యాదవ్, రమేష్ గౌడ్, ఎం. రవికుమార్, సంజీవ్, శివశంకర్, ఆర్. గోవింద్, జి. అశోక్, సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, కే. నవీన్ కుమార్, భూపతి నరసింహ గౌడ్, విద్యాసాగర్, రామకృష్ణ, వి. శివకుమార్, ఎం. ఐలేష్ యాదవ్, బి. చలపతిరావు, బి. రాములు గౌడ్, ఎం. రమేష్ యాదవ్, , రమేష్ శెట్టి, హరీష్, వేణుగోపాల్ రెడ్డి, సోమేష్, రాములు ,స్వామి , నరేష్, తదితరులు పాల్గొన్నారు

# “ఆఖరి మజిలీ ‘ సందేశాత్మక నాటకం ప్రదర్శన



హైదరాబాద్ జూలై 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : నాటకం ద్వారా ప్రేక్షకుడికి వినోదాన్ని, మంచి సందేశాన్ని అందిస్తూ, ఆనందాన్ని పంచుతున్న ప్రముఖ సంస్కృతిక సంస్థ “రసరంజని‘ హైదరాబాద్ ఆధ్వర్యంలో ‘శ్రీ కృష్ణ తెలుగు థియేటర్ ఆర్ట్స్‘, ఢిల్లీ సమర్పణలో అద్భుతంగా ప్రదర్శించిన “ఆఖరి మజిలీ ‘ సందేశాత్మక నాటకానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రఖ్యాత రంగస్థల నిపుణులు కీర్తిశేషులు గరిమెళ్ళ రామమూర్తి 90వ జయంతి వేడుకలలో భాగంగా గురువారం సాయంత్రం రచయిత రావి నాగేశ్వర రావు రచించిన, ద్వాదశి వెంకట చంద్రశేఖర్ దర్శకత్వం వహించి, ప్రధాన పాత్రలో నటించిన ఈ “ఆఖరి మజిలీ“ నాటకాన్ని రవీంద్రభారతి మెయిన్ హాల్ సైఫాబాద్, హైదరాబాద్ వేదికగా ప్రదర్శించి అలరించి అందరి ప్రశంశలను అందుకున్నారు. ఈ నాటకం కుటుంబ బంధాలు, జీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకులు, ఒక వ్యక్తి తన జీవితపు చివరి దశకు (చివరి మజిలీ) చేరుకునే క్రమంలో ఎదుర్కొనే మానసిక ఘర్షణల చుట్టూ తిరుగుతుంది. సమాజంలో మారుతున్న మనుషుల ప్రవర్తన, వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పట్ల పిల్లల బాధ్యతారహిత్యం ఆత్మీయ బంధాల విలువను ఈ కథలో పాత్రలు కళ్లకు కట్టినట్టుగా చూపించారు. ఈసందర్భగంగా ముక్తేవి ప్రకాశరావు రంగస్థల, టి.వి. నటులు, దర్శకులు, లైటింగ్ డిజైనర్ కి రంగస్థల పురస్కార ప్రదానం కార్యక్రమ నిర్వాహకులు చేశారు.

# భవ్య టాలెంట్ స్కూల్‌లో ఉచిత నేత్ర , దంత వైద్య శిబిరానికి విశేష స్పందన...!



శేరిలింగంపల్లి: జూలై 24 : (విజన్ ఆంధ్ర) : మియాపూర్‌లోని అల్విన్ కాలనీలో ఉన్న భవ్య టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో, ఎలైట్ ఐ హాస్పిటల్ , విజయ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్స్, మదీనగూడ సంయుక్త సహకారంతో శుక్రవారం శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉచిత నేత్ర మరియు దంత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 200 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత నేత్ర, దంత పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎన్. ఎస్. రావు, ప్రధానోపాధ్యాయురాలు పుష్ప సరిత, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొని శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎన్. ఎస్. రావు మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులో కూడా నిర్వహించేందుకు భవ్య టాలెంట్ స్కూల్ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వీరపట్నం జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 24 (విజన్ ఆంధ్ర): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శంషాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్ పటేల్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.11,000 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆశయంతోనని, కానీ ప్రభుత్వాలు మారినా విద్యార్థుల సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పథకాల కంటే విద్యార్థుల విద్యకు ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు, అవి విద్యార్థుల రాజ్యాంగబద్ధమైన హక్కుఅని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ రాజకీయ స్వార్థాల కోసం వారి జీవితాలతో చెలగాటం ఆడితే ఏబీవీపీ చూస్తూ ఊరుకోదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్రపల్లి మహేందర్ ఢిల్లీ భాను వనవాసి స్టేట్ కో కన్వీనర్ నునావత్ రాజేష్ కందుకూరు నగర కార్యదర్శి వినయ్, మణికుమార్ ఆకాష్, విశ్వనాథ్, మహేష్ పలువురు విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు

- ఎల్‌నినో దృష్ట్యా రైతులు పంట మార్పిడి చేపట్టాలి
- కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 24 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా రైతులు పంట మార్పిడిని ప్రోత్సహించడం – అందుకు సరిపడ విత్తనాలు, ఎరువులు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ, గురుకులాలు, మోడల్ స్కూళ్ళలో చదువుకుంటున్న విద్యార్థులకు ఆగస్టు 15 లోగా కొత్త ఏకరూప దుస్తులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పి.డి. డీఆర్డిఒ ను ఆదేశించారు. శుక్రవారం విద్యార్థుల ఏకరూప దుస్తుల అందజేత పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వివరిస్తూ ఈసారి విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా లెట్ బ్లూ షర్ట్, డార్క్ బ్లూ ప్యాంట్ తో కూడిన ఒక్కొక్కరికి రెండు జతల ఏకరూప దుస్తులు అందజేయడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా టిజికో/మఫత్ లాల్ ద్వారా మండలాలకు బట్ట అందజేయడం జరుగుతుందని తెలిపారు. నాణ్యమైన దుస్తులు కుట్టడానికి ఇప్పటికే మాస్టర్ టైలర్ ల ద్వారా గుడ్డ కత్తిరించడం, కుట్టడం పై స్వయం సహాయక సంఘాల టైలర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, సకాలంలో నాణ్యమైన దుస్తులు కుట్టించి ప్రతి విద్యార్థికి అందజేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని 512 పాఠశాలల్లో 38653 విద్యార్థులు, 15 కేజీబీవీల్లో 4531 మంది విద్యార్థులు, 3 మోడల్ స్కూళ్లకు 1919 విద్యార్థులు, గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు ఇవ్వడానికి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో శిక్షణ పొందిన 358 స్వయం సహాయక సంఘాల టైలర్లను గుర్తించడం జరిగిందని, మండలాలకు ఇప్పటి వరకు వచ్చిన గుడ్డను ఎప్పటికప్పుడు విభజించి దుస్తులు కుట్టేందుకు టైలర్లకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఆగస్ట్ 15 లోగా ప్రతి విద్యార్థికి ఒక జత ఏకరూప దుస్తులు, ఆగస్టు 25 లోగా రెండవ జత అందజేసే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఆర్డిఒ ను ఆదేశించారు. వ్యవసాయ శాఖ సమీక్షను పురస్కరించుకొని కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు కురిసిన వర్షాలు, సమస్యాత్మక గ్రామాలు, ఇప్పటి వరకు జరిగిన సాగు విస్తీర్ణం పై వ్యవసాయ అధికారికి దిశా నిర్దేశం చేశారు. ఈసారి ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పండించాల్సిన పంటల పై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంట వారిగా సరైన ప్రణాళిక వేసుకోవాలని అందుకు తగ్గట్టు విత్తనాలు, ఎరువులు అందజేయాలని సూచించారు. కందులు, నువ్వులు, వేరుసెనగ వంటి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో కూరగాయల సాగు సైతం పెంచే విధంగా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యానవన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుండి స్పెషల్ చీఫ్ సెక్రటరీ గ్రామీణాభివృద్ధి శాఖ దానకిషోర్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దివ్య దేవరాజ్, వనపర్తి జిల్లా నుండి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్, ఇంచార్జి జిల్లా విద్యా శాఖ అధికారి యాదయ్య, పి.డి. డీఆర్డిఒ ఉమాదేవి, వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు, ఉద్యానవన అధికారి విజయభాస్కర్, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ దొరికింది... బాధితుల ముఖాల్లో నవ్వు పూసింది!

- 65 లక్షల విలువైన 236 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేత
- ఈ ఏడాది ఇప్పటివరకు 500 ఫోన్ల రికవరీ జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 24 (విజన్ ఆంధ్ర) : కష్టపడి సంపాదించిన ఆస్తిని, విలువైన సమాచారాన్ని తిరిగి బాధితులకు అందించడం కేవలం పోలీసుల బాధ్యతే కాదని... ప్రజల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టే ముఖ్యాంశమని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన సీఈఐఆర్ పోర్టల్‌ను సమర్థంగా వినియోగించి, వనపర్తి జిల్లా పోలీసులు వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న, చోరీకి గురైన 65 లక్షల విలువైన 236 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని శుక్రవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ‘మొబైల్ ఫోన్ రికవరీ మేళా‘లో ఎస్పీ పాల్గొని మాట్లాడారు.

3 ప్రత్యేక బృందాలు... ఆరు రాష్ట్రాల్లో గాలింపు

మొబైల్ ఫోన్ల రికవరీ కోసం వనపర్తి సీసీఎస్ సీఐ పవార్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కొత్తకోట, వనపర్తి, ఆత్మకూరు సర్కిళ్ల పరిధిలో 10 మంది అధికారులతో 3 ప్రత్యేక రికవరీ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు నెల రోజుల వ్యవధిలో తీవ్రంగా శ్రమించి, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఫోన్లను రికవరీ చేశాయి.

రాష్ట్రాల వారీగా స్వాధీనం చేసుకున్న ఫోన్ల వివరాలు

తెలంగాణ: 196
ఆంధ్రప్రదేశ్: 15
మహారాష్ట్ర: 09
కర్ణాటక: 08
మధ్యప్రదేశ్: 06
కేరళ: 02

“ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 500 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశాం. ఈ రికవరీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.“

ఫోన్ పోతే ఏం చేయాలి?

ఎస్పీ సూచనలు

ఫోన్ పోయినా లేదా దొంగతనానికి గురైనా తక్షణమే ఎవఅఠీ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో గానీ లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో గానీ ఫిర్యాదు చేసి ఫోన్ బ్లాక్ చేయించాలి. రూపాయి చలానా అవసరం లేదు: మీసేవ సెంటర్లలో ఎలాంటి రుసుము లేదా చలాన్లు కట్టాల్సిన అవసరం లేకుండానే పోలీసులు ఫిర్యాదు స్వీకరిస్తారు.

సెకండ్ హ్యాండ్ ఫోన్ల కొనుగోలులో జాగ్రత్త

రసీదు లేకుండా పాత ఫోన్లు కొనుగోలు చేయవద్దు. దొంగిలించిన ఫోన్ అని తెలిసి కొనుగోలు చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. సామాన్యులకే ఫ్రెండ్లీ పోలీస్: నేరాలకు పాల్పడేవారికి, అసాంఘిక శక్తులకు ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు.

పోలీసు సిబ్బందికి రివార్డులు... బాధితుల కృతజ్ఞతలు

పోగొట్టుకున్న ఫోన్లు మళ్లీ దొరుకుతాయని అనుకోలేదని, టెక్నాలజీ సాయంతో ఫోన్లను రికవరీ చేసి ఇచ్చినందుకు బాధితులు ఎస్పీకి, పోలీసు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేవలం నెల రోజుల్లోనే పెద్ద ఎత్తున ఫోన్లు రికవరీ చేసి ప్రతిభ చూపిన సీసీఎస్ సీఐ పవార్ అశోక్ కుమార్, ఎస్సై రామరాజు, ఏఎస్సై తిరుపతిరెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు రాజగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, బాలయ్య, రాఘవేందర్, కానిస్టేబుళ్లు స్వామి, మురళీకృష్ణ, సమరసింహారెడ్డి, మురళి, సత్యనారాయణ, భూపాల్‌లకు ఎస్పీ క్యాష్ రివార్డులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ గిరిబాబు, డిసిఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్, ఎస్‌బీ సీఐ నరేష్, వనపర్తి సీఐ సుగంధర రత్నం, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు


- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 24,(విజన్ ఆంధ్ర ) : సూక్ష్మ ఆహార తయారీ రంగంలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం, గ్రామీణ మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువ పారిశ్రామికవేత్తలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార తయారీ సంస్థల ఫార్మలైజేషన్ పథకం కింద పెండింగ్‌లో ఉన్న బ్యాంకు దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిఎంఎఫ్ఎంఈ సింగిల్ విండో డ్రైవ్ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి అవకాశాలను విస్తృతంగా పెంపొందించడంలో పిఎంఎఫ్ఎంఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులకు విలువను జోడించి, నాణ్యమైన ఆహార ఉత్పత్తులుగా మార్కెట్ లోకి తీసుకురావడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం సిద్ధం చేసిన ప్రతి పిఎంఎఫ్ఎంఈ దరఖాస్తుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను సంబంధిత బ్యాంకులకు పూర్తి స్థాయిలో సమర్పించి, ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా పరిశీలన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకు మేనేజర్లు ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, రుణాలు సకాలంలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పథకం క్రింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రుణాలు అందించి, యూనిట్ల స్థాపన ప్రక్రియను వేగవంతం చేయాలని, బ్యాంకులు, సెర్ప్, పరిశ్రమల శాఖ, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని, లబ్ధిదారులకు ఎదురయ్యే ప్రతి సమస్యను సింగిల్ విండో విధానంలో పరిష్కరించి, పథకం అమలులో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఆహార ప్రాసెసింగ్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, స్థానికంగా లభించే వ్యవసాయ ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం, గ్రామీణ యువతకు ఉపాధి, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి అర్హుడైన లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు. అనంతరం బ్యాంకుల వారీగా జిల్లా స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి డి.అంజయ్య, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారులు, వివిధ బ్యాంకుల జిల్లా సమన్వయ అధికారులు, శాఖల మేనేజర్లు, సెర్ప్ ఎ పి ఎం లు, సి సి లు, మెప్మా సిబ్బంది, పిఎంఎఫ్ఎంఈ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెబ్బేరు సంతలో రూ.10.82 కోట్ల అక్రమాలు!

- టెండర్ లేకుండానే కోట్ల రూపాయల వసూళ్లు
- కలెక్టర్‌కు సీపీఎం వినతిపత్రం..
- బాధ్యులపై చర్యలకు డిమాండ్



వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 24 (విజన్ ఆంధ్ర) : పెబ్బేరు వారాంతపు సంతలో జరుగుతున్న భారీ అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుల నుంచి డబ్బులు రికవరీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ... పెబ్బేరు పురపాలక సంఘం పరిధిలో 2025 జనవరి నుంచి ఇప్పటివరకు ఎలాంటి టెండర్ లేకపోయినా కొంతమంది కాంట్రాక్టర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీ పేరుతో నకిలీ రసీదులు ముద్రించి, అధికారులతో సంబంధం లేకుండానే సంతలో యథేచ్ఛగా డబ్బులు దండుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతి శనివారం జరిగే సంతలో ఒకే రోజు రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు.

రూ.5.50 కోట్ల పురపాలక నిధులు పక్కదారి

గడిచిన ఏడాదిన్నర కాలంలో సంత ద్వారా సుమారు రూ.10 కోట్ల 82 లక్షలు వసూలు చేశారని, అందులో పురపాలక సంఘానికి జమ కావలసిన రూ.5.50 కోట్ల నిధులను జమ చేయకుండా పక్కదారి పట్టించారని పుట్ట ఆంజనేయులు ధ్వజమెత్తారు. అధికారుల కంటిముందే కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్నా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.

సొమ్ము రికవరీ చేసే వరకు పోరాటం

సంత పేరుతో కోట్ల రూపాయలు కొల్లగొట్టిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుని, పక్కదారి పట్టిన సొమ్ము మొత్తాన్ని రికవరీ చేసే వరకు సీపీఎం ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజాధనాన్ని కాపాడేందుకు కలిసివచ్చే వారందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మండ్ల రాజు, జిల్లా కమిటీ సభ్యులు పరమేశ్వర చారి, మాజీ ఎంపీటీసీ జి. బాలయ్య, నాయకులు ఊసన్న, మన్యం తదితరులు పాల్గొన్నారు.

## గిఫ్ట్ సిటీలో కొత్త కార్యాలయం ప్రారంభించిన యాక్సిస్ ట్రస్టీ



హైదరాబాద్, జూలై 24 (విజన్ ఆంధ్ర) : భారత్‌లోని ప్రముఖ ట్రస్టీ, ఫిడ్యూషరీ సేవల సంస్థ యాక్సిస్ ట్రస్టీ సర్వీసెస్ లిమిటెడ్(ఏటీఎస్ఎల్) గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో కొత్త కార్యాలయాన్ని ఐఎఫ్ఎస్సీఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రదీప్ రామకృష్ణ చేతులమీదుగా ప్రారంభించినట్లు ఏటీఎస్ఎల్ చైర్మన్ బిపిన్ సరాఫ్, ఎండీ, సీఈఓ రాహుల్ చౌదరి లు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యాలయాన్ని గిఫ్ట్ సిటీలోని ఆర్థిక సంస్థలు, ఫండ్ మేనేజర్లు, పెట్టుబడిదారులకు ట్రస్టీ, ఏజెన్సీ, ఫిడ్యూషరీ సేవలను మరింత సమర్థవంతంగా అందించడంతో పాటు, క్రాస్-బోర్డర్ ఫైనాన్షియల్ స్ట్రక్చర్లు, ఏఐఎఫ్ లు, సెక్యూరిటీ ట్రస్టీ, ఎస్క్రో సేవలకు మద్దతు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రదీప్ రామకృష్ణన్ ముఖ్యోపన్యాసం చేయగా, గిఫ్ట్ సిటీ వృద్ధికి ఈ విస్తరణ కీలకమని వారు పేర్కొన్నారు.

# భారత రక్షణ రంగానికి అత్యాధునిక మానవరహిత వైమానిక వ్యవస్థలు...

**ఇన్‌ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్, ఏరో సొల్యూషన్స్ యూఏవీ సంస్థల సంయుక్త వెంచర్**




ఫార్న్‌బరో (/యునైటెడ్ కింగ్‌డమ్), జూలై 20: భారత రక్షణ, అంతర్గత భద్రత రంగాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన ఇన్‌ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ మిటెడ్ మరియు ఏరో సొల్యూషన్స్ యూఏవీ మిటెడ్ సంస్థలు సంయుక్త వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా భారత మార్కెట్‌కు అత్యాధునిక మానవరహిత వైమానిక వ్యవస్థలు, శత్రు డ్రోన్‌లను గుర్తించి అడ్డుకునే కౌంటర్-డ్రోన్ సాంకేతికతలను అందించనున్నారు.
భారతదేశంలో రక్షణ, సరిహద్దు భద్రత, అంతర్గత భద్రత అవసరాలు రోజురోజుకూ విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ సంయుక్త వెంచర్ కీలక పాత్ర పోషించనుంది. ఇన్‌ఫోర్టెకార్ప్ సంస్థకు ఉన్న రక్షణ రంగ వ్యాపార అభివృద్ధి, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, మార్కెట్ అనుభవానికి, ఏరో సొల్యూషన్స్ యూఏవీ సంస్థకు ఉన్న అత్యాధునిక డ్రోన్ సాంకేతికత తోడవడంతో భారత రక్షణ రంగానికి ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రానుంది.

**'వెనమ్ ఇంటర్‌సెప్టర్' డ్రోన్ ప్రత్యేక ఆకర్షణ**

ఈ సంయుక్త వెంచర్ ద్వారా భారతదేశానికి లి'వెనమ్ ఇంటర్‌సెప్టర్ యూఏవీ' అనే ప్రత్యేక కౌంటర్-డ్రోన్ వ్యవస్థను పరిచయం చేయనున్నారు. శత్రు లేదా అనుమతి లేని డ్రోన్‌లను అత్యంత వేగంగా గుర్తించి, వాటిని వెంబడించి, నిర్వీర్యం చేయడానికి ఈ వ్యవస్థను ప్రత్యేకంగా రూపొందించారు. సైనిక స్థావరాలు, విమానాశ్రయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, కీలక జాతీయ మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలు వంటి అత్యంత భద్రత అవసరమైన ప్రాంతాల రక్షణలో ఇది కీలక పాత్ర పోషించనుంది.

**వివిధ అవసరాలకు డ్రోన్ పరిష్కారాలు**

వెనమ్ ఇంటర్‌సెప్టర్‌తో పాటు నిఘా, సమాచార సేకరణ, సరిహద్దు మరియు తీర ప్రాంత భద్రత, సముద్ర పర్యవేక్షణ, వ్యూహాత్మక రక్షణ కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల తనిఖీలు, విపత్తు నిర్వహణ, సహాయక చర్యలు, పర్యావరణ పర్యవేక్షణ వంటి అనేక రంగాలకు అనువైన ఆధునిక మానవరహిత వైమానిక వ్యవస్థలను కూడా ఈ సంయుక్త వెంచర్ అందించనుంది.

**ఆత్మనిర్భర్ భారత్‌కు బలం**

ఈ భాగస్వామ్యం ద్వారా భారతదేశంలోనే సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, స్థానిక పరిశ్రమలతో భాగస్వామ్యాలు, తయారీ, వ్యవస్థల సమీకరణ, శిక్షణ, నిర్వహణ, మరమ్మతులు, విడిభాగాల సరఫరా వంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లి'ఆత్మనిర్భర్ భారత్'లి కార్యక్రమానికి బలం చేకూరడంతో పాటు భారత రక్షణ రంగంలో స్వదేశీ సామర్థ్యాలు మరింత పెరుగుతాయని సంస్థలు వెల్లడించాయి. ఇన్‌ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకులు లిరాజు కీర్చిపల్లిలి, లినీల చరణ్‌లి మాట్లాడుతూ, భారతదేశానికి అత్యాధునిక మానవరహిత వైమానిక వ్యవస్థలు, కౌంటర్-డ్రోన్ సాంకేతికతలను అందించేందుకు ఏరో సొల్యూషన్స్ యూఏవీతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక పరిశ్రమలతో కలిసి పనిచేస్తూ సాంకేతిక ఆవిష్కరణలు, స్వదేశీ సామర్థ్యాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఏరో సొల్యూషన్స్ యూఏవీ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి లిస్టీవర్ట్ క్లిఫోర్డ్‌లి మాట్లాడుతూ, ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యంత కీలకమైన రక్షణ మార్కెట్లలో భారత్ ఒకటని పేర్కొన్నారు. ఈ సంయుక్త వెంచర్ ద్వారా వెనమ్ ఇంటర్‌సెప్టర్‌తో పాటు తమ సంస్థ అభివృద్ధి చేసిన ఆధునిక మానవరహిత వ్యవస్థలను భారతదేశానికి అందించనున్నామని, దేశ రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దీర్ఘకాలిక పారిశ్రామిక, సాంకేతిక భాగస్వామ్యాలను నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# చదువుకొనుడు ఏమో గాని

# తల్లిదండ్రుల ప్రేమకు దూరమైతున్న పిల్లలు...

**- చదువు పేరుతో బాల్యాన్ని తాకట్టు పెడుతున్నామా?**

**- ఆదివారం కోసం 6 రోజులు లెక్కపెట్టుకుంటున్న పసి మొగ్గలు...**




**ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జూలై 24 (విజన్ ఆంధ్ర)**

రాత్రి 9 గంటలు. హాస్టల్ గదిలో లైట్లు ఆరిపోయాయి. అందరూ నిద్రపోతున్నారు. కానీ మూలన ఉన్న బెడ్ మీద 8 ఏళ్ల విద్యార్థి కళ్ల నుంచి నీళ్లు ఆగడం లేదు. దిండులో ముఖం పెట్టుకుని "అమ్మా... నాకు జ్వరం వచ్చింది... ఒక్కసారి నువ్వు నా నుదుటికి చెయ్యి పెట్టు" అని గుసగుసలాడుతున్నా మాటలు. పక్కన ఓదార్చడానికి ఎవరూ లేరు.

ఇది సినిమా సీన్ కాదు అన్నా. ఇది మన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ లలో జరుగుతున్న పసి మొగ్గల బాల్యం...



రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లలో ప్రతిరోజు జరుగుతున్న నిజం. హాస్టల్ అంటే చదువుకోవడానికి ఒక చోటు. కానీ ఇప్పుడు అదే పిల్లలకు "బంధీ జైలు" లా మారింది.

ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు రూల్, రూల్, రూల్. అమ్మతో గొడవ, నాన్నతో సరదా, తాత కథలు, అమ్మమ్మ ముద్ద... ఇవేవీ లేకుండా పెరుగుతున్నారు. తల్లిదండ్రుల ప్రేమ అంటే ఏంటో తెలియకుండానే 10వ తరగతికి వచ్చేస్తున్నారు. "ప్రేమ" అనే పదానికి అర్థం పుస్తకంలోనే చదువుతున్నారు కానీ, ఇంట్లో అనుభవించడం లేదు.

**"చదువు కోసం బాల్యాన్ని అమ్మేస్తున్నామా?"**

పేదరికం, మంచి చదువు కావాలనే ఆశతో తల్లిదండ్రులు 3వ, 4వ తరగతి పిల్లలనే హాస్టళ్లలో చేర్పిస్తున్నారు. "మా బిడ్డ ఐఏఎస్ అవ్వాలి, డాక్టర్ అవ్వాలి" అనే కలతో ఇంటి నుంచి పంపిస్తున్నారు. కానీ ఆ కల మధ్య పిల్లలు కోల్పోతున్నది ఎంతో ఉంది. ఇంట్లో అమ్మ చేతి ముద్ద, నాన్న చెప్పే కథలు, అన్నతో ఆటలు... ఇవన్నీ ఇప్పుడు జ్ఞాపకాలు మాత్రమే. ఇక్కడ ఉదయం 5 గంటలకు లేవడం, తన బట్టలు తానే ఉతుక్కోవడం, లైన్ లో నిలబడి అన్నం తినడం, రాత్రి ఒంటరిగా భయపడుతూ పడుకోవడం. చేతికి మట్టి అంటకుండా పెరగాల్సిన పిల్లలు, ఇక్కడ తమ పని తామే చేసుకుంటూ "పెద్దవాళ్లు" అయిపోతున్నారు.

**"ఆదివారం అంటే పండగ"**

హాస్టల్ విద్యార్థులకు వారంలో 7 రోజులు ఉంటాయి. కానీ వాళ్లకు కనిపించేది ఒక్కటే రోజు ఆదివారం... శనివారం రాత్రి నుంచే "రేపు అమ్మ వస్తుందా?" "నాన్న వస్తాడా?" అని ఒకరితో ఒకరు మాట్లాడుకుంటారు. తల్లిదండ్రులు వచ్చిన రోజు హాస్టల్ గేటు దగ్గర పిల్లల సందడి చూడాల్సిందే. గంటసేపు కలిసి, మళ్లీ "వచ్చే వారం వస్తా నాన్న" అని చెప్పి వెళ్లిపోతుంటే ఆ పసి కళ్లలోని బాధ చూస్తే గుండె తరుక్కుపోతుంది. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు రాలేని పరిస్థితి లో ఆ హాస్టల్ గెట్ పట్టుకొని ఎదురు చూస్తూ కంటతడి పెడుతుంటే ఎవరైనా కన్నీళ్లు పెట్టాల్సిందే...

పుట్టినరోజు వచ్చినా ఇంట్లో లేదు. కేక్ కోసి స్నేహితులు "హ్యాపీ బర్త్ డే" అంటారు. కానీ అమ్మ కౌగిలి, నాన్న ఇచ్చే గిఫ్ట్ ఉండదు కదా.

**అన్నిటికంటే బాధాకరం ఏంటంటే...**

ఆదివారం తల్లిదండ్రులు వచ్చినా 1 గంటలో "సార్ సెలవు అయిపోయింది" అంటూ మళ్లీ హాస్టల్ లోపలికి పంపేస్తున్నారు. ఆ ఒక్క గంటలో బంధం ఎలా పెరుగుతుంది? పుట్టినరోజు, పండగలు అన్నీ హాస్టల్లోనే. కేక్ కట్ చేస్తారు కానీ అమ్మ కౌగిలి ఉండదు. కొత్త బట్టలు ఇస్తారు కానీ నాన్న ఆశీర్వాదం ఉండదు అంటూ ఆదివారం నాడు వచ్చిన అమ్మ లతో వారి బాధను పంచుకుంటున్నారు.

ఇక్కడ అన్నం బాగుంటుంది. కానీ నువ్వు పెట్టిన ముద్దలా ఉండదు.

రాత్రి నాకు భయం వేస్తుంది. నువ్వు దగ్గరికి వచ్చి కథ చెప్పితే బాగుంటుంది అంటూ చెప్పి, మళ్ళీ ఆదివారం త్వరగా రా అమ్మ... అంటూ కన్నీళ్ల తో పలుకుతున్న మాటలు వింటుంటే గుండె తరుక్కు పోతుంది.

**"ఇక్కడ మాకు ఎవరూ లేరు సార్"**

"సార్ రాత్రి కలలో అమ్మ కనిపించింది. ఉదయం లేచేసరికి లేదు" అంటూ విద్యార్థులు కన్నీరు పెట్టుకోవడం, "జ్వరం వచ్చినా ఇక్కడ మమ్మల్ని ఎవరూ దగ్గరికి తీసుకోరు. ఇంట్లో అయితే అమ్మ తలకు తడి గుడ్డ పెట్టేది" అని విద్యార్థులు బాధతో చెప్తున్న సందర్భాలు చాలా ఉన్నాయి. హాస్టల్ అంటే కేవలం భోజనం, వసతి కాదు. అది పిల్లల రెండో ఇల్లు కావాలి. కానీ చాలా చోట్ల సిబ్బంది కొరత, నిర్లక్ష్యం వల్ల పిల్లలు మానసికంగా ఒంటరిగా ఫీల్ అవుతున్నారు.

**తల్లిదండ్రుల ఆవేదన: "తప్పనిసరి పరిస్థితి"**

"మాకు ఇష్టమై పంపడం లేదు సార్. పొలం పనులు, ఆర్థిక ఇబ్బందులు. ఇంట్లో ఉంచితే సరిగ్గా చదివించలేం. అందుకే కడుపు కోతతో పంపిస్తున్నాం" అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకుంటూ చెప్తుంటే ప్రతీ ఒక్కరూ చలించి పోవాల్సిందే..
"చదువుకొనుడు ఏమో గానీ... మా బిడ్డ ప్రేమకు దూరం కాకూడదు" అని చెప్పే వారి మాటలు ఎవరి గుండెనైనా కదిలిస్తాయి.

నిపుణులు ఏం చెబుతున్నారు?
బాల మనస్తత్వ నిపుణులు హెచ్చరిస్తున్నారు. "10 నుండి 15 ఏళ్ల లోపు పిల్లలకు తల్లిదండ్రుల సాన్నిహిత్యం చాలా అవసరం. ఈ వయసులో దూరం చేస్తే వాళ్లలో భయం, డిప్రెషన్, చదువుపై ఆసక్తి తగ్గడం లాంటి సమస్యలు వస్తాయి. చదువు ముఖ్యమే కానీ, బాల్యాన్ని చంపి కాదు" అని అంటున్నారు.

**వాళ్లకు కావాల్సింది చదువు కాదు... ప్రేమ**

హాస్టల్ లో ఉన్న పిల్లలకు కావాల్సింది ఫ్యాన్సీ ఫుడ్ కాదు, కొత్త బట్టలు కాదు. వాళ్ల చిన్న గుండెలకు కావాల్సింది 4 విషయాలే...
ప్రేమ:

**"అమ్మ ఫోన్ చేసింది" అనే ఒక్క మాట చాలు**

వారానికి కనీసం 2 సార్లు తల్లిదండ్రులు ఫోన్ చేసి మాట్లాడాలి. "అన్నం తిన్నావా నాన్న? హోం వర్క్ చేస్తున్నావా?" అనే ఒక్క ప్రశ్న చాలు. హాస్టల్ మొత్తంలో "నా అమ్మ ఫోన్ చేసింది" అని గర్వంగా చెప్పుకుంటారు. ఆ 5 నిమిషాల మాటలు వాళ్లకు ఒక వారం ధైర్యం ఇస్తాయి.

**భరోసా:**

"నువ్వు ఒంటరిగా లేవురా" రాత్రి జ్వరం వచ్చినా, స్కూల్లో టీచర్ తిట్టినా, స్నేహితులతో గొడవైనా... "ఏమైంది నాన్న?" అని అడిగే ఒక గొంతు కావాలి. "భయపడకు, మేమున్నాం" అనే ఒక్క మాట చాలు. లేకపోతే ఆ పసి మనసులో "నన్ను ఎవరూ ప్రేమించడం లేదు" అనే భావన వచ్చేస్తుంది.

సమయం:

**నెలకు ఒకసారైనా కౌగిలి ఇవ్వాలి.**

డబ్బులు, గిఫ్టులు వద్దు. నెలకు ఒకసారైనా హాస్టల్ కి వచ్చి, పిల్లాడి కళ్లలోకి చూసి, తల నిమిరి, వాడు చెప్పేది అంతా ఓపికగా వినాలి. ఆదివారం గేటు దగ్గర "నాన్న వచ్చాడు" అని పరిగెత్తే ఆ ఆనందం కోసమే వాళ్లు 30 రోజులు ఎదురు చూస్తారు.

**హాస్టల్ బాధ్యత:**

వార్డెన్ కాదు... రెండో అమ్మ, నాన్న
హాస్టల్ వార్డెన్లు, కేర్ టేకర్లు ఉపాధ్యాయులుగా కాకుండా తల్లిదండ్రులుగా బాధ్యత తీసుకోవాలి. పిల్లాడికి జ్వరం వస్తే డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లడం, రాత్రి దుప్పటి కప్పడం, పుట్టినరోజున కేక్ కట్ చేయించడం. హాస్టల్ అంటే జైలు కాదు, అది కూడా ఒక ఇల్లు అనే ఫీలింగ్ రావాలి.

**చివరి మాట**

చదువు కోసం హాస్టల్ తప్పు కాదు. కానీ చిన్నప్పటి నుంచే ఇంటికి దూరం చేయడం వల్ల మనం ఒక తరం పిల్లల బాల్యాన్ని దోచేస్తున్నామేమో?
"అమ్మ చేతితో అన్నం తినాల్సిన వయసులో, హాస్టల్ గదిలో ఒంటరిగా కూర్చుని ఏడవాల్సిన పరిస్థితి రాకూడదు."
చదువుతో పాటు ప్రేమను కూడా ఇద్దాం. అప్పుడే ఆ పసి మొగ్గలు నిజంగా వికసిస్తాయి. చదువు కోసం ఇంటికి దూరం చేశాం. కానీ ప్రేమకు దూరం చేయొద్దు. ఎందుకంటే మార్కులు మర్చిపోతారు... కానీ మమతలు మర్చిపోరు.
చదువు కోసం హాస్టల్ పంపడం తప్పు కాదు. కానీ,బంధాలను చంపి చదువు ఇవ్వొద్దు. ఎందుకంటే 10వ తరగతిలో 10/10 మార్కులు తెచ్చినా, జీవితంలో "మానవత్వం" లో ఫెయిల్ అయితే ఏం లాభం?

**ఫలితం:**

పెద్దయ్యాక ఈ పిల్లలకు బంధాల విలువ తెలియదు. "నాది నా చదువు, నా కెరీర్" అనే స్వార్థం పెరుగుతుంది. అందుకే ఈరోజు చాలా మంది వృద్ధులు ఒంటరిగా ఉండాల్సి వస్తుంది.


**- కార్వంగ ఆనంద్ గౌడ్**

**విజన్ ఆంధ్ర ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో...**

# నేడు తొలి ఏకాదశి...

## ఉమ్మడి పాలమూరు జిల్లా అంతా భక్తి జోరు

- నల్లమల్ల గుట్టల నుంచి జోగులాంబ ఆలయం వరకు వేలాది భక్తులతో సందడి...
- ఉపవాసాలు, జాగరణలతో పవిత్ర దినం...




ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 24 (విజన్ ఆంధ్ర) : ఆషాఢ శుద్ధ ఏకాదశి... తొలి ఏకాదశి పర్వదినం నేడు శనివారం నాడు అత్యంత వైభవంగా జరగనుంది. ఈ పవిత్ర దినంతోనే చాతుర్మాస్యం.. తొలి ఏకాదశి రోజు తో చాతుర్మాస్యం ప్రారంభమవుతుంది. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ వైష్ణవ, శైవ క్షేత్రాల్లో భక్తులతో కిటకిటలాడనుంది.

**తొలి ఏకాదశి విశిష్టత ఏమిటి?**

తొలి ఏకాదశి నుంచే దేవుళ్లు యోగనిద్రలోకి వెళతారని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజు నుంచి 4 నెలల పాటు చాతుర్మాస దీక్షలు ప్రారంభమవుతాయి.
నేడు ఉపవాసం ఉండి, విష్ణు నామ స్మరణ చేసి, రాత్రంతా జాగరణ చేస్తే సకల పాపాలు పోయి మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం.

**భక్తులు పాటించే నియమాలు**

భక్తులు ఈ రోజు ఉదయం నుంచే ఉపవాసం ప్రారంభిస్తారు. అన్నం, తాంబూలం, నిద్రకు దూరంగా ఉంటూ విష్ణు సహస్రనామ పారాయణం, భజనలు చేస్తారు. రాత్రికి ఆలయాల్లో జాగరణ చేసి మరుసటి రోజు ద్వాదశినాడు పారణతో ఉపవాసం విరమిస్తారు.

**ఆలయాల్లో ఏర్పాట్లు**

జిల్లాలోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలు, పూలతో మండపాలు సిద్ధం చేశారు. భక్తుల సౌకర్యార్థం అన్నదానాలు, మంచినీటి ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పండితుల మాట:**

"తొలి ఏకాదశి రోజు చేసే ఉపవాసం, దానం, జపం వల్ల సకల సంపదలు కలుగుతాయి. కుటుంబంలో సుఖశాంతులు నెలకొంటాయి" అని ఆలయ అర్చకులు తెలిపారు. కాంక్రీట్ జీవితాల నుంచి కొద్దిసేపు బయటకు వచ్చి, భగవంతుని నామస్మరణతో మనసుకు ప్రశాంత చేకూర్చుకునే పవిత్ర అవకాశం ఇది. నేడు తొలి ఏకాదశినాడు గోవింద నామంతో పాలమూరు జిల్లా మారుమోగనుంది.

# 'బొబ్బల' బాగోతం.. ప్రభుత్వ భూమి ఖతం..!?

- సుమారు 20 కోట్ల రూపాయల సర్కారు స్థలం స్వాహా
- బోడుప్పల్ సర్కిల్ 262 సర్వే నెంబర్‌లో భారీ దందా
- షెడ్లు, మినీ ఫంక్షన్ హాల్ నిర్మించి లక్షల రూపాయల వ్యాపారం
- కుటుంబ సభ్యుల పేర్లపై ఇంటి నెంబర్లు పొందిన ఘనుడు
- హైడ్రాకు ఫిర్యాదుతో కొన్నేండ్ల అక్రమాలు వెలుగులోకి..!!






ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా పదిహేనుకుపైగా నిర్మాణాలు.. ఓ మినీ ఫంక్షన్ హాల్.. వెరసి లక్షల రూపాయల అద్దెల వసూళ్లు కొనసాగుతున్నాయి. ఇది సర్కారు స్థలాన్ని కొల్లగొట్టిన 'ప్రైవేటు' పెత్తనం దరిమిలా దశాబ్దకాలంగా అక్కడ భారీ దందాకు తెరలేచింది. అందరి కండ్లముందే నిర్మాణాలు ఒక్కొక్కటిగా పుట్టుకొచ్చినా పట్టించుకోని ఫలితంగా సుమారు 20 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాల పాలైంది. అధికారుల నోళ్లు మూయించి సర్కారు స్థలాన్ని యథేచ్ఛగా వినియోగించుకున్న సదరు 'వ్యాపారి'.. కొన్నేండ్లుగా భారీ మొత్తంలో సొమ్ము చేసుకున్నప్పటికీ నిన్నామొన్నటి వరకు ఒక్క ఫిర్యాదూ నమోదు కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. తాజాగా హైడ్రాకు ఫిర్యాదు వెళ్లడంతో అక్కడ జరుగుతున్న భూ బాగోతం బహిర్గతమైంది.

**బోడుప్పల్ జూలై 24 (విజన్ ఆంధ్ర)**

బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సర్వే నెంబర్ 262లో గతంలో ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసింది. ఆ లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకోగా.. శ్రీ బంగారు మైసమ్మ, వీరాంజనేయ స్వామి, నల్లపోచమ్మ దేవాలయాల కమిటీ చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి మాత్రం సర్వే నెంబర్ 31, 32, 33, 34లో గల తన స్థలానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేశాడు. మల్లికార్జున దేవాయాలయం ఎదుట రెండువైపులా రోడ్డు వెళ్లడంతో పక్కనే తన భూమికి ఆనుకుని ఉన్న సర్కారు భూమిని ఇదే అదనుగా చెరిపేయడం మొదలు పెట్టాడు. బోడుప్పల్ గ్రామం నుంచి చర్లపల్లికి వెళ్లే రహదారిని పూర్తిగా ఆక్రమించి తన భూమిలో కలుపుకొని ప్రహరీ గోడ నిర్మించాడు. కొన్ని సంవత్సరాల క్రితం నుంచే ఆ భూమిలో వరుసగా నిర్మాణాలు చేపట్టాడు. ప్రస్తుతం తాత్కాలికంగా రేకులతో షెడ్లు, షాపులు ఏర్పాటు చేశాడు. అక్కడితో ఆగకుండా ఓ మినీ ఫంక్షన్ హాల్ నిర్మించి కిరాయిలకు ఇవ్వడం మొదలు పెట్టాడు. వీటన్నింటికీ కుటుంబ సభ్యుల పేర్ల మీద ఇంటి నెంబర్లు పొందడం గమనార్హం. అప్పుడు ఆయన మాజీ వార్డు మెంబర్‌గా ఉండటం, గ్రామ పంచాయతీ కావడంతో సులువుగా ఇంటి నెంబర్లు పొందాడు.





**రాజకీయ నాయకుల అండతో...**

ఈ కబ్జాకు కారకుడైన బొబ్బల లక్ష్మారెడ్డి గతం నుంచి రాజకీయ నాయకుడు కావడంతో సర్కారు స్థలాన్ని మింగేస్తున్నా ఎవరూ కిమ్మనలేదు. నిర్మాణాల విషయం అధికారులకు తెలిసినా చూసీచూడనట్టు వ్యవహరించారు. స్థానిక కొంతమంది నాయకుల ప్రోద్బలంతో యథేచ్ఛగా కబ్జాల పర్వం కొనసాగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికీ కొంతమంది అధికారులు కూడా సదరు వ్యాపారి నుంచి ఆమ్యామ్యాలు అందుకుంటున్నట్టు సమాచారం. అందుకే ఈ అక్రమ షెడ్ల విషయంలో 'సైలెంట' మోడ్ నడుస్తోందని టాక్. ఈ నేపథ్యంలో బొబ్బల లక్ష్మారెడ్డితో రాజకీయ వైరం ఉన్న కొందరు నాయకులు హైడ్రా దృష్టికి తీసుకెళ్లడంతో దశాబ్దకాలం దందా వెలుగులోకి వచ్చింది. తాజా ఫిర్యాదు నేపథ్యంలో హైడ్రా, రెవెన్యూ శాఖలు ఎలాంటి చర్యలు చేపడతాయన్నది స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అయితే 262 సర్వే నెంబర్‌లోని కబ్జాలను తొలగించి లైబ్రరీకిగానీ, సర్కిల్ కార్యాలయానికిగానీ, పోలీస్ స్టేషన్‌కుగానీ వినియోగించాలనే డిమాండ్లు కూడా వ్యక్తమవుతున్నాయి.

**రెవెన్యూ రికార్డులు, అధికారిక పత్రాలు పరిశీలించాలి : పోగుల వీరారెడ్డి, పులకండ్ల బాల్‌రెడ్డి**

సర్వే నంబర్ 262లోని సుమారు రూ. 20 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని బొబ్బల లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు అక్రమంగా కబ్జా చేశారని, పదేళ్లుగా ఆ స్థలంలో షెడ్లు నిర్మించి అద్దెలు వసూలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోగుల వీరారెడ్డి, పులకండ్ల బాల్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు హైడ్రా కమిషనర్‌కు ఇటీవలే ఫిర్యాదు



చేసి, శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. 262 సర్వే నెంబర్ స్థలంలో భారీ షెడ్లు నిర్మించి దాదాపు పదేళ్లుగా అద్దెలు వసూలు చేస్తూ వ్యక్తిగత ఆదాయం పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న భూమిని ఆక్రమించి వాణిజ్య అవసరాలకు వినియోగించడం వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతోందన్నారు. ఈ సర్వే నెంబర్‌కు సంబంధించిన రెవెన్యూ రికార్డులు, ఇతర అధికారిక పత్రాలను పరిశీలిస్తే ఆక్రమణల వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించడంతో పాటు అద్దెలు వసూలు చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌ను కోరినట్టు వీరారెడ్డి, బాల్‌రెడ్డి చెప్పారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.